WWW.SAKSHYAM.COM

సత్యం, సమర్థత, విశ్వసనీయత

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

Telangana

హైదరాబాద్
మంగళవారం 01 జూలై 2025
Published from Hyderabad, Karim nagar & Nalgonda, Vijayawada.

సంపుటి: 16 | సంచిక: 183
పేజీలు: 08 | వెల: రూ.2:00



## నేటినుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

**తత్కాల్ బుకింగ్‌కు ఆధార్ తప్పనిసరి**

న్యూఢిల్లీ,జూన్ 30(సాక్ష్యం): కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్‌బుకింగ్‌లో నిబంధనల అమలుపై రైల్వేబోర్డు కీలక ఆదేశాలు జారీ చేసింది. సోమవారం అర్ధరాత్రి నుంచి కొత్త రైల్వే ఛార్జీలు, టికెట్ బుకింగ్‌లు అమలులోకి వస్తాయని తెలిపింది. జూలై 1నుంచి ఈ మార్పులు అమలు

మిగతా 2 లో..



## ఉచిత బస్సు పొందిన 191 కోట్ల మంది మహిళలు

**వారి ప్రయాణం విలువ రూ.6,300 కోట్లు**
**మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**

హైదరాబాద్,జూన్ 30(సాక్ష్యం): హైదరాబాద్ నగరంలో కొత్తకాలనీలు పెరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా కొత్త రూట్లలో ప్రయాణికుల సౌకర్యాలు పెంచేలా ఆర్టీసీ బస్సులు నడిపిస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డిమాండ్‌కు

మిగతా 2 లో..



# మృత్యు సిగాచి

## పాశమైలారంలో భారీ పేలుడు

- సిగాచి ఫ్యాక్టరీలో పేలిన రియాక్టర్
- పేలుళ్లలో 26మంది మృతి?
- 27మంది ఆచూకి గల్లంతు?
- చికిస్థ పొందుతున్న 35మంది!
- 57మంది సురక్షితంగా ఇంటికి
- జిల్లా కలెక్టర్ అధికారిక ప్రకటన
- భారీగా పెరుగుతున్న మృతులు
- కొనసాగుతున్న సహాయక చర్యలు
- ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స

- పాశమైలారం వద్ద ఉద్రిక్తత
- ఆచూకీ చెప్పాలని పలువురు డిమాండ్
- ప్రధాని మోడీ దిగ్భ్రాంతి, ఎక్స్‌గ్రేషియా ప్రకటన
- పాశమైలారం ఘటనపై సిఎం రేవంత్ దిగ్భ్రాంతి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యానికి ఆదేశం
- ఘటనపై పవన్, లోకేశ్ దిగ్భ్రాంతి



సంగారెడ్డి,జూన్26(సాక్ష్యం): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు సమీపంలోని పాశమైలారం పారిశ్రామిక వాడలో ఉన్న సిగాచి పరిశ్రమలోని రియాక్టర్ ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలిపోయింది. ఈ పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం పూర్తిగా కుప్పకూలింది. ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో మొత్తం 108 మంది కార్మికులు విధుల్లో ఉన్నట్లు ప్రాథమిక సమాచారం. పేలుడు ధాటికి కొందరు కార్మికులు సుమారు 100 మీటర్ల దూరం వరకు ఎగిరిపడ్డారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఘటన జరిగిన వెంటనే ఐదుగురు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరో 21 మంది తుదిశ్వాస విడిచారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో 35 మందిని ఐసీయూలో ఉంచి వైద్యులు పర్యవేక్షిస్తున్నారు. ప్రమాద విషయం తెలుసుకున్న కార్మికుల కుటుంబసభ్యులు, బంధువులు ఫ్యాక్టరీ వద్దకు

మిగతా 2 లో..

## కమలాధ్యక్షుడు.. రామచంద్రుడు

- విధేయత, సీనియారిటికే ప్రాధాన్యం
- తెలంగాణ బీజేపీ సారథిగా రామచంద్రరావు
- అందరినీ కలుపుకుని పోతానని వెల్లడి



హైదరాబాద్,జూన్26(సాక్ష్యం): తెలంగాణ భాజపా అధ్యక్షుడిగా ఎవరనే ఉత్కంఠకు తెరపడింది. ఈ పదవికి మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేరు ఖరారైంది. ఈ మేరకు నామినేషన్ వేయాలని పార్టీ అధిష్ఠానం ఆయన్ను ఆదేశించింది. మధ్యాహ్నం 2 గంటలకు రామచందర్‌రావు నామినేషన్ దాఖలు చేసారు. రాష్ట్ర అధ్యక్ష పగ్గాలు ఎవరికి అప్పగించాలన్న విషయంపై భాజపా అగ్రనేతలు తీవ్ర కసరత్తు చేశారు. ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్, కె.లక్ష్మణ్, మాజీ ఎమ్మెల్సీ రామచందర్‌రావు పేర్లు బలంగా వినిపించాయి. ఈ క్రమంలో రామచందర్‌రావు పేరును ఖరారు చేశారు. ఆరెస్సెస్‌తో పాటు కొందరు సీనియర్ నేతలు ఆయన పేరును బలంగా ప్రతిపాదించినట్లు తెలిసింది. అధికార కాంగ్రెస్‌ను ఎదుర్కోవడం, పార్టీని బలోపేతం చేయడం, స్థానిక సంస్థల ఎన్నికలు తదితర అంశాలను కొత్త అధ్యక్షుని ఎంపికలో పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. ఇకపోతే గత 40 ఏళ్లుగా పార్టీలో రామచంద్రరావు వివిధ హోదాల్లో పనిచేశారు. విద్యార్థి పరిషత్ నాయకుడిగా, లాయర్‌గా సేవలు అందించారు. ముందునుంచి పార్టీలో ఉంటూ సేవ చేసిన కారణంగా ఆయనను అధ్యక్ష పదవి వరించింది. అంతా కలిసికట్టుగా ముందుకెళ్తాం అని బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు తెలిపారు. బిజెపి పార్టీలో ఆధిపత్య పోరు లేదని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో

మిగతా 3 లో..



## అనుమతులు ఇవ్వలేం

**బనకచర్లకు అనుమతులు ఇవ్వలేం**

- పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించండి
- ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు ఉన్నాయి
- కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం

బనకచర్ల ప్రాజెక్టు విషయంలో కేంద్రం ఏపీ సర్కార్‌కు షాక్ ఇచ్చింది. పర్యావరణ అనుమతులు ఇచ్చేందుకు నిరాకరించింది. గోదావరి-పెన్నా నదుల అనుసంధాన ప్రాజెక్టు పై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పంపిన ప్రాథమిక రిపోర్టును పరిశీలించిన కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పలు అంశాలపై అభ్యంతరాలును వ్యక్తం చేసింది. బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని .. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని తెలిపింది. బనకచర్ల ప్రాజెక్టులు అనుమతులు ఇవ్వాలంటే గోదావరి జీడబ్ల్యూడీటీ అవార్డు పరిశీలించాల్సి ఉందని కమిటీ తెలిపింది. పర్యావరణ అనుమతులకు సెంట్రల్ వాటర్ కమిషన్‌ను సంప్రదించడం అత్యవసరమని ఏపీకి సమాచారం ఇచ్చింది. ఈ ప్రాజెక్టు జీడబ్ల్యూడీటీ తీర్పు ఉల్లంఘించినట్లవుతుందని ఫిర్యాదులు వచ్చాయని వాటన్నింటినీ పరిశీలించాల్సి ఉందని తెలిపింది. ఏపీ తమ ప్రతిపాదనలు, డీపీఆర్‌ను సీడబ్ల్యూసీకి సమర్పిస్తే.. అన్ని అంశాలపై పరిశీలన చేసి అనుమతులు ఇవ్వాలా లేదా అన్నది నిర్ణయం తీసుకునే అవకాశం ఉది.

న్యూఢిల్లీ,జూన్ 30(సాక్ష్యం): పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు అనుమతులు ఇవ్వలేమని కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ స్పష్టం చేసింది. ప్రాజెక్టుపై అనేక అభ్యంతరాలు వచ్చాయని, అనుమతులు ఇవ్వాలంటే గోదావరి వాటర్ డిస్ప్యూట్ ట్రైబ్యునల్ (జీడబ్ల్యూడీటీ) తీర్పును పరిశీలించాల్సి ఉందని తెలిపింది. పర్యావరణ అనుమతులకు సీడబ్ల్యూసీని సంప్రదించడం అత్యవసరమని కమిటీ అభిప్రాయపడింది.బనకచర్ల ప్రాజెక్టును ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేపట్టినట్లు ఏపీ ప్రభుత్వం ఇచ్చిన నివేదికను నిపుణుల కమిటీ పరిశీలించింది. అయితే, 1983లో గోదావరి

మిగతా 3 లో..

## ఈ ఏడాది పాత ఫీజులే

- ఇంజినీరింగ్ ఫీజుల పెంపు లేదు
- తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్,జూన్26(సాక్ష్యం): ఇంజినీరింగ్ ఫీజుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీటెక్ కోర్సులకు ఈ ఏడాది(2025-26 ) పాత ఫీజులనే కొనసాగిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. బీటెక్, బీఈ, ఎంఈ, ఎంటెక్ సహా బి-ఒకేషనల్ కోర్సులకు కూడా తాజా నిర్ణయం వర్తించనుంది. ఈ నిర్ణయంతో పేద, మధ్య తరగతి

మిగతా 3 లో..

## డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు?

**కర్ణాటకలో సీఎం మార్పు వ్యవహారం..**
**అంతా అదిష్టానం చేతిలో ఉందన్న ఖర్గే**

బెంగళూరు,జూన్ 30(సాక్ష్యం): కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు జరగనుందని గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కు సీఎం పగ్గాలు కట్టబెట్టబోతున్నారని చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. రాజధాని బెంగళూరులో మీడియా ఈ అంశంపై ప్రశ్నించడంతో ఆయన సమాధానం చెప్పారు.

మిగతా 3 లో..

## హైదరాబాద్‌లో భారీ వర్షం

- రహదారులు జలమయం..
- ఉత్తరాదిలో వర్ష బీభత్సం
- పలు రాష్ట్రాల్లో కుంభవృష్టి



హైదరాబాద్,జూన్26(సాక్ష్యం): హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. సాయంత్రం నుంచి మేఘావృతమై వాతావరణం చల్లబడి ఒక్కసారిగా వర్షం కురవడంతో రహదారులన్నీ జలమయం అయ్యాయి. భారీగా కురిసిన వానతో నగర వాసులు తడిసి ముద్దయ్యారు. వర్షానికి వివిధ పనులపై బయటకు వచ్చిన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మిగతా 3 లో..

## బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా

- కిషన్ రెడ్డిని కలిసి రాజీనామా లేఖ అందచేత
- పరాకాష్టకు రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం
- పోటీకి సరైన రీతిలో పత్రాలు సమర్పించకుండా యాగీ
- రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్‌కు సమర్పించాలి
- తెలంగాణ బీజేపీ పార్టీ కీలక ప్రకటన



హైదరాబాద్,జూన్ 30(సాక్ష్యం): పార్టీపై గతకొంతకాలంగా బహిరంగ విమర్శలు చేస్తూ..పార్టీ విధానాలను తప్పుపడుతూ వచ్చిన ఎమ్మెల్యే రాజాసింగ్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ల పక్రియ జరుగుతున్న వేళ ఆ పార్టీలో ఈ కీలక పరిణామం చోటు చేసుకుంది. బీజేపీకి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామా చేశారు. రాజీనామా లేఖను రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డికి సోమవారం హైదరాబాద్‌లో అందజేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వద్ద విలేకర్లతో ఎమ్మెల్యే రాజా సింగ్ మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసేందుకు వెళ్లితే.. తనను అడ్డుకున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్రమంలో ఈ నిర్ణయం

మిగతా 3 లో..

సాక్ష్యం

రాష్ట్రీయం STATE

హైదరాబాద్
మంగళవారం 01 జూలై 2025



# సంపాదకీయం

## స్వామినాథన్ సిఫార్సులపై నిర్లక్ష్యం!

దేశంలో ఉత్పత్తికి సంబంధించిన అన్ని సరకులకు, సామగ్రికి లాభసాటి ధరలను నిర్ణయించి అమ్ముకొనే స్వేచ్ఛ వాటి ఉత్పత్తిదారులకు వుండగా, ఒక్క వ్యవసాయ ఉత్పత్తుల విషయంలోనే రైతుకు అటువంటి స్వేచ్ఛ లేకపోడం దారుణం. అన్నదాతలు చేసుకున్న పాపామో ఏమో కానీ మద్దతు ధరల కోసం ఏటా ఎదురుచూపులే. అన్యాయంగా రైతుల శ్రమ మీద దళారులు బాగు పడుతున్నారు. పంటలు పండించిన రైతులు మాత్రం రోజురోజుకీ కుంగిపోతున్నారు. ఈ దుస్థితి తొలగాలంటే స్వామినాథన్ కమిషన్ సిఫారసు చేసిన విధంగా అసలు ఖర్చుకి రైతు ఇంటిల్లిపాది చేసే శ్రమ విలువ ను కూడా చేర్చి ఆ మొత్తానికి ఒకటిన్నర రెట్లు మద్దతు ధరగా నిర్ణయించవలసి వుంది. రైతు కోసం ఏదైనా చేస్తామంటారు గాని, స్వామినాథన్ కమిషన్ సిఫారసు యధాతథంగా ఇంత వరకు అమలు చేయలేక పోతున్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిన సాగుచట్టాలను రద్దు అయ్యాయి. కానీ రైతులకు ఇచ్చిన హామీలను మాత్రం అమలు చేయడం లేదు. వ్యవసాయాన్ని ఆదాయం వచ్చేలా తీర్చిదిద్దుతామన్న హామీ మేరకు నిర్ణయాలు తీసుకోవడం లేదు. మోడీ అధికారంలోకి వచ్చి 11 ఏళ్లు దాటాయి. సాగుచట్టాలను రద్దు చేయాలని ఉద్యమిస్తే ,ఉద్యమ ఉధృతికి తాళలేక చివరికి వాటిని ఉపసంహరించుకొంటున్నట్టు మోడీ ప్రకటించారు. ప్రధాని మోడీ దేశానికి క్షమాపణలు చెప్పుకొన్నారు. ఏడాదిపాటు రైతులు ఉద్యమించడం వల్ల ఎందరో బలయ్యారు. దీనిపై కించిత్తు కూడా విచారం వ్యక్తం కాలేదు. ఈ సందర్భంగా మొత్తం 23 పంటలకు మద్దతు ధరల హామీ ఇస్తూ చట్టాన్ని చేయాలన్న అన్నదాతల అసలు డిమాండ్ ఇంత వరకు నెరవేరలేదు. దీనిపై చర్చలు జరిపి చట్టాన్ని తెస్తామని ఇచ్చిన హామీని ప్రధాని మోడీ ప్రభుత్వం మరిచిపోయింది. ఇతర అ బహుళజాతి కంపెనీలకూ ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు రైతులను అనుత్పాదక రంగాలుగా చూస్తున్న తీరు దారుణం కాక మరోటి కాదు. నిజానికి కంపెనీలకు మించిన ఆదాయాన్ని, ఉద్యోగ కల్పనను వ్యవసాయరంగమే కల్పిస్తోంది. వ్యవసాయానికి పెద్దపీట వేసివుంటే ఈ రంగం దేశ ఆర్థిక పురోగతిలో కీలకం అయ్యేది. అనేక కంపెనీలకు ఇస్తున్న రాయితీల మాదిరి వ్యవసాయా నికి కూడా రాయితీలు ఇచ్చి పంటల ఉత్పత్తిని సవాల్‌గా తీసుకోవాలి.. సేంద్రియ వ్యవసాయానికి చేయూతను ఇవ్వాలి. అలాగే దేశంలో ఉన్న వ్యవసాయభూముల్లో ఎక్కడెక్కడ ఏ పంట పండుతుందో తెలుసు కనుక అందుకు అనుగుణంగా పంటల విధానం తీసుకుని రావాలి. అయితే రైతులను ఓటు బ్యాంకుగా చూడడం అలవాటు చేసుకున్న పాలకులు వారిని దేశంలో ఆర్థికరంగంలో కీలకమైన వ్యక్తులుగా చూడడం లేదు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెట్టి యువతను ప్రోత్సహించడం ద్వారా నిరుద్యోగ సమస్యకు చెక్ పెట్టవచ్చు. కానీ అలా జరగడం లేదు. సస్యవిప్లవానికి నాంది పలికేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలకు పూనుకోవాల్సిన తరుణంలో వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దేశీయంగా వ్యవసాయ పురోభివృద్ధికి పాటుపడడం లేదని వ్యవసాయరంగ నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. అలా చేయడం వల్ల వ్యవసాయం రంగం అతిపెద్ద ఉత్పాదక రంగంగా మారగలదని అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు పెంచితే మంచిదని అంటున్నారు. అయితే అలాంటిదేమీ లేకపోగా కంటితుడుపు చర్యలతో కాలం నెట్టు కొస్తున్నారు. దేశంలోని రైతుల అందరి ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రధాని మోడీ చేసిన వాగ్దానం మరచిపోయారు. సంస్థాగత రుణాలు అందుబాటులో లేక, ప్రైవేటు వడ్డీ వ్యాపారుల దయాదాక్షిణ్యాల మీద ఆధార పడుతున్నందున రైతులు సాగు మీద సంపాదిస్తున్న దానికి, తీర్చవలసిన అప్పుకి లంకె కుదరడం లేదు. వ్యవసాయ ఆదాయానికి మించి అప్పులు పేరుకుపోడంతో వున్న ఎకరా, అర ఎకరా భూమిని అమ్ముకొని కౌలు రైతులుగానో, వ్యవసాయ కార్మికులుగానో మారి పోతున్న రైతులు దేశంలో ఎంతో మంది వున్నారు. ఆడపిల్ల పెళ్ళి చేయలేక ఉరి తాడును ఆశ్రయిస్తున్న వారున్నారు. రైతులకు ఇంత చేశాం, అంత చేశాం అని చెప్పుకొనే కేంద్ర ప్రభుత్వం 2020 ఆగస్టు నుంచి 2021 డిసెంబర్ వరకు దాదాపు ఏడాదిన్నర కాలం ఢిల్లీ సరిహద్దుల్లో జరిగిన చరిత్రాత్మక మైన రైతు ఉద్యమం వల్ల రైతులకు గట్టిగా చేసిందేమీ లేదు. మూడు నల్ల చట్టాలను వారి ముందు ఉరి తాళ్ళ మాదిరిగా వేలాడ దీసి రెచ్చగొట్టి ఉద్యమంలోకి లాగిన తీరును దేశం ఇంకా మరచిపోలేదు. ఈ క్రమంలో మద్దతు ధరలు మరింతగా పెరగాలి. వ్యయసాయానికి ప్రధాన్యం ఇవ్వాలి. వారికి కావాలసిన వసతులను సమకూర్చి దేశంలో దీనిని అగ్రగామిగా నిలబెట్టాలి. అంతేకా కుండా... ఆదాయవనరుగా తీర్చిదిద్ది నిరుద్యోగాన్ని నిర్మూలించేలా చేయాలి. వ్యవసాయ అనుబంధ రంగాలను మరింతగా ప్రోత్సహించాలి. అప్పుడే వ్యవసాయం బతికిబట్ట కలదు. తాజాగా చెరుకుకే కాకుండా మిగతా పంటలకు కూడా మద్దతు ధరలను పెంచాలి. వ్యవసాయానుబంధ రంగాల్లో పరిశ్రమలను ప్రోత్సహించి ఉపాధికి బాటవేయాలి. అలాగే ఈ రంగాలకు విరివిగా తక్కువ వడ్డీలకేరుణాలు ఇవ్వాలి. అప్పుడే వ్యవసాయరంగం కూడా పురోగించగలదు. నిరుద్యోగ సమస్యా తీరగలదు. దేశీయంగా వాణిజ్య పంటలకు ఎగుమతి ప్రోత్సాహకాలను కూడా అందించగలగాలి. బహుముఖంగా అభివృద్ధి చేస్తేనే అటు వ్యవసాయం పురోగమించగలదు. ఇటు నిరుద్యోగం మాసిపోగలదు.

# మృత్యు సిగాచి

మొదటిపేజీ తరువాయి..

చేరుకుని కన్నీరుమున్నీరుగా విలపిస్తుండటంతో అక్కడ హృదయవిదారక దృశ్యాలు నెలకొన్నాయి. మరో 37మంది ఆచూకి లభించలేదని జిల్లా కలెక్టర్ అధికారికంగా ప్రకటించారు. మరో 57మంది సురక్షితంగా ఇంటికి చేరుకున్నారని తెలిపారు. కాగా.. ఉదయం 9 గంటల సమయంలో సీగాచి కెమికల్స్‌లో పని సాగుతున్న సమయంలో రియాక్టర్ ఒక్కసారిగా పేలిపోవడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. పేలుడు ధాటికి కంపెనీ షెడ్డు పూర్తిగా కూలిపోయింది. మంటలు తక్కువ సమయంలోనే పరిశ్రమ మొత్తం వ్యాపించడంతో కార్మికులు బయటకు పరుగులు పెట్టారు. అయినప్పటికీ, పలువురు కార్మికులు మంటల్లో చిక్కుకుపోయారు. ఈ ప్రమాదంలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. . మిగతా మృతుల మరణానికి తీవ్ర గాయాలు కారణమయ్యాయని తెలుస్తోంది. శిథిలాల కింద ఇంకా 27 మంది కార్మికులు చిక్కుకుపోయి ఉండొచ్చని అనుమానించడంవల్ల మృతుల సంఖ్య మరింత పెరిగే ప్రమాదం కనిపిస్తోంది. గాయపడ్డ 38 మందిలో 20 మందిని చందానగర్ ప్రభుత్వాస్పత్రికి, మరో 18 మందిని ఇస్నాపూర్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే 8 ఫైరింజన్లు ఘటనాస్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తేవడానికి తీవ్రంగా శ్రమిస్తున్నాయి. శిథిలాల తొలగింపునకు భారీ క్రేన్‌లు, హైడ్రా మిషన్‌లను రంగంలోకి దించారు. అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ పూర్తిగా కూలిపోవడంతో సహాయక బృందాలు శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికితీసేందుకు ప్రాణాపాయంగా శ్రమిస్తున్నారు.

ఇప్పటి వరకు ఆ భవనం నుంచి కేవలం ఆరుగురినే బయటకు తీయగలిగారు. కెమికల్ ఫ్యాక్టరీలో మంటలతో పాటు భారీగా విషవాయువులు విడుదలవడంతో పరిసర ప్రాంతాల్లో ఘాటైన వాసనలు వ్యాపించాయి. స్థానికులు ఉక్కిరిబిక్కిరవుతూ తమ ఇళ్లలోకి చెదురుమదురుగా చేరుకున్నారు. అప్రమత్తమైన అధికారులు సంఘటనా స్థలానికి ఎవరూ రావొద్దని హెచ్చరించారు. ఈ పేలుడు ఘటన రాష్ట్రాన్ని దిగ్భ్రాం÷–రతికి గురిచేసింది. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా లేదా అన్నదానిపై విచారణ కొనసాగుతోంది. శిథిలాల తొలగింపు తర్వాత అసలు ప్రమాద స్థాయి ఎంత పెద్దదో అర్థం కానుంది. పేలుడు తీవ్రతకు ఉత్పత్తి విభాగం ఉన్న భవనం కూలిపోగా.. మరో భవనానికి బీటలు వచ్చాయి. పరిశ్రమ లోపల మరికొందరు చిక్కుకున్నట్లు సమాచారం. కార్మికుల్లో పలువురు ఫోన్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబసభ్యుల్లో ఆందోళన నెలకొంది. చికిత్స పొందుతున్న వారిలో మరికొందరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలాన్ని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఎస్పీ పరితోష్ పరిశీలించారు. సహాయక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమ నుంచి ఘాటైన వాసనలు వెలువడుతున్నాయి. దీంతో పరిసర ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. రియాక్టర్ పేలడంతో ఈ ప్రమాదం జరిగి పరిశ్రమలో మంటలు ఎగిసిపడ్డాయి. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం సృష్టించింది. ఈ ప్రమాదంతో స్థానికులు, కార్మికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.

వారిని అక్కడి నుంచి దూరంగా పంపించివేసారు. పోలీసులకు సమాచారం తెలియడంతో సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పోలీసులతో పాటు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొన్నారు. సంఘటన స్థలానికి పఠాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, మల్టీజోన్ టు ఐజీ సత్యనారాయణ, ఎస్పీ పరితోష్ పంకజ్ చేరుకున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆ పరిశ్రమ వద్ద ఉద్రిక్తత నెలకొంది. మరోవైపు పలువురు కార్మికులు ఇంకా పరిశ్రమలోనే చిక్కుకున్నట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ క్రమంలో పరిశ్రమలోకి చొచ్చుకెళ్లేందుకు కార్మికుల కుటుంబాలు యత్నించాయి. తమ వారి ఆచూకీ తెలపాలంటూ బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. వారిని పరిశ్రమలోకి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. ఆ క్రమంలో పోలీసులు, కుటుంబ సభ్యుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఘటన స్థలి వద్ద కుటుంబాల రోదనలు మిన్నంటాయి. మరోవైపు మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. ఈ ప్రమాదం జరిగిన సమయంలో పరిశ్రమలో 108 మంది కార్మికులు ఉన్నట్లు సమాచారం. అయితే గాయపడి.. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. వారికి ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. మరోవైపు.. ఈ పరిశ్రమ వద్ద భారీగా పోలీసులు మోహరించారు.ఈ ఘటనపై ప్రధాని మోదీతోపాటు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, సీఎం రేవంత్ రెడ్డి

తదితరులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారుఈ ఘటనలో పలువురు కార్మికులు దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా స్పందించారు. రసాయనిక పరిశ్రమలో రియాక్టర్ పేలి కార్మికులు మృతిచెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అలాగే పీఎంఆర్ఎఫ్ ఫండ్ నుంచి మృతుల కుటుంబాలకు, క్షతగాత్రులకు ప్రధాని మోదీ ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. 'తెలంగాణ రాష్ట్రం సంగారెడ్డిలో ఒక కర్మాగారంలో జరిగిన అగ్నిప్రమాదంలో చాలా మంది ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. తమ ప్రియమైన వారిని కోల్పోయిన వారికి ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నాను. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను. మృతుల బంధువులకు పీఎంఎన్ఆర్ఎఫ్ నుంచి రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50,000 ఎక్స్ గ్రేషియా అందిస్తాము' అని ప్రధాని మోదీ ప్రకటించారు. ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో చిక్కుకున్న కార్మికులను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో భారీ పేలుడు సంభవించిన వెంటనే వివరాలు ఆరా తీసారు. క్షతగాత్రులకు సత్వర వైద్యం అందించాలని సిఎం ఆదేశించారు.



## నేటినుంచి పెరిగిన రైల్వే ఛార్జీల అమలు

మొదటిపేజీ తరువాయి..

కానున్నాయని ఇప్పటికే ప్రకటించింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ.. జులై 1 నుంచి అమలులోకి తీసుకుని రావాలంటూ అన్ని జోన్‌ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కి.మీ వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 కి.మీ నుంచి 1500 కి.మీ వరకు టికెట్‌పై రూ.5; 201 కి.మీ నుంచి 2500 కి.మీ వరకు టికెట్‌పై రూ.10; 2501 నుంచి 3వేల కి.మీ వరకు టికెట్‌పై రూ.15 చొప్పున పెంచారు. ఆర్డినరీ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ఆర్డినరీ టికెట్లపై కి.మీకు అరపైసా చొప్పున పెంచగా.. మెయిల్/ఎక్స్‌ప్రెస్ (నాన్ ఏసీ) రైళ్లలో టికెట్లపై నాన్ ఏసీ ఫస్ట్, సెకండ్ క్లాస్, స్లీపర్ క్లాస్ టికెట్లపై కి.మీకు ఒక పైసా చొప్పున పెంచారు. అలాగే, అన్ని రకాల రైళ్లలో ఏసీ అన్ని తరగతులకు కి.మీకు 2పైసలు చొప్పున పెంచుతున్నట్లు రైల్వేశాఖ

తెలిపింది. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు పెంచిన ఛార్జీలు అమలు కావని తెలిపింది. సెకండ్ క్లాస్ ఆర్డినరీకి 500కిలోమీటర్ల వరకు సాధారణ ఛార్జీలే ఉండనున్నాయి. 501 నుంచి 1500 కిలో మీటర్ల వరకు టికెట్‌పై ఐదు రూపాయలు , 1500 నుంచి 2500 కిలోమీటర్ల వరకు 10 రుపాయలు, 2501 నుంచి 3 వేల కిలో మీటర్ల వరకు టికెట్‌పై 15 రూపాయలు చొప్పును పెంచినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. జూలై 1 నుంచి సాధారణ స్లీపర్ క్లాస్, ఫస్ట్ క్లాస్ ప్రయాణికులు రైలు ప్రయాణానికి కిలోమీటరుకు అర పైస ఎక్కువగా చెల్లించాల్సి ఉంటుందని అధికారులు తెలిపారు. రిజర్వేషన్ ఛార్జ్, సూపర్‌ఫాస్ట్ సర్‌ఛార్జీల్లో మాత్రం మార్పు ఉండదని స్పష్టం చేసింది. ఇప్పటికే రిజర్వేషన్ చేసిన టికెట్లకు నూతన ఛార్జీలు అమలుకావని తెలిపింది. తత్కాల్ టికెట్ల బుకింగ్‌కు ఆధార్‌ను తప్పనిసరి చేసిన రైల్వేశాఖ జులై 1 నుంచి అమల్లోకి తీసుకురావాలంటూ అన్ని జోన్ల మేనేజర్లకు సర్క్యులర్ జారీ చేసింది. దీంతో అర్ధరాత్రి 12గంటల నుంచి పెంచిన రైల్వే ఛార్జీలు అమలులోకి రానున్నాయి.

## ఉచిత బస్సు పొందిన 191 కోట్ల మంది మహిళలు

మొదటిపేజీ తరువాయి..

అనుగుణంగా సర్వీసులు నడిపేందుకు ఆర్టీసి సిద్ధంగా ఉందన్నారు. ఒకే రూట్‌లో వెళ్లే వారుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వారికి ప్రత్యేక బస్సులు వేస్తామని హామీ ఇచ్చారు. ఆర్టీసీలో ఇప్పటి వరకు 191 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని, వారి ప్రయాణం విలువ రూ.6,300 కోట్లు ఉంటుందని మంత్రి తెలిపారు. ముషీరాబాద్‌లో పదవీవిరమణ పొందుతున్న 14 మంది ఆర్టీసీ ఉద్యోగులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. వారి సేవల్ని కొనియాడారు. అంతకుముందు అధునాతన టెక్నాలజీ ద్వారా ఆర్టీసీ అమలు చేస్తోన్న డిజిటల్ పేమెంట్స్ అమలును మంత్రి పొన్నం పరిశీలించారు. రవాణా శాఖ చెక్‌పోస్టుల మూసివేత అంశం కేంద్రం ప్రతిపాదనలో ఉందని, దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉందని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం ఈవీ పాలసీ తీసుకొచ్చిందని, రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌లో మార్పులు తీసుకొస్తున్నామని తెలిపారు. ఆటోమెటిక్ డ్రైవింగ్ టెస్టులు సాంకేతికంగా అమలు చేసేలా మార్పులు చేస్తున్నామని చెప్పారు. ఆర్టీసీలో అనేక సంస్కరణలు, ఆర్టీసీ ఉద్యోగులకు సంక్షేమ కార్యక్రమాలు చేస్తూ పాత బకాయిలు చెల్లిస్తూ, నూతన నియామకాలు చేపట్టామని, కొత్త బస్సులు కొనుగోలు చేస్తున్నామని వివరించారు.

## అమిత్ షా వ్యాఖ్యలు దురదృష్టకరం

### నక్సల్స్‌లో చర్చలు జరపాలంటే ప్రోత్సహించినట్లా అమిత్ షా వ్యాఖ్యలపై మండిపడ్డ పీసీసీ చీఫ్ మహేష్

హైదరాబాద్,జూన్ 30(సాక్ష్యం): కాంగ్రెస్ పార్టీ గురించి కేంద్ర మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలను తెలంగాణ పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తీవ్రంగా ఖండించారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ నక్సల్స్‌ను ప్రోత్సహిస్తుందని కేంద్ర



మంత్రి చెప్పడం విడ్డురంగా ఉందన్నారు. ఆపరేషన్ కగార్ విషయంలో నక్సల్స్‌తో చర్చలు జరపాలని కోరడం తప్పా అని ప్రశ్నించారు. దేశంపై దాడి చేసిన టెర్రరిస్ట్‌ల విషయంలో బీజేపీ ఎలాంటి ధోరణి వ్యవహరించిందో అంతా చూశారన్నారు. 'ట్రంప్ ఆదేశిస్తే.. టెర్రరిస్ట్‌ల విషయంలో వెనకడుగు వేసిన మీరా మమ్మల్ని విమర్శలు చేసిది' అంటూ ÷ర్ అయ్యారు. శాంతి భద్రతలు, దేశ రక్షణ విషయంలో కాంగ్రెస్ రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. పాకిస్తాన్‌తో యుద్ధం చేసి ట్రంప్ చెప్తే మధ్యలో ఆపేశారని దుయ్యబట్టారు. దేశ పౌరులు లెఫ్ట్ ఉద్యమంలో ఉంటే వారితో సీజ్ ÷ర్ చేసి వారితో ఎందుకు చర్చలు జరపరని ప్రశ్నించారు. కేంద్రంలో ఫాసిస్ట్ మోడీ పాలనకు వ్యతిరేకంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే తెలంగాణకు వస్తున్నారని తెలిపారు. జూలై 4నఎ ల్బీస్టేడియంలో జరిగే గ్రామస్థాయి అధ్యక్షుల సభలో ఖర్గే పాల్గొంటారని తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షులు నుంచి మండల, జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాలు రాష్ట్ర స్థాయి నేతల వరకు 25 వేల మంది ఈ సభలో పాల్గొంటారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. కాగా.. ఎల్బీ స్టేడియంలో జులై 4న ఏర్పాటు చేయనున్న సభ ఏర్పాట్లను సోమవారంకాంగ్రెస్ నేతలు పరిశీలించారు. జూలై 4న ఎల్బీస్టేడియంలో నిర్వహించనున్న గ్రామస్థాయి అధ్యక్షుల సమ్మేళనం సభకు ఏఐసీసీ చీఫ్ ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు.ఈ సందర్భంగా సభ ఏర్పాట్లను పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిట శ్రీహరి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పరిశీలించారు.

## మరోమారు ప్రధాని మోడీ విదేశీ యానం

### బ్రెజిల్‌లో బ్రిక్స్ సదస్సుకు హాజరు
### 2 నుంచి ఘనా తదితరు దేశాల్లో పర్యటన ఖరారు

న్యూఢిల్లీ,జూన్ 30(సాక్ష్యం): ప్రధాని నరేంద్ర మోదీ ఎనిమిది రోజుల పాటు ఐదు దేశాల్లో పర్యటించనున్నారు. జులై 2 నుంచి ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియాల్లో ఆయన పర్యటిస్తారని కేంద్ర



విదేశాంగ శాఖలోని ఆర్థిక సంబంధాల కార్యదర్శి వెల్లడించారు. ఐదు దేశాల పర్యటనలో భాగంగా తొలుత జూలై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారని తెలిపారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాల్లో పాల్గొనేందుకు బ్రెజిల్ వెళ్తున్న ప్రధాని.. ఈ నేపథ్యంలో గ్లోబల్ సౌత్‌లోని పలు కీలక దేశాలతో భారత్ సంబంధాలను విస్తరించడమే లక్ష్యంగా తన పర్యటన కొనసాగించనున్నారు. దీంతో గత 11 ఏళ్లలో మోదీ అత్యంత సుదీర్ఘమైన దౌత్య పర్యటనల్లో ఇదీ ఒకటి కానుంది. ఈ సందర్భంగా ఘనా అధ్యక్షుడితో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరుపుతారన్నారు. ఇరు దేశాల ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించి.. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారంపై భాగస్వామ్యాన్ని పెంపొందించేందుకు ఉన్న అవకాశాలపై నేతలిద్దరూ చర్చించే అవకాశం ఉన్నట్లు తెలిపారు. జులై 9 వరకు కొనసాగే ఎనిమిది రోజుల పర్యటనలో ప్రధాని రెండు ఖండాలను కవర్ చేయనున్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఒకేసారి ఐదు దేశాల్లో పర్యటించడం ఇది రెండోసారి. 2016లో ఆయన అమెరికా, మెక్సికో, స్విట్జర్లాండ్, ఆఎ÷–గానిస్థాన్, ఖతార్‌లో ఒకేసారి పర్యటించారు. అలాగే, 2015 జులైలో ఆయన ఎనిమిది రోజుల పాటు ఆరు దేశాల్లో పర్యటించారు. ఆ సమయంలో రష్యాతో పాటు మధ్య ఆసియా దేశాల్లో మోదీ పర్యటన కొనసాగింది. ఇకపోతే.. ఈసారి జరగనున్న సుదీర్ఘ పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ తొలుత జులై 2, 3 తేదీల్లో ఘనాలో పర్యటిస్తారు. దాదాపు మూడు దశాబ్దాల తర్వాత ఘనాలో భారత ప్రధాని పర్యటించడం ఇదే ప్రథమం. ఈ పర్యటన సందర్భంగా మోదీ.. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నారు. ఆర్థిక, ఇంధన, రక్షణ సహకారం తదితర అంశాలపై ఆ దేశాధ్యక్షుడితో చర్చిస్తారని విదేశాంగ శాఖ తెలిపింది. అనంతరం ప్రధాని ట్రినిడాడ్ అండ్ టొబాగొలలో జులై 3, 4 తేదీల్లో పర్యటించనున్నారు. 1999 తర్వాత ఈ దేశంలో భారత ప్రధాని పర్యటించడం ఇదే తొలిసారి. అనంతరం జులై 4న అ÷–జ్గ÷ంటీనాకు వెళ్లనున్న ప్రధాని మోదీ.. 5వ తేదీ వరకు అక్కడే పర్యటిస్తారు. రక్షణ, వ్యవసాయం, మైనింగ్, చమురు, గ్యాస్, పునరుత్పాదక ఇంధనం, వాణిజ్యం, పెట్టుబడులు వంటి కీలక రంగాల్లో ఇరు దేశాల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించే అంశంపై అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలేతో విస్తృత చర్చలు జరుపుతారు. ప్రధాని ద్వైపాక్షిక పర్యటన భారత్, అ÷–జ్గ÷ంటీనా మధ్య బహుముఖ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింతగా బలోపేతం చేస్తుందని విదేశాంగ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. అనంతరం బ్రెజిల్‌లో 5నుంచి 8వ తేదీ వరకు ప్రధాని మోదీ పర్యటిస్తారు. బ్రెజిల్‌లోని రియో వేదికగా జరగనున్న 17వ బ్రిక్స్ సదస్సులో పాల్గొని ప్రపంచంలో పలు అంశాలపై అభిప్రాయాలను పంచుకోనున్నారు. ప్రపంచ పాలనా సంస్కరణలు, శాంతి భద్రతలు, కృత్రిమ మేధస్సును బాధ్యతాయుతంగా ఉపయోగించడం, వాతావరణం, ప్రపంచ ఆరోగ్యం, ఆర్థిక అంశాలతో పాటు పలు కీలక అంశాలను ప్రస్తావించే వకాశం ఉంది. అలాగే, ఈ సదస్సు నేపథ్యంలోనే పలువురు దేశాధినేతలతో ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉంది. అనంతరం 9న నమీబియాకు వెళ్లి.. ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. నమీబియా పార్లమెంటులోనూ ప్రధాని ప్రసంగించే అవకాశం ఉన్నట్లు సమాచారం.

## స్వేచ్ఛ ఆత్మహత్యలో పూర్ణ ప్రమేయం లేదు

### పూర్ణచందర్ అమాయకుడని భార్య స్వప్న వ్యాఖ

హైదరాబాద్,జూన్ 30(సాక్ష్యం): ప్రముఖ టీవీ చానల్ న్యూస్ యాంకర్ స్వేచ్ఛ వొటార్కర్ (40) అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన కేసులో నిందితుడు పూర్ణచందర్ భార్య స్వప్న తెరపైకి వచ్చారు. నా భర్త పూర్ణచందర్ నిర్దోషి, అమాయకుడని స్వప్న సంచలన వ్యాఖ్యలు చేశారు.పూర్ణ చందర్ ద్వారానే స్వేచ్ఛ తనకు పరిచయం అయిందన్నారు. అయితే, వారిద్దరి మధ్య సంబంధం గురించి ముందు తనకు తెలియదన్నారు. వారిద్దరి వ్యవహారం తెలిశాక పూర్ణను వదిలేశానని పేర్కొన్నారు.పూర్ణచందర్‌పై స్వేచ్ఛ కూతురు అరణ్య చేస్తున్న ఆరోపణలు అసత్యమని, అరణ్యను పూర్ణచందర్ సొంత కూతురిలా చూసుకున్నాడని స్వప్న వ్యాఖ్యానించారు. స్వేచ్ఛ నన్ను మానసికంగా టార్చర్ చేసిందని, స్వేచ్ఛ పూర్ణచందర్‌ను బ్లాక్‌మెయిల్ చేసిందని స్వప్న షాకింగ్ కామెంట్స్ చేశారు. నా పిల్లలను కూడా అమ్మా అని పిలవాలని భయపెట్టిందని స్వప్న వివరించారు. ÷ూగా, స్వేచ్ఛ వోటార్కర్ ఆత్మహత్య కేసులో పూర్ణచందర్‌ను పోలీసులు నిన్న అరెస్ట్ చేశారు. అతడి వేధింపుల కారణంగానే తమ కూతురు మరణించినట్టు చిక్కడపల్లి పోలీసులకు స్వేచ్ఛ తండ్రి ఫిర్యాదు చేయడంతో అతడిని అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ నేపథ్యంలోనే నిందితుడు పూర్ణచందర్ రాసిన లేఖ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్వేచ్ఛ, నేను స్నేహితులుగా ఉండేవాళ్లం. ఐదేళ్లుగా ఆమె మానసికంగా ఆందోళన చెందుతూ చికిత్స పొందుతుంది. ఇందుకు సంబంధించిన ఆధారాలు నా వద్ద ఉన్నాయి. స్వేచ్ఛ ఆత్మహత్యతో నాకు ఏలాంటి సంబంధం లేదని లేఖలో పూర్ణచందర్ పేర్కొన్నారు.

## బీజేపీకి ఎమ్మెల్యే రాజాసింగ్
# రాజీనామా

మొదటిపేజీ తరువాయి..

తీసుకున్నట్లు ఎమ్మెల్యే రాజా సింగ్ వివరించారు. కిషన్ రెడ్డికి లిఖిత పూర్వకంగానే లేఖ రాసినట్లు తెలిపారు. పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కిషన్ రెడ్డికి చెప్పి.. లేఖ రాశానన్నారు. ఎమ్మెల్యేగా డిస్ క్వాలీఫై చేసేలా అసెంబ్లీ స్పీకర్‌కు లేఖ పంపమని ఆయనతో పేర్కొన్నట్లు చెప్పారు. 2014 నుంచి ఎన్నో ఇబ్బందులు పడ్డానన్నారు. తాను టెర్రరిస్టుల హిట్ లిస్ట్‌లో ఉన్నానని గుర్తు చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకూడదని పార్టీలోని కొందరు పెద్ద నాయకులు కోరుకుంటున్నారని వివరించారు. అందుకు ఇక తాను బీజేపీలో కొనసాగలేనని ఆయన స్పష్టం చేశారు. తనకు మద్దతు ఇస్తే.. పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామంటూ తన అనుచరులను కొందరు బెదిరించారని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి పోటీ చేసేందుకు తాను ముహూర్తం సైతం చూసుకున్నానని తెలిపారు. ఈ క్రమంలో రాజీనామా చేస్తూ..మీకో దండం.. మీ పార్టీకో దండమని బీజేపీ అగ్రనాయకత్వాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజా సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరో వైపు తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును పార్టీ అగ్రనాయకత్వం ఖరారు చేసింది. ఇప్పటికే ఆయన నామినేషన్ దాఖలు చేశారు. రామచందర్ రావు పేరును మంగళవారం ప్రకటించే అవకాశముంది. అదీకాక కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ఆదివారం తెలంగాణలో పర్యటించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు పేరును ఎంపిక చేసినట్లు రాష్ట్ర నేతలకు ఈ సందర్భంగా అమిత్ షా సూచించినట్లు తెలుస్తోంది. ఆయన పేరును అధికారికంగా పార్టీ ఎన్నికల కమిటీ మంగళవారం ప్రకటించనుంది. ఇక మరో నామినేషన్ దాఖలైతే ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి ఏర్పడేది. కానీ నామినేషన్ దాఖలు చేసేందుకు తన అనుచర గణంలో పార్టీ కార్యాలయానికి వెళ్లిన ఎమ్మెల్యే రాజాసింగ్‌ను లోపలికి అనుమతి ఇవ్వలేదు. దీంతో బీజేపీకి రాజాసింగ్ గుడ్ బై చెప్పారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి తనను నామినేషన్ వెయ్యనివ్వలేదని ఆరోపించారు. బీజేపీ అధ్యక్ష పదవికి నామినేషన్ వేయడానికి వస్తే.. తన మద్దతుదారులను కొందరు బెదిరించారని, జాతీయ కౌన్సిల్ సభ్యులు మద్దతు ఇవ్వకుండా బెదిరించారనన్నారు. పార్టీలో ఉంటారా? సస్పెండ్ చేయాలా? అని హెచ్చరించారని తెలిపారు. నామినేషన్ పత్రాలపై సంతకాలు చేయనివ్వలేదన్నారు. నా నామినేషన్ పత్రంపై సంతకం చేసేందుకు పది మంది సిద్ధంగా ఉన్నారని.. కానీ, మద్దతుదారులను నామినేషన్‌పత్రంపై సంతకాలు చేయనివ్వలేదని విమర్శించారు. నా విషయంలో లక్షలాది మంది కార్యకర్తలు బాధపడుతున్నారన్నారు. రామచందర్‌రావుకు అధ్యక్ష పదవి ఇవ్వడంపై కార్యకర్తల్లో అసంతృప్తి ఉందన్నారు. 2014 నుంచి అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నానన్నారు. బీజేపీ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలో ముందే డిసైడ్ చేశారని, అన్నారు. ఆ పార్టీకి రాజీనామా చేసిన హిందుత్వం కోసం పోరాడుతూనే ఉంటానన్నారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాకుండా ఉండేందుకు బీజేపీ నాయకులు అడ్డుపడుతున్నారని ఆరోపించారు.

ఇంకోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్‌తో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సమావేశమయ్యారు.

పార్టీకి రాజీనామా చేయడంపై మరోసారి ఆలోచించాలంటూ రాజాసింగ్‌కు బండి సంజయ్ సూచించారు. అయితే పార్టీకి రాజీనామా నిర్ణయం జరిగిపోయిందంటూ స్పష్టం చేశారు. దీనిపై పునరాలోచన లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు కుండ బద్దలు కొట్టారు. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ క్రమశిక్షణారాహిత్యం పరాకాష్ఠకు చేరిందని తెలంగాణ బీజేపీ పార్టీ కీలక ప్రకటన చేసింది. రాజాసింగ్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలనుకుంటే స్పీకర్ కు రాజీనామా లేఖ సమర్పించాలని, పార్టీకంటే ఎక్కువ ఎవరూ కాదని బీజేపీ పార్టీ పేర్కొంది. రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎన్నికలలో రాజాసింగ్ కూడా నామినేషన్ వేస్తానని పార్టీ కార్యాలయానికి వచ్చారని తెలిపింది. ఆ సమయంలో ఈ విషయమై జాతీయ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ అభయ్ పాటిల్ రాజాసింగ్ చర్చించారు. ఇక రాజాసింగ్ కోరిక మేరకు నామినేషన్



పత్రాలు ఇచ్చి నామినేషన్ వేసుకునే అవకాశం ఇచ్చారని తెలిపింది. అలాగే రాష్ట్ర ఎన్నికల అధికార శోభా కరండ్లాజేకి 10 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యుల మద్దతుతో నామినేషన్ ఫామ్ సమర్పించవలిసి ఉండగా, వారు కేవలం ముగ్గురు సభ్యుల సంతకాలతో ఉన్న ఫామ్ మాత్రమే సమర్పించి నట్లు తెలిపారు. ఎన్నికల నిబంధన ప్రకారం.. రాష్ట్ర అధ్యక్షుని ఎన్నికలలో పోటీ చేయడానికి 10 మంది స్టేట్ కౌన్సిల్ సభ్యుల సంతకాలతో మరో ఫామ్ సమర్పించవలిసిందిగా శ్రీమతి శోభా కరండ్లాజే రాజాసింగ్ కోరారు. అయితే, రాజాసింగ్ నామినేషన్ కి మద్దతిచ్చే స్టేట్ కౌన్సిల్ సభ్యులు లేక చేతులెత్తేసి పార్టీ పోటీ చేయనివ్వట్లేదని అబద్దాలతో పార్టీపై అభాండాలు వేస్తున్నట్లు తెలిపింది. పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డికి సమర్పించిన రాజీనామా పత్రాన్ని ఆయన జాతీయ అధ్యక్షుడికి పంపించడం జరుగుతుందని తెలిపింది. గతంలో కూడా ఇలాంటి క్రమశిక్షణా రాహిత్య వ్యవహారాలతో సస్పెండ్ అయితే మళ్లీ పార్టీలోకి తీసుకున్నామని.. ప్రధానమంత్రి, పార్టీ జాతీయ అధ్యక్షులు వారి నియోజకవర్గానికి వచ్చినా సరే వారి కార్యక్రమాలకు హాజరుకాకుండా పార్టీ కంటే తానే సుప్రీం అన్నట్లుగా రాజాసింగ్ వ్యవహారం ఉందని పార్టీ తెలిపింది. మా పార్టీకి వ్యక్తుల కంటే పార్టీ ముఖ్యం. పార్టీ క్రమశిక్షణను అనేకసార్లు రాజాసింగ్ ఉల్లంఘించినట్లు తెలిపింది. చివరకు ఈరోజు వారే రాజీనామా చేసారని పార్టీ ప్రకటించింది.

## బీజేపీ, బీఆర్ఎస్ బంధం మరింత బలోపేతం

### రాంచందర్ రావు నియామకమే ఇందుకు నిదర్శనం
### టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి

హైదరాబాద్,జూన్ 30(సాక్ష్యం): రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తుందని.. అలాగే కేంద్రంలో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇస్తుందని తెలిపారు. ఇదే రెండు పార్టీల సారాంశమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన వేళ.. రామ్మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అందులో భాగంగానే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా రామచందర్ రావు నియామకం జరగనుందని ఆయన వివరించారు. వచ్చే ఎన్నికల్లో ఈ రెండు పార్టీలు కలిసి పోటీ చేస్తాయంటూ ఆయన జోస్యం చెప్పారు. బీజేపీ ఈక్వల్ టూ బీఆర్ఎస్ పార్టీ అని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు సామా రామ్మోహన్ రెడ్డి.. తన ఎక్స్ ఖాతా వేదికగా సోమవారం వెల్లడించారు. రామ్మోహన్ రెడ్డి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఎందుకంటే.. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా బీసీ నియమించాలని ఆ పార్టీ అగ్రనాయకత్వం భావిస్తుంది. ఈ నేపథ్యంలో రామచందర్‌రావు పేరు దాదాపుగా ఖరారైనట్లు తెలుస్తుంది. అదీకాక ఈ పదవికి మరో నామినేషన్ దాఖలు కాకపోవడంతో రామచందర్‌రావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించే అవకాశముంది. ఇక ఇప్పటి వరకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసిన కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లతో బీఆర్ఎస్ పార్టీ నేతలకు రాజకీయంగా వైరం ఉన్న సంగతి అందరికి తెలిసిందే. మరోవైపు 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది రోజుల ముందు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్‌ను ఆ పదవి నుంచి తొలగించి.. ఆ స్థానంలో కిషన్ రెడ్డిని పార్టీ అగ్రనాయకత్వం నియమించిన సంగతి తెలిసిందే. నిర్ణయాన్ని ఆ పార్టీలోని పలువురు సీనియర్లు తీవ్రంగా వ్యతిరేకించారు. వారిలో ప్రముఖ నటి విజయశాంతి సైతం ఉన్నారు. కానీ ఆమె సూచనలు, సలహాలను సైతం ఆ పార్టీ అగ్రనాయకత్వం పక్కన పెట్టింది. దీంతో బీజేపీకి విజయశాంతి గుడ్ బై చెప్పి.. కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా తెలంగాణలో బీఆర్ఎస్ గెలుపు కోసమే బీజేపీ అగ్రనాయకత్వం ఈ నిర్ణయం తీసుకుందనే ఒక వాదన ఆ సమయంలో బలంగా నడిచింది.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం.. ప్రస్తుతం ఆ పార్టీపై తీవ్ర ప్రభావం చూపనుందనే ఓ చర్చ అయితే సాగుతుంది. అలాంటి వేళ.. టీపీసీసీ మీడియా చైర్మన్ సామా రామ్మోహన్ రెడ్డి వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

## అనుమతులు
# ఇవ్వలేం



మొదటిపేజీ తరువాయి..

ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పునకు విరుద్ధంగా ఈ ప్రాజెక్టు నిర్మిస్తున్నారని అభిప్రాయపడింది. ఈ ప్రాజెక్టులో నీటి నిల్వపై కేంద్రంతో అధ్యయనం, రెండు రాష్ట్రాలకు సంబంధించిన అంశాలకు అన్ని అనుమతులు, పర్యావరణ ప్రభావంపై అంచనా వేసిన తర్వాతే ప్రాజెక్టుకు పూర్తిస్థాయి అనుమతివ్వడానికి సాధ్యమవుతుందని నిపుణుల కమిటీ తేల్చి చెప్పింది. ఈ మేరకు బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఆంధ్రప్రదేశ్ పంపిన ప్రతిపాదనలను తిప్పిపంపింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు అనుమతులు ఇవ్వాలంటే సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) పరిశీలించాల్సి ఉందని.. ఈ మేరకు సీడబ్ల్యూసీని అప్రోచ్ కావాలని ఏపీకి సూచించింది.

సీడబ్ల్యూసీతో కలిసి ఫ్లడ్ వాటర్ అవేలబులిటి అస్సెస్ చేయాలని పేర్కొంది. అంతరాష్ట్ర జల వివాదానికి క్లియరెన్స్ తెచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్‌కు సూచించింది. కాగా, ఏపీ ప్రతిపాదించిన బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి చాలా ఫిర్యాదులు అందాయి. ఈ ప్రాజెక్టును మొదటి నుంచి తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. బనకచర్ల ప్రాజెక్ట్ వల్ల తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందని.. వెంటనే ఈ ప్రాజెక్టును ఆపాలని కేంద్రానికి ఫిర్యాదులు చేసింది. ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్ కోసం ఏపీ పంపిన ప్రతిపాదనలను కేంద్ర పర్యావరణ నిపుణుల కమిటీ పరిశీలించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌పై అభ్యంతరాలు వ్యక్తం చేసిన కమిటీ.. అనుమతులు ఇవ్వడానికి తిరస్కరించింది. బనకచర్ల ప్రాజెక్ట్‌కు పర్యావరణ అనుమతులు ఇవ్వాలంటే గోదావరి ట్రిబ్యూనల్ తీర్పు పరిశీలించాల్సి ఉందని స్పష్టం చేసింది. ప్రాజెక్ట్ పర్యావరణ అనుమతుల కోసం సీడబ్ల్యూసీని సంప్రదించడం తప్పనిసరని పేర్కొంది. బనకచర్ల ప్రాజెక్ట్ గోదావరి ట్రిబ్యునల్ తీర్పునకు వ్యతిరేకమంటూ అనేక ఫిర్యాదులు వచ్చాయని కమిటీ వెల్లడించింది.

# కమలాధ్యక్షుడు.. రామచంద్రుడు



మొదటిపేజీ తరువాయి..

మాట్లాడుతూ.. వివాద రహితుడుగా అవకాశం ఇచ్చిందని, 40 ఏళ్లుగా పార్టీకి చేస్తున్న సేవను అధిష్టానం గుర్తించిందని తెలియజేశారు. ఇప్పటికే ఆశావాహుల్లో అనేక మంది పేర్లు తెరపైకి వచ్చినప్పటికీ మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు పేరును జాతీయ నాయకత్వం ఖరారు చేసినట్లు వార్తలు వినిపిస్తున్నారు. పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నట్లు వస్తున్న వార్తలు అవాస్తవమన్నారు. అందరినీ కలుపుకుని ముందుకు వెళ్తానని స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్సీ రామచందర్ రావు వెల్లడించారు. ఇక తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవికి, జాతీయ కౌన్సిల్ సభ్యుల ఎన్నికకు సంబంధించి ఆదివారం నోటిఫికేషన్ విడుదలైన విషయం తెలిసిందే. బీజేపీ ఎన్నికల ఇంచార్జ్ కేంద్రమంత్రి శోభా కరండ్లజే సమక్షంలో నామినేషన్ దాఖలు చేయనున్నారు. రామచందర్‌రావు నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారి యెండల లక్ష్మీ నారాయణ స్వీకరించనున్నారు. పార్టీ విధేయుడిగా, సౌమ్యుడిగా గుర్తింపు పొందిన రామచందర్ రావుకే సంఘ్‌తో పాటు పలువురు సీనియర్ నాయకులు మద్దతు తెలిపినట్లు తెలుస్తోంది. మంగళవారం రామచందర్ రావు పేరును అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. ఇదిలావుంటే గోషామహల్ ఎ÷–మెల్యే రాజాసింగ్ మరోమరు సంచలన ప్రకటన చేశారు. తెలంగాణలో భాజపా అధ్యక్షుడి నియామకంపై ఆ పార్టీ ఎమ్మెల్యే రాజాసింగ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 'రాష్ట్ర అధ్యక్షుడిగా ఒక వ్యక్తిని అధిష్ఠానం నిర్ణయించినట్లు ప్రచారం జరుగుతోంది. అధ్యక్షుడిని బూత్ కార్యకర్త నుంచి ముఖ్య నేత వరకు ఓటేసి ఎన్నుకోవాలి. నావాడు, నీవాడు అంటూ నియమించుకుంటూ పోతే పార్టీకి తీవ్ర నష్టం. తెలంగాణలో భాజపా అధికారంలోకి రావాలంటే ఎన్నిక నిర్వహించాలి' అని రాజాసింగ్ పేర్కొన్నారు.

## హైదరాబాద్‌లో
# భారీ వర్షం

మొదటిపేజీ తరువాయి..

నగరంలోని బేగంబజార్, కోఠి, సుల్తాన్ బజార్, అబిడ్స్, బషీర్ బాగ్, నాంపల్లి, లిబర్టీ, హిమాయత్ నగర్, నారాయణ గూడ, లక్డీకాపుల్, ఖైరతాబాద్, ట్యాంక్ బండ్ తదితర ప్రాంతాల్లో రహదారులు జలమయమయ్యాయి. సికింద్రాబాద్ బోయిన్ పల్లి, తిరుమలగిరి, అల్వాల్, బొల్లారం ప్యారడైజ్ చిలకలగూడ బేగంపేట ప్రాంతాలలో వర్షం కురుస్తోంది. పలుచోట్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. కాలనీలలో వర్షపు నీటితో డ్రైనేజీలు పొంగిపొర్లాయి. కాగా నైరుతి రుతుపవనాలు చురుగ్గా ఉండడంతో ఉత్తరాదిన పలు రాష్ట్రాల్లో కుంభవృష్టి కురుస్తోంది. ముఖ్యంగా పర్వత ప్రాంత రాష్ట్రాలైన ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్‌లో వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. కొండచరియలు విరిగిపడి అనేక రహదారులు మూత పడ్డాయి. ఇళ్లు కూలాయి. నదుల్లో ప్రవాహ ఉద్ధృతి పెరగడంతో అధికారులు అప్రమత్తమయ్యారు.రుతుపవనాల కారణంగా కురుస్తున్న వర్షాలు హిమాచల్ ప్రదేశ్‌ను వణికిస్తున్నాయి. జోరు వానలకు అనేక ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి పలు చోట్ల రహదారులను మూసివేశారు. శిమ్లాలోని భట్టాకుఫర్ ప్రాంతంలో ఐదంతస్తుల భవనం కుప్పకూలింది. మతుకాలనీలో ఒక భవనం కింద ఏర్పడిన గుంతలోకి కూరుకుపోయింది. అందులో ఉంటున్నవారిని ముందుగానే ఖాళీ చేయించడంతో ప్రమాదం తప్పింది. పక్కనే ఉన్న మరో రెండు భవనాల కూడా ప్రమాదం అంచున ఉన్నాయి.హిమాచల్‌ప్రదేశ్‌లో సోమవారం నాలుగు జిల్లాలకు వాతావరణ విభాగం రెడ్ అలెర్ట్ ప్రకటించడంతో ఆయా జిల్లాల అధికారులు అప్రమత్తమయ్యారు. కంగ్రా, మండి, సిర్ మౌర్ జిల్లాల్లో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించారు. రెడ్ అలెర్ట్ ప్రకటించినప్పటికీ సోలన్ జిల్లాలో విద్యాసంస్థలను తెరిచారు. సోలన్ జిల్లాలో చండీగఢ్, శిమ్లా జాతీయ రహదారిపై కొండచరియలు విరిగిపడి రాకపోకలు నిలిచిపోయాయి. వాక్నాఘాట్ నుంచి సుబాతు వెళ్లే మార్గాన్ని కూడా కొండచరియల కారణంగా మూసివేశారు.జేసీబీల సాయంతో రహదారులను పునరుద్ధరించడానికి యత్నిస్తున్నారు. బిలాస్‌పూర్ జిల్లాలో అనేక చోట్ల కొండచరియలు విరిగిపడి పడడంతో చాలా రోడ్లు మూసివేశారు. చంబా, కంగ్రా, కుల్లు, మండి, శిమ్లా, సోలన్, సిర్మోర్ జిల్లాల్లో కొన్ని చోట్ల రాబోవు 24 గంటల్లో ఆకస్మిక వరదలు తలెత్తే ప్రమాదం ఉందని వాతావరణ విభాగం తెలిపింది. జులై 6 వరకూ హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు కురుస్తాయని తెలిపింది.శిమ్లాలో ఓ ఐదంతస్తుల భవనం కుప్పకూలింది. ముందుజాగ్రత్త చర్యగా అందులోని నివాసితులను అధికారులు ముందే అక్కడినుంచి ఖాళీ చేయించడంతో ప్రాణనష్టం తప్పింది. సమీపంలోని మరిన్ని భవనాలకూ ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో అధికారులు అప్రమత్తమయ్యారు.



రుతుపవనాల ప్రభావంతో ఉత్తరాఖండ్‌లోనూ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. పలు నదుల్లో నీటి మట్టం అంతకంతకూ పెరుగుతోంది. అలకానంద నదిలో ప్రవాహం పెరుగుతోంది. పౌడీ గడ్వాల్ జిల్లాలో అలకానంద నదిలో నీట మట్టం పెరిగి ప్రఖ్యాతదరి దేవి ఆలయం పాక్షికంగా నీట మునిగింది. అలకానంద నదిలో నీటమట్టం ఒక్కసారిగా పెరగడంతో రుద్రప్రయాగ్‌లో నదిలో ఉన్న మహాశివుని విగ్రహం నీట మునిగింది. చమోలి జిల్లా దశోలి డెవలప్‌మెంట్ బ్లాక్‌లో పర్వతాలపై నుంచి కిందకు జారుతున్న మట్టి, బురద, రాళ్లు కారణంగా విర్హీ మోటార్ రోడ్డుపై రాకపోకలు నిలిచిపోయాయి. ఆదివారం కుండపోత వర్షాలకు కొండచరియలు విరిగిపడడంతో చార్‌ధామ్ యాత్రపై విధించిన 24 గంటల నిషేధాన్నిఉత్తరాఖండ్ ప్రభుత్వం ఎత్తివేసింది. వాతావరణ పరిస్థితులను బట్టి చార్‌ధామ్ యాత్రికుల వాహనాలకు అనుమతి ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించింది. అయినా కేదార్‌నాథ్‌లో భక్తుల సంఖ్య తగ్గింది. కొండచరియలు విరిగిపడిన బార్కోట్ – యమునోత్రి మార్గాన్ని అధికారులు పునరుద్ధరించారు. సోమవారం చంబ పట్టణంలో జోరు వర్షం కురిసింది.

# వైద్యో నారాయణో హరిః
## నేడు జాతీయ వైద్యుల దినోత్సవం

న్యూఢిల్లీ,జూన్30(సాక్ష్యం): వైద్యో నారాయణో హరిః అన్నది ఆర్యోక్తి. వైద్యుడు సాక్షాత్తు శ్రీమన్నారాయణుడితో సమానం. ఎందుకంటే ప్రాణాపాయం నుంచి మనలను గట్టెక్కించేది అతడే గనుక. మనం భూమి మీద రావడానికి ముందే డాక్టర్ సహాయం అవసరమవుతుంది. మనం పుట్టి, పెరిగి పెద్దయ్యాక కూడా వైద్యుని సహకారం ఖచ్చితంగా ఉంటుంది. అందుకే వైద్యోనారాయణ హరి అని అంటుంటారు పెద్దలు.. మనకు ఏ చిన్న రోగమొచ్చినా దాన్ని చిటికెలో నయం చేసే ఆపద్బాంధవుడు వైద్యుడే. మనలో ఎవరికైనా ప్రాణాపాయం కలిగినప్పుడు మన ప్రాణాల్ని కాపాడేందుకు శాయశక్తులా కాపాడేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తారు. అంతేకాదు మనలోని మానసిక స్థితిని బట్టి, మన ప్రవర్తనకు తగ్గట్టు వ్యవహరిస్తారు. మనకు ఎలాంటి బాధ కలగకుండా మనకు చికిత్స చేసేందుకు ప్రయత్నం చేస్తారు. మనం వ్యాధి నుండి త్వరగా కోలుకునేలా చేస్తారు. ఒకవేళ మనం వ్యాధి నుండి బయటపడలేని స్థితిలో ఉంటే, మిగిలిన జీవితాన్ని హాయిగా గడిపేందుకు వారి వంతు ప్రయత్నం చేస్తారు. ఇంతటి గొప్ప యోధులని గుర్తు చేసుకునేందుకే డాక్టర్స్ డే జరుపుకుంటారు. అయితే ఈ వైద్య దినోత్సవాన్ని డాక్టర్ బిధన్ చంద్ర రాయ్ జయంతి రోజునే జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్‌కు చెందిన మాజీ ముఖ్యమంత్రి, డాక్టర్ బిధన్ చంద్ర రాయ్‌ను స్మరించు కునేందుకు జులై 1వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవంగా జరుపుకోవాలని, 1991 సంవత్సరంలో కేంద్రం నిర్ణయించింది. ఆయన ఒక గొప్ప వైద్యుడు, విద్యావేత్త, స్వాతంత్య్ర ఉద్యమంలో పాల్గొన్న సమర యోధుడు. శాసన ఉల్లంఘన ఉద్యమంలో కూడా ఆయన కీలక పాత్ర పోషించారు. డాక్టర్ బిదన్ చంద్ర రాయ్, పశ్చిమ బెంగాల్‌కు రెండో ముఖ్యమంత్రిగా కూడా పని చేశారు. వైద్య రంగంలో ఎన్ని మార్పులకు శ్రీకారం చుట్టారు. తన జీవితాన్ని వైద్యరంగానికి అంకితమిచ్చారు. జులై ఒకటో తేదీన ఆయన జన్మించారు.. అయితే అదే రోజున ఆయన మరణించడం విశేషం. అందుకే మనదేశంలో ఆయన జ్ఞాపకార్థం జాతీయ వైద్యుల దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఆయన వైద్య రంగంలోనే కాదు, రాజకీయాల్లో చాలా కీలక పాత్ర పోషించారు. 1947 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్ గవర్నర్ గా కూడా పని చేశారు. 1948 సంవత్సరంలో జనవరి 23వ తేదీన పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు.

సామాన్య ప్రజలకు సైతం వైద్యం అందుబాటులో ఉండేందుకు ఆయన ఎంతగానో కృషి చేశారు. కలకత్తాలో అనేక మెడికల్ కళాశాల లను ఏర్పాటు చేశారు. అంతేకాదు తను కలకత్తా కార్పొరేషన్ మేయర్ గా ఉన్న సమయంలో ఉచిత విద్య, ఉచిత వైద్య సేవలు, మంచి రోడ్లు, విద్యుత్ దీపాలు, నీటి సరఫరా సక్రమంగా జరిగేలా చూశారు. బెంగాల్ సిఎం అయ్యాక లా అండ్ ఆర్డర్ పై కూడా పూర్తిగా పట్టు సాధించారు. 1961లో తన ఇంటిని కూడా పేద ప్రజల కోసం విరాళంగా ఇచ్చేశారు. అదే ఏడాది అంటే 1961 ఫిబ్రవరి 4వ తేదీన భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న అవార్డును ప్రకటించింది.

## డీకే శివకుమార్‌కు సీఎం పగ్గాలు?

మొదటిపేజీ తరువాయి..

ముఖ్యమంత్రి మార్పు అంశం పార్టీ హైకమాండ్ చేతిలో ఉందని, పార్టీ హైకమాండ్‌లో ఏం జరుగుతుందనే విషయాన్ని ఏ ఒక్కరూ బయటికి చెప్పరని మల్లికార్జున్ ఖర్గే అన్నారు. ఈ విషయంలో చర్య తీసుకునే హక్కు హైకమాండ్‌కు మాత్రమే ఉందని, కాబట్టి విషయాన్ని హైకమాండ్‌కే వదిలేద్దామని చెప్పారు. దీనిపై ఎవరూ అనవసరమైన సమస్యలు సృష్టించవద్దని ఆయన కోరారు. కర్ణాటకలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిజమేనా అని మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు ఖర్గే పైవిధంగా స్పందించారు. డీకే శివకుమార్ కర్ణాటక సీఎం కాబోతున్నారని గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యే హెచ్ఏ ఇక్బాల్ హుస్సేన్ ఆదివారం అదే విషయం చెప్పడంచర్చనీయాంశంగా మారింది. మరో రెండుమూడు నెలల్లో ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కర్ణాటక ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించే అవకాశముందని హుస్సేన్ వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఎవరు కృషి చేశారో అందరికీ తెలుసని.. ప్రస్తుతం హైకమాండ్ శివకుమార్ గురించే యోచిస్తోందని అన్నారు. డీకే శివకుమార్‌కు అత్యంత సన్నిహితుడైన ఎమ్మెల్యే ఇక్బాల్ హుస్సేన్ ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకుంది.

## ఈ ఏడాది పాత ఫీజులే

మొదటిపేజీ తరువాయి..

కుటుంబాలపై ఆర్థిక భారం తప్పనుంది. ఇంజినీరింగ్ కోర్సు విద్యార్థులకు ఆర్థిక సాయం కింద ప్రభుత్వం రియింబర్స్‌మెంట్‌ను కూడా అందిస్తోంది. ఇంజినీరింగ్ కళాశాలల్లో ఫీజుల అంశంపై హేతుబద్ధమైన నిర్ణయం తీసుకోవాలని భావించిన ప్రభుత్వం కళాశాలల్లో బోధన సిబ్బంది, ల్యాబ్‌లు, భవనాలు, బోధన ప్రమాణాలు, ఇతర వసతుల వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫీజులు పెంచుకునేందుకు తెలంగాణ అడ్మిషన్ ఫీజు రెగ్యులేటరీ కమిటీకి తప్పుడు పత్రాలు అందజేసిన ఇంజినీరింగ్ కాలేజీల యాజమాన్యాలపై కేసులు పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డి గత వారం విద్యాశాఖపై నిర్వహించిన సమీక్షలో అధికారులను ఆదేశించారు.కొన్ని కళాశాలలు అధ్యాపకులకు ఎక్కువ మొత్తంలో వేతనాలు ఇచ్చినట్లు, నిర్వహణ పనులకు అధికంగా ఖర్చు చేసినట్లు టీఏఎఫ్ఆర్సీకి తప్పుడు లెక్కలు సమర్పించాయన్న ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయి. గత ముఖ్యమంత్రి కేసీఆర్ టాస్క్‌ఫోర్స్ అంటూ ఇంజినీరింగ్ కాలేజీలను తనిఖీ చేయించినా, కొండను తవ్వి ఎలుకను కూడా పట్టలేకపోయారని సీఎం రేవంత్ రెడ్డి సమీక్షా సమావేశంలో మాట్లాడినట్లు తెలిసింది. కొంతమంది విద్యను వ్యాపారంగా మార్చేశారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

NORTHERN ARC

**నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ ఆఫీస్:** 10వ అంతస్తు, ఫేజ్-I, IIT-మద్రాస్ రీసెర్చ్ పార్క్, కనగం విలేజ్, తారామణి, చెన్నై - 600113, తమిళనాడు.

**రూల్ - 8(1) - స్వాధీనతా ప్రకటన**

అయితే, క్రింద సంతకందారు నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యురిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 రూల్ 13(12)తో చదవబడిన సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 క్రింద ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, రుణగ్రహీత **(1) శ్రీ షేక్ వాహీద్ అహ్మద్** (రుణగ్రహీత) & **(2) శ్రీమతి షబానా బేగమ్** (సహ-రుణగ్రహీత) చిరునామా ఇం.నం.: 8-3-318/6/3/27, అలీ నగర్, కీర్తి అపార్ట్‌మెంట్స్ ఎదురుగా, ఎల్లారెడ్డిగూడ, ఖైరతాబాద్, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, తెలంగాణ-500073 వారికి నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని **INR 2385033.68 (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనభై ఐదు వేల ముప్పై మూడు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే) 21 మార్చి 2025** నాటికి ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు తిరిగి చెల్లించాల్సిందిగా **26 జనవరి, 2025 తేదీన** డిమాండ్ నోటీసును జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, క్రింద సంతకందారు 25 జూన్, 2025 నాటి ఈ స్వాధీన నోటీసులోని నిబంధన 8తో పాటు పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(4) కింద అతనికి / ఆమెకు ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకోవడం జరిగిందని రుణగ్రహీత/ గ్యారెంటర్/ సహ-రుణగ్రహీత మరియు ప్రజలకు నోటీసు ఇవ్వబడింది,

రుణగ్రహీత/ గ్యారెంటర్/ సహ-రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో ఏవైనా లావాదేవీలు **INR 2385033.68 (రూపాయలు ఇరవై మూడు లక్షల ఎనభై ఐదు వేల ముప్పై మూడు మరియు అరవై ఎనిమిది పైసలు మాత్రమే) 21 మార్చి 2025** నాటికి నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్ ఛార్జీకి లోబడి ఉంటాయి, ఖర్చులు, మొదలైనవి.

**స్థిరాస్తి యొక్క వివరణ**

తెలంగాణాలోని మేడ్చల్- మల్కాజ్‌గిరి జిల్లా, జిహెచ్‌ఎంసి కూకట్‌పల్లి సర్కిల్ కింద బాలానగర్ మండలం హస్మత్‌పేట్ గ్రామంలో ఇంటి నం. 9-3-27/5c (పిటిన్ నం. 1140901221) యొక్క సర్వే నం. ½, 123.00 చదరపు గజాలు లేదా 102.82 చదరపు మీటర్లు, బిల్టప్ ఏరియా 600 చదరపు అడుగుల (ఏసిసి రూఫింగ్) యొక్క మొత్తం భాగం మరియు పార్శిల్ మరియు సరిహద్దులుగా:- **ఉత్తరం:** ఇంటి నం. 9-3-27/5b, **దక్షిణం:** ఇంటి నం. 9-3-27/5c పోర్షన్, **తూర్పు:** పొరుగువారి భూమి, **పడమర:** 15 వైడ్ రోడ్.

సం/-

**ప్రదేశం:** హైదరాబాద్, తెలంగాణ
**తేదీ** : 30 జూన్ 2025

**అధీకృత అధికారి**
**నార్తర్న్ ఏఆర్‌సి క్యాపిటల్ లిమిటెడ్**

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

– చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు

చౌటుప్పల్ జూన్ 30 (సాక్ష్యం ):
సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని చౌటుప్పల్ మండల విద్యాధికారి గురువారావు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ పురపాలక కేంద్రం లక్కారం గ్రామ పరిధిలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల,కళాశాలలో ప్రధానోపాధ్యాయులుగా సేవలు అందించిన పుల్లా అజరయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటుచేసిన సన్మానోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధి గా హాజరై




వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రధానోపాధ్యాయులుగా పుల్లా అజరయ్య లక్కారం ఆదర్శ పాఠశాలకు అందించిన సేవలను కొనియాడారు. సమయపాలన పాటిస్తూ పాఠశాలను అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. విద్యార్థుల మేధాశక్తిని పెంచే ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు అన్నారు. అంకితభావంతో పనిచేసిన పుల్లా అజారయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు.ఉద్యోగికి పదవి విరమణ సర్వసాధారణమని వారి శేష జీవితము ఆనందంగా గడపాలని అన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు వారికి జ్ఞాపికను అందజేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సన్మానోత్సవ కార్యక్రమంలో మండల విద్యాధికారి గురువారావు, మోడల్ స్కూల్స్ యూనియన్ ప్రిన్సిపల్స్ ప్రెసిడెంట్ జి రాము, సెక్రటరీ కే స్లీవ రాజు, ప్రిన్సిపాల్ యూనియన్ ట్రెజరర్ సాయి ఈశ్వరి, పిఎమ్టిఎ ప్రెసిడెంట్ జగదీష్, లక్కారం మోడల్ స్కూల్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సరస్వతి, నారాయణపురం మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దీపా జోషి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నారపరాజు రామచందర్ రావు

**సంస్థాగత ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ తివారి దిశానిర్దేశంలో పేరు ఖరారు**
**సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్ సంపూర్ణ మద్దతు**
**అందరి సమ్మతితో ఎన్నిక జరిపే విధంగా హైకమాండ్ నిర్ణయం**

రంగారెడ్డిజిల్లా(ప్రతినిధి) :
బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు గా మాజీ ఎమ్మెల్సీ నారపరాజు రామచందర్ రావు పేరు ఖరారైంది. నామినేషన్ వేయాలని ఆయనను అధిష్ఠానంఆదేశించింది. దీంతో నేటి మధ్యాహ్నం 2గంటలకు రామచందర్ రావు నామినేషన్ దాఖలు చేశారు.అధ్యక్ష ఎన్నికకు పెద్దగా పోటీ లేకుండానే అందరి సమ్మతితో ఎన్నిక జరిపే విధంగా హైకమాండ్ ఈ నిర్ణయం తీసుకుంది. నామినేషన్ల స్వీకరణ రాష్ట్ర కార్యాలయంలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఈ రోజు సోమవారం నామినేషన్ల స్వీకరణ ఉంటుంది. నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు



నామినేషన్లను స్వీకరిస్తారు. యిదే రోజుసాయంత్రం 4 గంటల నుంచి 5 గంటలవరకు పరిశీలన, ఉపసంహరణకు అవకాశం కల్పించారు.జూలై 1వ తేదీన అధ్యక్ష ఎన్నిక, ప్రకటన ఉంటుంది.అధ్యక్ష ఎన్నిక ప్రక్రియలో 119 మంది రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, 38 జిల్లాశాఖల అధ్యక్షులు, 17 మంది జాతీయ కౌన్సిల్ సభ్యులు పాల్గొంటారు. రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించిన అంశంపై పార్టీ నాయకత్వం ఇప్పటికే సన్నాహక సమావేశం నిర్వహించింది. రంగారెడ్డి జిల్లా మన్నెగూడ సమీపం లోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జ్ అభయ్‌పాటిల్, సంస్థాగత ఇన్‌చార్జ్ చంద్రశేఖర్ తివారి తదితరులు పార్టీ రాష్ట్ర నాయకత్వానికి దిశానిర్దేశం చేశారు.

# వెంకటాపురం అంబేద్కర్ కమిటీ హాల్ లో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించిన శరణ్ గిరి దుంపల

అల్వాల్ సర్కిల్ జూన్ 30 (సాక్ష్యం న్యూస్)
మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ మండల్ పౌర హక్కుల దినోత్సవం అవగాహన సందస్సు నిర్వహించిన శరణ్ గిరి దుంపల.
అల్వాల్, వెంకటాపురం కొత్తబస్తీ లోని అంబేద్కర్ కమిటీ హాల్ లో పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ




కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అల్వాల్ మండల డిప్యూటీ తాసిల్దార్ పృథ్వి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అనగారిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపైన ప్రభుత్వం నుంచి వస్తున్న పథకాలను వివరించడం జరిగింది. దళిత గిరిజనులకు ఎవరికైనా సమస్యలు ఉన్నట్లయితే మా దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ తులసి అల్వాల్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమ్యశ్రీ, ఎస్సీ ఎస్టీ %ఖశ్రీు ూాఝ%. మెంబర్ శరణ్ గిరి దుంపల కొత్తబస్తీ వెంకటపురం గ్రామ ప్రజలు అంబేద్కర్ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక కీలక మలుపులాంటిది

యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

ఘనంగా చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ పదవి విరమణ మహోత్సవం

చౌటుప్పల్, జూన్ 30(సాక్ష్యం):
ఉద్యోగ విరమణ అనేది ప్రతి ఉద్యోగి జీవితంలో ఒక కీలక మలుపు లాంటిదని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ వి. హనుమంతరావు పేర్కొన్నారు. సోమవారం చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా కే నరసింహారెడ్డి పదవి విరమణ పొందుతున్న సందర్భంగా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎమ్ రెడ్డి ఫంక్షన్ హాల్లో పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు లు పాల్గొని కె నర్సింహారెడ్డి దంపతులను శాలువాలతో, గజమాలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు.అనంతరం వారు



మాట్లాడుతూ.. చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గా కోమటిరెడ్డి నరసింహారెడ్డి చౌటుప్పల్ పురపాలక కేంద్రానికి ఎనలేని సేవలను అందించారని తెలిపారు. సమయపాలన పాటిస్తూ చౌటుప్పల్ ను అభివృద్ధి చేయడంలో ఎంతో కృషి చేశారని అన్నారు. చౌటుప్పల నీటి సమస్య ఏర్పడినటువంటి విపత్కర పరిస్థితిలో ఆయన నిర్విరామంగా కృషి చేశారని తెలిపారు. ఉద్యోగ వ్యవధిలో తమ కుటుంబం కంటే సంస్థను మొదటిపెట్టి పనిచేసిన విధానాన్ని కొనియాడుతూ..అనంతరం సమాజ సేవలో కొనసాగాలని సూచించారు. ఈ సందర్భంగా పలువురు చౌటుప్పల్ మున్సిపాలిటీ నాయకులు, మున్సిపల్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది,వివిధ మున్సిపాలిటీలకు చెందిన మున్సిపల్ కమిషనర్లు కోమటిరెడ్డి నరసింహారెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, ఆర్డీఓ వి శేఖర్ రెడ్డి,ఎమ్మార్వో వీరా బాయి,ఎంపీడీవో సందీప్ కుమార్,చౌటుప్పల్ నూతన మున్సిపల్ కమిషనర్ జి వెంకటరామిరెడ్డి,వివిధ మున్సిపాలిటీలలోని మున్సిపల్ కమిషనర్లు భాస్కర్ రెడ్డి, రాందుర్గా రెడ్డి, వెంకటేశ్వర నాయక్, అంజన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గం సేవా కార్యక్రమాలే లక్ష్యంగా కృషి చేయాలి.

## లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి.
## తొర్రూరు లయన్స్ నూతన కార్యవర్గ ప్రమాణ శ్రీకారం.

తొర్రూరు ప్రతినిధి, జూన్ 30(సాక్ష్యం న్యూస్):
నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన తొర్రూరు లైన్స్ క్లబ్ నూతన కార్యవర్గం సేవా కార్యక్రమాలే లక్ష్యంగా ముందుకు సాగాలని లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కుందూరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం లైన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో లయన్ నవీన్ కుమార్ అధ్యక్షతనలో 38వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్ రెడ్డి హాజరై లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారి సేవలు అమోఘమని, 320, మల్టిపుల్ లోనే తొర్రూర్ కి ఎంతో ప్రత్యేకమైన స్థానం ఉన్నదని పర్యావరణాన్ని పరిరక్షించుట క్యాన్సర్ నిర్మూలన, అంగర్ రిలీఫ్ సమాజం కొరకు ఉపయోగపడే సేవ కార్యక్రమాలు లయన్స్ ఇంటర్నేషనల్ ఆదేశాలు కనుగుణంగా సేవా కార్యక్రమాలు చేస్తుందని అన్నారు. నూతన కార్యవర్గాన్ని అభినందించారు. మొదటగా నూతన కార్యవర్గం అధ్యక్షులుగా లయన్ డాక్టర్ రామ నరసయ్య, ప్రధాన కార్యదర్శిగా లయన్ రవీందర్ రెడ్డి, కోశాధికారిగా లయన్ శ్రీనివాసు చేత రెండవ జిల్లా



ఉప గవర్నర్ లయన్ పుట్ట హరి కిషన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించి వారి బాధ్యతలను గుర్తు చేశారు. మొదటి ఉప జిల్లా గవర్నర్ లయన్ చంద్రశేఖర్ ఆర్య మాట్లాడుతూ లైన్స్ క్లబ్ అనేది ఇంటర్నేషనల్ స్థాయిలో అనేక క్లబ్బులను కలిగి ఉండి లయన్స్ యొక్క లక్ష్యం సమాజ సేవ అని నూతన కార్యవర్గాన్ని అభినందించి జిల్లాలోని మొదటి స్థాయిలో ఉండేటట్లు ఎక్కువ సేవా కార్యక్రమాలు చేయాలన్నారు. పూర్వ జిల్లా గవర్నర్ లయన్ లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ జిల్లాలోని తొర్రూర్ లయన్స్ కి ఎంతో పేరు ఉన్నదని, ఈ నూతన కార్యవర్గాన్ని అభినందించి సేవా కార్యక్రమాలు బాగా చేయాలని అధ్యక్షులు లయన్ రామ నర్సయ్య ను కోరారు. తొర్రూర్ చార్టర్ ప్రెసిడెంట్, పూర్వ జిల్లా గవర్నర్ లయన్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ నూతన కార్యవర్గంను అభినందించి అత్యధిక సభ్యత్వమును కలిగి సేవా కార్యక్రమాలలో ముందున్న లైన్స్ క్లబ్ ను అభినందించారు. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు లయన్ డాక్టర్ రామ నరసయ్య వారి యొక్క అంగీకార ప్రసంగంలో నన్ను అధ్యక్షునిగా నియమించినందుకు లైన్స్ క్లబ్ తొరూరు వారికి ఎంతో రుణపడి ఉంటానని నాపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా క్లబ్ యొక్క పేరు ప్రతిష్టలు కాపాడుతానన్నారు. ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షులు వెంటనే సేవా కార్యక్రమాల్లో భాగంగా బొడ్లాడ, ఖానాపురం గ్రామస్తులకు 100 గొడుగులు, అమ్మాపురం పేద వ్యక్తికి ఒక ఇస్త్రీ పెట్టెను అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్ పి డి జి సుధాకర్ రెడ్డి, లయన్ తుమ్మేటి వెంకటరెడ్డి, లయన్ శారద, లయన్ వెంకటరెడ్డి, లయన్ శ్రీదేవి లయన్ తమ్మెర విశ్వేశ్వరరావు, లయన్ యాదగిరి రెడ్డి, లయన్ వీరభద్రరావు, లయన్ కిరణ్ కుమార్, లయన్ రేగురి వెంకన్న లయన్ శివశంకర్ చార్టర్ మెంబర్లు క్లబ్బు సభ్యులు లయన్ లేడీలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ జిల్లా ప్రతినిధి( సాక్ష్యం న్యూస్ ), 30 జూన్:
సోమవారం ప్రజావాణి సమావేశ హాలులో




కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టి ప్రవేశపెట్టిన పథకాలపై లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహమూర్తి ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ . యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పి.ఎం.ఈ.జి.పి), పేదలకు జీవిత బీమా కల్పించేందుకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన (పి.ఎం.జే.జే.బీ.వై), ప్రమాద బీమా కల్పించేందుకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి.ఎం.ఎస్.బీ.వై) ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మూడు నెలలు 01.07.2025 నుండి 30.09.2025 వరకు ప్రతీ గ్రామ పంచాయతీ లో క్యాంప్ లు నిర్వహించవలసినది గా బ్యాంకులను ఆదేశించారు. దానికి అనుగుణంగా రోజు వారి క్యాంప్ లు నిర్వహించ వలసిన గ్రామ పంచతి షెడ్యూల్ లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీ నరసింహ మూర్తి తయారు చేసి జిల్లా కలెక్టర్ గారి ఆధ్వర్యంలో లో జిల్లా అధికారులకి అందచేయటం జరిగినది.అన్ని డిపార్ట్మెంట్స్ బ్యాంక్ లకు సహకరించి క్యాంప్ లు విజయవంతంచేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇందులో మహిళా సంఘ సభ్యులను, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీలను, ఎన్రోల్మెంట్ చేసే విధంగా మెప్మా, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సంక్షేమ శాఖ సమన్వయంతో వ్యవహరించాలని చెప్పారు. ఇదే కాకుండా వివిధ శాఖలలో పనిచేయుచున్న కిందిస్థాయి సిబ్బందిని కూడా ఈ పథకాల పూర్వపరాలు తెలియపరచాలన్నారు.

# ప్రజాసమస్యలను తప్పనిసరిగా పరిష్కరించాలి


మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ )30జూన్:
ప్రజా సమస్యలు తప్పనిసరిగా పరిష్కరించాలని, ప్రభుత్వ పథకాలు



పక్కగా అమలు చేయాలని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ నగేష్ , జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు లతో కలిసి కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా ప్రజల నుండి కలెక్టర్ వినతులను స్వీకరించారు స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖ వారికి అందజేస్తూ త్వరితగతిన ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి పరిష్కరించాలన్నారు ఈనాటి గ్రీవన్స్ కి 97 దరఖాస్తు లు రాగా.... భూ సమస్యలు.33, ఇందిరమ్మ ఇండ్ల కొరకు. 20, పింఛన్ కొరకు -05, ఇతర సమస్యలు 39 సమస్యలు ఉన్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు,అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించే విధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్, మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించిన శ్రీ గణేష్ ఫౌండేషన్

కంటోన్మెంట్ జూన్ 30 (సాక్ష్యం న్యూస్):
కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ తనయుడు ముకుల్ పుట్టిన రోజు సందర్భంగా న్యూ బోయిన్ పల్లి పెన్షన్ లైన్ లోని వాలీబాల్ గ్రౌండ్ లో శ్రీగణేష్ ఫౌండేషన్ తరపున ఉచిత మెగా హెల్త్ క్యాంపు ఏర్పాటు చేశారు. ముఖ్యంగా కంటి ఆపరేషన్ల కోసం లయన్స్ ఐ హాస్పిటల్ మారేడ్ పల్లి కి రెండు లక్షల రూపాయల విరాళం కూడా అందజేశామని ఎమ్మెల్యే తెలిపారు. లయన్స్ క్లబ్ మెడికవర్ హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంపు కు పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు వివిధ రకాల వైద్య పరీక్షలు, కంటి పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా



కాలనీవాసులు ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలుపుతూ ముకుల్ కు తమ ఆశీర్వాదం అందించారు. ప్రైవేట్ హాస్పిటల్స్ లో ఖరీదయిన వైద్యం చేయించుకోలేని వారి కోసం ఉచితంగా వైద్య సేవలు అందించడం కోసం ఈ హెల్త్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని, ముఖ్యంగా కంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి కళ్లద్దాలు, ఆపరేషన్లు కూడా ఉచితంగా చేయిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ఇందుకోసం లయన్స్ ఐ హాస్పిటల్ మారేడ్ పల్లికి రెండు లక్షల రూపాయల విరాళం కూడా అందజేసామని, హస్పిటల్ కు భవిష్యత్ లో కూడా అండగా ఉంటానని అన్ని రకాలుగా సహకరిస్తానని ఎమ్మెల్యే హామి ఇచ్చారు. తను ఎమ్మెల్యే అయిన తరువాత సేవా కార్యక్రమాలకు సమయం కేటాయించలేక పోతున్న కారణంగా ఇక నుంచి ఎస్జీఎఫ్ తరపున సేవా కార్యక్రమాల బాధ్యత తన కుమారుడు ముకుల్ తీసుకుంటున్నాడని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే కుమారుడు ముకుల్ కూడా తండ్రే తనకు ఆదర్శమని ఆయన మార్గంలో నడుస్తూ ప్రజాసేవ లో చేస్తానని, తన తండ్రి మీద చూపిన ఆదరాభిమానాలు తన మీద కూడా చూపాలని సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయడానికి సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా ముకుల్ కు పలువురు నాయకులు, హెల్త్ క్యాంపు కు వచ్చిన ప్రజలు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు.

## 28వ సారి ఏ నెగిటివ్ రక్తదానం చేసిన అమృత్ వర్మ

వరంగల్ జూన్ 30(సాక్ష్యం న్యూస్ ) : అరుదుగా దొరికే ఏ నెగిటివ్ రక్తం 28వసారి రక్తదానం చేసిన అమృత్ వర్మ ను పలువురు అభినందించారు. వరంగల్ జిల్లా తూర్పుకోటకు చెందిన బోలుగోడ్డు నిర్మలా – ప్రకాష్ దంపతుల



కుమారుడు " బోలుగోడ్డు అమృత్ వర్మ ". ఆజార హాస్పిటల్ హనుమకొండ లో చికిత్స పొందుతున్న ఆశ అనే పేషెంట్ కు అత్యవసరంగా అత్యంత అరుదుగా దొరికే ఏ నెగిటివ్ రక్తం అవసరం అనగానే వెంటనే స్పందించిన " బోలుగోడ్డు అమృత్ వర్మ ". మదర్ వాలంటరీ బ్లడ్ బ్యాంక్ వరంగల్ లో స్వచ్ఛందంగా 28వ సారి ఏ నెగిటివ్ రక్తదానం చేశారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసిన బోలుగోడ్డు అమృత్ వర్మ ను ఈసందర్భంగా బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు ( స్విమ్మర్ రాజు ), యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ టీం సభ్యులు, బోలుగోడ్డు సతీష్, బోలుగోడ్డు శ్రీనివాస్, బుద్దె జ్ఞానేశ్వర్ ప్రత్యేకంగా అభినందించారు.

## ఎయిమ్స్ ఎంట్రీ ర్యాంప్ ఎగ్జిట్‌గా మార్పు

### కేంద్రమంత్రి పెమ్మసాని వెల్లడి

గుంటూరు,జూన్ 30(సాక్ష్యం): ప్రజల వైద్య అవసరాల రీత్యా మంగళగిరి ఎయిమ్స్‌కి చేరుకోవడానికి మంగళగిరి ఎన్‌హెచ్–16 వద్ద ఉన్న ఎంట్రీ ర్యాంప్‌ను ఎగ్జిట్ ర్యాంప్‌గా మార్చేందుకు కేంద్ర రహదారుల శాఖ ఆమోదం తెలిపినట్లు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ఓ ప్రకటనలో వెల్లడించారు. మూడు కీలక ప్రదేశాల్లో మొత్తం 13 డైరెక్షనల్ బోర్డులను ఏర్పాటు చేయడానికి కూడా కేంద్రం అనుమతిచ్చిందని కేంద్రమంత్రి పెమ్మసాని తెలిపారు. రోగులు, సందర్శకుల ట్రాఫిక్ నియంత్రణకు ఇది ఎంతో తోడ్పడ నున్నట్లు పేర్కొన్నారు. దీని ఫలితంగా ఎయిమ్స్‌కు చేరుకోవాల్సిన దూరం. 4.66 కి.మీ నుంచి 1.26కి.మీకు తగ్గుతుందన్నారు. అత్యవసర వైద్యం, రోగుల రవాణా, వైద్య సిబ్బంది రాకపోకలకు కూడా ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. ఎన్‌హెచ్–16పై ఈ అభివృద్ధి చర్యలతో ప్రజలకు ప్రాధాన్యతనిచ్చే కేంద్ర ప్రభుత్వ నిబద్ధత మరోసారి స్పష్టమైందన్న పెమ్మసాని.. వేగవంతమైన ఆరోగ్య సేవలు అందించేందుకు ఇది ఒక గొప్ప ముందడుగని అన్నారు. అనుమతులు మంజూరు చేసిన కేంద్ర రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీకి కృతజ్ఞతలు తెలిపారు.

## కారులో ఇద్దరు యువకుల మృతదేహాలు

### మద్యం మత్తులో ఊపిరాడక చనిపోయారని అనుమానం

తిరుపతి,జూన్ 30(సాక్ష్యం): తిరుపతిలో కారులో ఇద్దరు యువకుల మృతదేహాలు కలకలం రేపుతున్నాయి. తిరుచానూరు రంగనాథం వీధిలో ఓ కారులో ఇద్దరు యువకుల డెడ్ బాడీలు లభ్యమయ్యాయి. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం మత్తులో కారులోనే నిద్రపోయిన ఇద్దరు యువకులు అందులోనే చనిపోయినట్లు తెలుస్తోంది. కారులో పెట్రోల్ లేకపోవడంతో పాటు ఇంజన్ ఆగిపోయిన కారణంగా ఊపరి ఆడకపోవడంతో ఆ ఇద్దరు చనిపోయినట్లు పోలీసులు భావిస్తున్నారు. మృతులు బుచ్చినాయుడు కండ్రిగ, గోవిందప్ప కండ్రిగ గ్రామనికి చెందిన తిరుణం దిలీప్, పిళ్ళారి వినాయకగా గుర్తించారు. తిరుచానూరులో కార్ స్టార్ట్ చేసి అందులో కూర్చొని మద్యం సేవించారు యువకులు. అతిగా మద్యం తాగడంతో ఇద్దరు యువకులు మత్తులోకి వెళ్లిపోయారు. వీరు మద్యం సేవించే సమయంలో కారును ఆన్‌లోనే ఉంచారు. దీంతో చాలా సేపు కార్‌ను ఆన్‌లోనే ఉంచడంతో అందులోని పెట్రోల్ అయిపోవడంతో కార్ ఇంజన్ ఆగిపోయింది. అయితే మత్తులో ఉ ండటంతో ఆ ఇద్దరికీ ఇవేమీ కూడా తెలియని పరిస్థితి. కారు డోర్లు లాక్ అయి ఉండటంతో ఊపిరి ఆడక ఇద్దరు యువకులు మృతి చెందినట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఇద్దరి మృతిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అలాగే వీరి మృతిపై కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. ఈ ఘటనపై తిరుచానూరు ఎస్సై సాయినాథ్ చౌదరి దర్యాప్తు చేపట్టారు.

## ఎపి బిజెపి అధ్యక్షుడిగా మాధవ్

విజయవాడ,జూన్26(సాక్ష్యం): ఏపీ భాజపా అధ్యక్షుడి ఎంపిక కొలిక్కి వచ్చింది. అధ్యక్ష పదవికి మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ పేరును ఆ పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఆయన.. గతంలో శాసన మండలిలో భాజపా ఫ్లోర్ లీడర్‌గా పనిచేశారు. ఆర్‌ఎస్‌ఎస్, బీజేవైఎంలో బాధ్యతలు నిర్వర్తించారు. మాధవ్.. భాజపా సీనియర్ నేత, దివంగత చలపతిరావు కుమారుడు. ఆయన తండ్రి రెండుసార్లు ఎమ్మెల్సీగా పనిచేశారు. అధ్యక్ష పదవికి మధ్యాహ్నం 2 గంటల తర్వాత మాధవ్ నామినేషన్ దాఖలు చేసారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం అధ్యక్ష ఎన్నిక నిర్వహించనున్నారు. కర్ణాటక ఎంపీ మోహన్ ఎన్నికల పరిశీలకుడిగా వ్యవహరించనున్నారు. దీంతో ఆయన ఎన్నికను ఏకగ్రీవంగా ప్రకటించనున్నారు. పార్టీలో సుదీర్ఘకాలం ఉన్న కారణంగా ఆయనకు అవకాశం దక్కింది.

# సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యం

### సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి

హనుమకొండ, జూన్ 30 (సాక్ష్యం న్యూస్) : దేశంలో పాలకవర్గాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజాస్వామిక ఉద్యమాలను తీవ్రతరం చేస్తూ సోషలిస్టు వ్యవస్థ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమని, పేదలు వేసుకున్న గుడిసెలకు ఇంటి పట్టాలివ్వాలి సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి అన్నారు. సోమవారం బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సిపిఐ హనుమకొండ ఉత్తర మండల 2వ మహాసభ మండల సహాయ కార్యదర్శి గుంటి రాజేందర్ అధ్యక్షతన మహాసభ జరగగా సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి కర్రే బిక్షపతి హాజరై మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం విభజన రాజకీయాలు చేస్తూ దేశాన్ని విడగొట్టే ప్రయత్నం చేస్తున్నదని, ప్రజా వ్యతిరేక చట్టాలు, కార్మిక వ్యతిరేక చట్టాలు, ముస్లిం మైనార్టీ వ్యతిరేక చట్టాలను తీసుకొస్తూ ముస్లింల పైన, రైతుల పైన, దళితులపైన దాడులు కొనసాగిస్తూ ఇప్పుడు కగార్ పేరుతో నక్సల్స్ లను ఎన్కౌంటర్ పేరిట మారణహెూమం సృష్టిస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిణామాలను ప్రజాస్వామిక వాదులు తిప్పికొట్టాలన్నారు. 16 లక్షల కోట్ల రూపాయల్ని పెట్టుబడిదారీ వర్గాలకి



రుణాలు మాఫీ చేసి మేము పెట్టుబడిదారీ వర్గం తరపున అని చెప్పిన మోడీ ప్రభుత్వాన్ని 99 శాతంగా ఉన్న కార్మిక వర్గం ఒక్క శాతంగా ఉండే అటువంటి పెట్టుబడిదారి వర్గాన్ని కూలదోసి శ్రామిక శ్రేయా రాజ్యం అయినటువంటి సోషలిస్టు వ్యవస్థ నిర్మాణానికి వర్గ పోరాటాలని తీవ్రతరం చేస్తామని, పేద ప్రజల అండ ఎర్రజెండా అని అన్నారు. ఇండ్ల స్థలాల కోసం, పక్కా ఇండ్ల నిర్మాణం కోసం ఏండ్ల తరబడి పేదలు పోరాడుతూనే ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించేందుకు స్థలం లేక, పక్కా ఇల్లు లేక, దుర్భర జీవితం గడుపుతున్నారని అన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేని పరిస్థితి దాపురించిందని అన్నారు. పేదల కోసం పోరాటం చేసేది ఒక కమ్యూనిస్టులు మాత్రమేనని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు ఇండ్ల స్థలంతో పాటు పక్కా ఇల్లు నిర్మిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, కానీ ఇంకా రాష్ట్ర ప్రభుత్వం దీనిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేస్తున్నదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసి పేద ప్రజలను ఆదుకోవాలని కోరారు. పేదలకు, ప్రభుత్వ భూములలో గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారికి ఇంటి పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదే విధంగా హనుమకొండ మండలంలో నెలకొని ఉన్న సమస్యల పరిష్కారం కోసం రానున్న రోజుల్లో ఉ ద్యమాలు ఉధృతం చేస్తామని అన్నారు. ఈ మహాసభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శులు తోట భిక్షపతి, మద్దెల ఎల్లేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ ఎ స్టాలిన్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎదునూరి వెంకట్రాజం, నాయకులు దామెర సుదర్శన్, అలువాల రాజు, రాముగోపాల్ చారి, జూకంటి పద్మ, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు. హనుమకొండ ఉత్తర మండల సమితి కమిటి 25 మంది సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. హనుమకొండ ఉత్తర మండల సమితి కార్యదర్శిగా ఎన్ ఎ స్టాలిన్, సహాయ కార్యదర్శులుగా గుంటి రాజేందర్, దామెర సుదర్శన్, కోశాధికారిగా అలువాల రాజు లతో పాటు 25 మంది కౌన్సిల్ సభ్యులతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

# కలవరపెడుతున్న వర్షాభావ పరిస్థితులు

న్యూఢిల్లీ,జూన్30(సాక్ష్యం): వర్షాభావ పరిస్థితులు పదేళ్లకోసారి తప్పవని నిపుణులు అంటున్నారు. నైరుతి ప్రవేశించినా నేటికీ వర్షం జాడలేదు. అడపాదడపా అక్కడక్కడా పడుతున్న వర్షం లెక్కల్లోకి రాదు. వర్షాలు ముఖం చాటేస్తే జలాశయాలు వట్టిపోతాయి. లక్షలాది మంది రైతులు వర్షాలు కురిసి కాలం కలసివచ్చినా నష్టపోతున్నారు. వర్షాలు పడని సంవత్సరంలో పంటలు ఎండిపోయి నష్టపోతున్నారు. కాలం అయినా గాని, కరువు అయినా గాని రైతుకు మిగిలేది అప్పులే. నిపుణుల సలహాతో వ్యవసాయరంగాన్ని పారిశ్రామిక రంగంగా అభివృద్ధి చేయగలిగితే దేశం ఆర్థికంగా బలోపేతం కాగలదు. గతంలో లాగా వాగులు వంకలు పొంగే పరిస్థితి లేదు. వర్షాల తీరు ఇలాగే ఉంటే నీటి కష్టాలు తప్పేలా లేవు. ఇలాంటి సందర్భాల్లోనే ప్రత్యామ్నాయాలు ఆలోచన చేయాలి. పాలకులకు దూరదృష్టి అవసరం. నదీజలాలలను ఏటా వృధాగా సముద్రంలోకి వదలాల్సిన దుస్థితి నుంచి బయటపడాలి. వాటిని సద్వినియోగం చేసుకునే ప్రయత్నం చేయాలి. నదీ జలాలలను దేశం మొత్తానికి అందేలా...ప్రణాళికలు రూపొందించాలి. నదుల అనుసంధానంపై చర్చించాలి. దీనిపై సమగ్ర నివేదికలు రూపొందించాలి. నిపుణలను నియమించి గంగా,యమున,బ్రహ్మపుత్ర నదులను అనుసంధా నించే ప్రక్రియ చేపట్టాలి. ఈ దశలో నీటి సంరక్షణతో పాటు, రైతు సంక్షేమానికి చర్యలు తీసుకునే ప్రణాళికలు ముందుకు సాగాలి. మోడీ తొలినాళ్లలో నదుల అనుసంధానం గురించి మాట్లాడారు. కానీ ఇప్పుడా మాట ఎత్తడం లేదు. ఇకపోతే వర్షాల ద్వారా మనం పాఠాలు నేర్చుకోవాలి. వరదలను నివారించి, నీటిని నిల్వ చేసుకునే పద్దతలను అవలంబించాలి. దేశవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు వాగులు వంకలు



పొంగుతున్న సమయంలో వాటిని జలాశయాల్లోకి మళ్లించేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఉన్నకొద్దిపాటు ప్రాజెక్టుల నుంచి నీరు విడుదల చేయడంతో మళ్లీ సముద్రంలోకి నీరు చేరుతోంది. ముందస్తు ప్రణాళికలు లేకపోవడంతో దేశంలో నీటి యాజమాన్యం సరిగా లేదని ఏటా కురుస్తున్న వర్షాలు స్పష్టం చేస్తున్నాయి. దీనికితోడు అనేక జలాశయాల్లో పూడిక పేరుకుని పోతోంది. ఏటేటా వర్షాలతో ఒండ్రు చేరుతోందని నిపుణులు చెబుతున్నారు. గతంలో వరదలకు ఉ త్తరాది, దక్షిణాది అన్న తేడా లేకుండా అనేక నదులు ఉప్పొంగాయి. చివరకు మళ్లీ నీరు సముద్రానికి చేరింది. ఈ దుస్థితి పోవాలంటే నీటి యాజమాన్యం అవసరం. ఇప్పటికైనా పాలకులు జాతీయ జలవిధానం రూపొందించాల్సి ఉంది. అలాగే వ్యవసాయం పై కూడా జీతాయ విధానంతో ముందుకు సాగాలి. వ్యవసాయాన్ని లాభసాటి చేసేలా, దిగుబడులు పెంచుకునేలా రైతులను ప్రోత్సహించేలా చూసుకోవాలి. వివిధ రాష్ట్రాల్లో చెరువులను కబ్జాకోరులు మింగిన పాపానికి ఏటా కురుస్తున్న వర్షాలకు నగరాలు, పట్టణాలు, గ్రామాలు నీట మునిగిపోతున్నాయి. ఇదంతా పాలకుల పాపం కాక మరోటి కాదు. ఈ క్రమంలో గొలుసుకట్టు చెరువులను రక్షించుకోవాలి. పెరుగుతున్న జనాభాను దృష్టిలో పెట్టుకుని కనీసం ఇప్పటి నుంచయినా నీటి అవసరాలను గుర్తించి పొదుపు చేయడం అలవాటు చేసుకోవాలి. వర్షపునీటిని ఒడిసి పట్టుకుని ముందుకు సాగేలా ప్రణాళికలు చేసుకోవాలి. ఇది రాష్ట్రానికి, దేశానికి కూడా వర్తించేలా ఉండాలి. దేశ జనాభా పెరుగుతున్న క్రమంలో మన వ్యవసాయాన్ని బలోపేతం చేసుకునే దిశగా ఆలోచనలు చేయాలి. వ్యవసాయ ఉత్పత్తులను పెంచి విదేశాలకు ఎగుమతి చేసే విధంగా సన్నద్ధం కావాలి. ఆర్థికమాంద్యం ముంచుకొస్తున్న వేళ కేంద్రం ఇప్పటి నుంచే చర్యలు తీసుకుంటే ఓ పదేళ్లకు కాని ఆచారణలోకి రాదు. వ్యవసాయరంగం పురోగమిస్తే, ధాన్యం దిగుబడులు తగ్గితే తప్ప భారత ఆర్థికరంగం పురోగ మించదు. ఇప్పటికే వరిధాన్యం ఇబ్బడి ముబ్బడిగా పండించడం వల్ల గోదాముల్లో మగ్గి పోతోంది. వాటిని వాడుకునే విధంగా కార్యక్రమాలు అమలు చేసుకోవాలి. అదేపని గా వరి పండించకుండా ఇతర పంటలపైనా ప్రోత్సాహం కల్పించాలి. వంటనూనెల కోసం విదేశాలపై ఆధారపడకుండా దేశీయంగా నూనెగింజల ఉత్పత్తులను పెంచుకోవాల్సి ఉంది. ప్రధానంగా అనేకరకాల పప్పు ధాన్యాలు, వంట నూనెల దిగుమతులను పూర్తిగా నిషేధించుకుని, దేశీయంగా పండించుకునేలా వ్యవసాయాన్ని ప్రోత్సహిం చాలి. కనీసం ఓ పదేళ్ల పాటు వ్యవసాయరంగ ఉత్పత్తులపై దృష్టి సారిస్తే భారతదేశం ఆర్థకంగా మళ్లీ పుంజుకోగలదు. ఆధునిక వ్యవసాయం దిశగా పురోగమించాలి. రోజురోజుకూ నిరుద్యోగం పెరిగడంతో.. ప్రజలు ఉపాధి కోసం ఎదురు చూస్తున్నారు. వారిని వ్యవసాయం వైపు మళ్లించేలా పథకాలు చేపట్టాలి. తక్షణ ఉపాధికి ఇదొక్కటే ప్రత్యామ్నాయం కాగలదు. దీంతో ఆహార ఉత్పత్తులు కూడా పెరగ గలవు. కరువులు వచ్చినా, అధికంగా వర్షాలు కురిసినా రైతుల దుర్భర పరిస్థితులలో ఎలాంటి మార్పు కనిపించడం లేదు. మరోవైపు ప్రతి సంవత్సరం వేలాది మంది రైతులు పట్టణాలకు వలస వెళ్ళి దినసరి కూలీలుగా మారు తున్నారు. చిన్నాచితక వ్యాపారాలతో తోపుడు బళ్లు నడుపుతున్నారు. వ్యవసాయ భూమి లేని కూలీలు కౌలుకు తీసుకొని నష్టాలపాలయి బ్రతుకునీడ్చ లేక,అవమానం భరించలేక, చివరికి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు అనేకమంది మళ్లీ వ్యవసాయం వైపు మళ్లుతున్నారు. వారి శక్తి సామర్థ్యాలను ఉ పయోగించుకునేలా చేయాలి. ఈ క్రమంలో విదేశాలకు భారీగా ఎగుమతి చేసేలా పంటలు పండించగలగాలి. దీంతో మనకు విదేశీమారకం కూడా ఆదా కాగలదు. అలా పంటలు పండించే సత్తా మన రైతాంగానికి ఉందని గుర్తుంచుకోవాలి. మన రైతులనే ప్రోత్సహించి మన పంటలనే కాపాడుకునేలా రైతాంగ విధానాలు వస్తే తప్ప వారు బతికి బట్ట కట్టేలా లేరు. రైతుల సమస్యలను పట్టించుకునే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కీలక నిర్ణయాలు తీసుకోవాలి. ఏటా ఒక విధానంగా గాకుండా, రుణ మాఫీలు అవసరం లేని విధంగా రైతులు స్వయం సమృద్ధిగా ఎదిగేలా చేయాలి. రైతుల సమస్యలు రాజకీయ పక్షాలకు ప్రచార కార్యక్రమంగానే మిగిలిపోయాయి. పాలకపక్షం అయినా, ప్రతిపక్షం అయినా రైతుల సమస్యలను పరిష్కరిం చడానికి చిత్తశుద్ధితో ఆలోచించడం లేదు.

# విధేయతకే బీజేపీ పెద్దపీట

### తెలుగు రాష్ట్రాల్లో అధ్యక్షుల ఎన్నికలో ఇదే సూత్రం
### తండ్రి తరవాత పార్టీ బాధ్యతలు చేపట్టబోతున్న మాధవ్

అమరావతి,జూన్ 30(సాక్ష్యం): ఆంధ్రప్రదేశ్ బీజేపీకి కొత్త అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ బాధ్యతలు చేపట్టనున్నారు. దీంతో, పార్టీ విధేయులకు బీజేపీ పెద్దపీట వేస్తోందని మరోసారి రుజువైంది.. దశాబ్దాలు తరబడి పార్టీని నమ్ముకున్న వారికే పదవులు కట్టబెట్టుతోంది. అందులో భాగంగా తెలుగు రాష్ట్రాల అధ్యక్షులను ఎంపిక చేసింది. రాష్ట్ర నేతలు ఒకటి తలిస్తే.. హైకమాండ్ మరొకటి చేస్తోంది. ఇటు ఆంధ్రప్రదేశ్, అటు తెలంగాణ అధ్యక్షుల ఎంపికలో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. సీనియర్లు, ఆశావహులకు షాకిస్తూ.. కొత్త అధ్యక్షులను ఎంపిక చేసింది. ఇక్కడ మాధవ్, తెలంగాణలో రాంచంద్రరావులు ఇద్దరూ ఆదినుంచి పార్టీని అంటిపెట్టుకుని ఉన్నారు. వివిధ హోదాల్లో పార్టీకి సేవలు అందించారు. మాజీ ఎమ్మెల్సీ మాధవ్ తండ్రి చలపతిరావు కూడా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షుడిగా పని చేశారు. ఇప్పుడు మాధవ్ అధ్యక్ష బాధ్యతలు చేపడితే.. తండ్రీ కొడుకులిద్దరూ రాష్ట్ర అధ్యక్షులుగా పని చేసినట్లవుతుంది. తెలుగు రాష్ట్రాల్లో ఇదో రికార్డు. మాధవ్ తండ్రి చలపతిరావు.. కాషాయ పార్టీకి తొలితరం నాయకుల్లో ఒకరు. ఆయన ఎమ్మెల్సీగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు తొలి బీజేపీ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం ఉన్న బీజేపీ సీనియర్ నేతలకు చలపతిరావు గురువులాంటి వారు. పీవీఎన్ మాధవ్ పూర్తి పేరు పోకల వంశీ నాగేంద్ర మాధవ్. 1973 ఆగష్టు 10వ తేదీన.. విశాఖ జిల్లా మద్దిలపాలెంలో జన్మించారు. మాధవ్ ఉ న్నత విద్యావంతుడు.



కాస్ట్ అకౌంటెంట్ కోర్సు చేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయలో చదివారు. ఆయన రాజకీయ ప్రయాణం అఖిల భారత్ విద్యార్థి పరిషత్‌తో ప్రారంభమైంది. చిన్నప్పటి నుంచి రాష్ట్ర స్వయం సేవక్ సంఘ్‌లో చురుకుగా వ్యవహరించారు. విద్యార్థి నాయకుడుగా కెరీర్ ప్రారంభించిన మాధవ్.. యువ మోర్చాలో విద్యార్థి, సామాజిక అంశాలపై పోరాటం సాగించారు. ఆయన కుటుంబానికి రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్‌తో పాటు బీజేపీతో విడదీయరాని అనుబంధం ఉంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన పీవీఎన్ మాధవ్.. 2009లో తొలిసారి విశాఖ ఉ త్తర నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఓటమి పాలయ్యారు. 2017లో టీడీపీ–బీజేపీ–జనసేన బలపరచడంతో? ఉ త్తరాంధ్ర జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో దిగారు. ఆ ఎన్నికల్లో విజయం సాధించడంతో? శాసనమండలిలో తొలిసారి అడుగుపెట్టారు. ద్వితీయ ప్రాధాన్యత ఓటులో మాధవ్ గెలుపు సాధ్యం అయింది. బీజేపీ ఎ÷–లోర్ లీడర్‌గానూ పని చేశారు. ఆరేళ్లపాటు ఎమ్మెల్సీగా పనిచేసిన మాధవ్.. పార్టీకి నమ్మకస్తుడు. మాధవ్ పేరు అధ్యక్ష పీఠం కోసం గతంలో పరిశీలించినప్పటికీ సాధ్యం కాలేదు. ఈ సారి ఉత్తరాంధ్రకు ప్రాధాన్యత, బీసీ ఫ్యాక్టర్ వంటివి కలిసి వచ్చాయి.

## జిల్లాస్థాయి పీజీఆర్‌ఎస్‌కు 134 అర్జీలు

### గడువులోగా సమస్యలకు పరిష్కారం చూపాలి
### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ

విజయవాడ,జూన్ 30(సాక్ష్యం): జిల్లాస్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి 134 అర్జీలు వచ్చాయని.. వీటిని క్షుణ్ణంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఇలక్కియ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. పోలీసు శాఖకు సంబంధించి 36, రెవెన్యూ శాఖకు సంబంధించి 35, విద్యా శాఖకు 12, మునిసిపల్, పట్టణాభివృద్ధి 11, ఏపీసీపీడీసీఎల్‌కు 5, పంచాయతీరాజ్‌కు 4, మార్కెటింగ్‌కు 3, ఆరోగ్య శాఖకు 3, గ్రామీణ నీటి సరఫరాకు మూడు అర్జీలు వచ్చాయి. సర్వే, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఐఎస్, విభిన్న ప్రతిభావంతులు శాఖ, ఆర్‌ఐవో, పౌరసరఫరాల విభాగాలకు రెండు చొప్పున అర్జీలు వచ్చాయి. ఉద్యాన శాఖ, ప్రభుత్వ పాలిటెక్నిక్, వ్యవసాయం, డీఆర్‌డీఏ, డ్వామా, బీసీ కార్పొరేషన్, ఇరిగేషన్, గ్రామ వార్డు సచివాలయాలు, దేవాదాయ, మైన్స్ అండ్ జియాలజీ, కాలుష్య నియంత్రణ మండలి, నీటి వనరులు విభాగాలకు ఒక్కో అర్జీ వచ్చాయి. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలన్నారు. రీ ఓపెన్ కాకుండా ప్రజా సమస్యల దరఖాస్తులను పరిష్కరించాలని.. ఇందుకు క్షేత్రస్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.పోసిబాబు, జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పాశమైలారం ఘటనపై జగన్ దిగ్భ్రాంతి

అమరావతి,జూన్ 30(సాక్ష్యం): సంగారెడ్డి జిల్లా పాశమైలారం రియాక్టర్ పేలుడు ఘటనలో పలువురు మృతి చెందడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటన జరగటం అత్యంత బాధాకరమన్నారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలన్న వైఎస్ జగన్.. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పటాన్‌చెరు పారిశ్రామికవాడ పాశమైలారంలో సోమవారం ఉదయం ఘోర ప్రమాదం సంభవించింది. సిగాచి కెమికల్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలింది. పేలుడు ధాటికి కంపెనీకి సంబంధించిన అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్, మ్యాన్‌ఫ్యాక్చరింగ్ యూనిట్ సహా చాలా భాగం దెబ్బతింది.

# బదిలీల పేరుతో ఉద్యోగులకు వేధింపులు

## బదిలీలను ఆదాయంగా మార్చుకున్న ఎమ్మెల్యేలు

**వైఎస్సార్సీపీ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ నేత చంద్రశేఖర్‌రెడ్డి**

అమరావతి,జూన్ 30(సాక్ష్యం): బదిలీల పేరుతో కూటమి సర్కార్ ఉద్యోగులపై వేధింపులకు పాల్పడుతోందని వైఎస్సార్సీపీ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగుల బదిలీలను సైతం కూటమి ఎమ్మెల్యేలు తమ అక్రమార్జనకు ఆదాయ వనరుగా మార్చుకుంటున్న దారుణమైన పరిస్థితి ఏపీలో నెలకొందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే తొలిసారిగా గ్రామస్థాయికి పాలనను అందించేందుకు వైఎస్ జగన్ హయాంలో తీసుకువచ్చిన గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను సర్వ నాశనం చేస్తూ, అందులోని సిబ్బంది సంఖ్యను కుట్రపూరితంగా తగ్గించివేస్తున్నారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వంలో నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యోగుల బదిలీలు జరుగుతున్నాయి. ఎవరు డబ్బులిస్తే వారికి ఎక్కడికి కావాలంటే అక్కడికి వేగంగా బదిలీలు జరిగిపోతున్నాయి. అనధికారికంగా బదిలీలకు ఎమ్మెల్యేల సిఫార్సు లేఖలను తప్పనిసరి చేస్తూ రాజకీయ జోక్యాన్ని పెంచుకుంటూ పోతున్నారు. దాదాపు 95 శాతం బదిలీలు ఎమ్మెల్యేల సిఫార్సు లేఖల ద్వారానే జరుగుతున్నాయి. గ్రామ వార్డు సచివాలయాల్లో పనిచేస్తున్న దాదాపు 1.40 లక్షల మంది ఉద్యోగుల బదిలీల కోసం జీవోఎంఎస్ నెంబర్ 5 ని విడుదల చేశారు. వైయస్సార్సీపీ హయాంలో చివరి ఏడాది నిబంధనల మేరకు ఉద్యోగుల బదిలీలు జరిగితే, కూటమి ప్రభుత్వం వచ్చాక నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ బదిలీల పేరుతో ఉద్యోగులను వేధిస్తున్నారు.వైఎస్ జగన్ తీసుకొచ్చిన గ్రామ సచివాలయాల వ్యవస్థకు మంచి పేరు రావడంతో దాన్ని ఎలాగైనా నిర్వీర్యం చేయాలనే కుట్రతో కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. ఇప్పటికే సచివాలయాల్లో రేషనలైజేషన్ పేరుతో ఉద్యోగుల సంఖ్యను తగ్గించిన ప్రభుత్వం, కొత్తగా నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగులకు అన్యాయం చేసింది. ఇప్పుడు సచివాలయాల్లో బదిలీల పేరుతో ఉద్యోగులను వేరే మండలాలకు బలవంతంగా పంపించి వేధిస్తున్నారు. గ్రామ సచివాలయాల్లో పనిచేసే ఉద్యోగులకు ఒక రూల్, పట్టణాల్లో వార్డు సచివాలయాల్లో పనిచేసేవారికి వేరే రూల్ వర్తింపజేస్తున్నారు. బదిలీల పేరుతో చిన్నస్థాయి ఉద్యోగులను డబ్బుల కోసం ఒత్తిడికి గురిచేస్తున్నారు. ప్రభుత్వమే ఉద్యోగుల చేత తప్పులు చేయించే కార్యక్రమానిక ఉసిగొల్పుతున్నట్టుంది. భర్త చనిపోయి వితంతువులుగా ఉన్న ఉద్యోగులకు, కేన్సర్ వంటి వ్యాధులతో ఇబ్బంది పడేవారికి, స్పౌస్ కేస్‌ల్లో కోరుకున్న ప్రాంతాలకు బదిలీ అయ్యే అవకాశం ఉన్నా, వారి అభ్యర్థనలను పట్టించుకోవడం లేదు. గ్రామ సచివాలయాల బదిలీలకు జూన్ 30తో గడువు ముగిసిపోయింది. నిబంధనల ప్రకారమే ఉద్యోగుల బదిలీలు పూర్తి చేయాలని వైయస్సార్సీపీ ఎంప÷-లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ తరఫున ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. నంద్యాల జిల్లాలో 12 రోజుల కిందట డెలివరీ అయిన ఒక బాలింతరాలు, ఒక మహిళా ఉద్యోగిని కౌన్సిలింగ్ పేరుతో ఉద్యోగులు ఉదయం నుంచి రాత్రి వరకూ కుర్చోబెట్టి వేధించడంతో ఆమె అస్వస్థతకు గురై ఇంటికెళుతూ మార్గమధ్యలో చనిపోయింది. ఆమె కుటుంబానికి ఎవరు న్యాయం చేస్తారు? నిబంధనల ప్రకారమే ఆఫీసు వేళల్లోనే ఉద్యోగుల బదిలీలు పూర్తి చేయాలి. రాత్రింబవళ్లు తిప్పించుకుని వేధించడం ఆపాలని అన్నారు.

## కంటతడి పెట్టించిన బాలుడి వినతి

### అధికారుల తీరుతో ఉపాధి కోల్పోయిన తల్లి కలెక్టర్‌ను ఆశ్రయించి వినతిపత్రం సమర్పణ

గుంటూరు,జూన్ 30(సాక్ష్యం): తల్లి పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగినా పట్టించుకోకపోవడంతో అందరం చనిపోదామని అమ్మ అంటోందని అందుకే కలెక్టరేట్‌కు వచ్చానని ఎనిమిదేళ్ల బాలుడు.. చెప్పిన తీరు కంట తడిపెట్టించేలా ఉంది. తన కుటుంబానికి జీవనాధారమైన టిఫిన్ బండిని పెట్టుకునేందుకు అనుమతించాలని గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మికి వినతిపత్రం అందించాడు. తన సమస్యను అధికారులకు విన్నవించుకున్నాడు. గుంటూరు నగరంలోని వెంకట్రావు పేటకు చెందిన అలవాల రాధిక కుమారుడు యశ్వంత్. స్థానిక ప్రభుత్వాసుపత్రి గేటు వద్ద గతంలో టిఫిన్ బండి నడుపుతూ రాధిక కుటుంబం జీవనం సాగించేది. రోడ్డు విస్తరణ పనుల వల్ల ఇటీవల ఆ బండిని తొలగించారు. దీంతో జీవనోపాధి కోల్పోయామని ఆస్పత్రి బయట పరిసరాల్లో ఎక్కడైనా టిఫిన్ బండి పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని రాధిక పలుమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయిందని యశ్వంత్ తెలిపాడు. తమ టిఫిన్ బండిని కాలువలో పడేశారని, జీవనానికి ఇబ్బందిగా ఉందని, బండి పెట్టుకోవడానికి అనుమతివ్వాలని కోరినా ఎవ్వరూ పట్టించుకోకపోవడంతో అమ్మ చనిపోదామని అంటోందని ఆవేదన వ్యక్తం చేశాడు. తనకు గుండె సంబంధిత సమస్య ఉందని, టిఫిన్ బండి పెట్టుకునేందుకు అనుమతివ్వాలని కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశాడు. జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి వినతి పత్రాన్ని తీసుకొని నగరపాలక సంస్థ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. యశ్వంత్ కుటుంబానికి జీవనోపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

## జెసి ప్రభాకర్ రెడ్డి గుండా రాజకీయం

అనంతపురం,జూన్ 30(సాక్ష్యం): తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డిపై జిల్లా ఎస్పీకి వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. కోర్టు అనుమతి ఇచ్చినా తాడిపత్రి లోకి రానీయడం లేదంటూ మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తాను తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చిందని.. తగిన భద్రత కల్పించాలని రెండు మాసాల కిందటే హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలను రపా.. రపా.. నరుకుతానంటూ జేసీ బెదిరిస్తున్నారని... తనకు మద్దతుగా నిలిచిన వారిపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.ఈ మేరకు సోమవారం వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేతిరెడ్డి పెద్దారెడ్డి, విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్.. ఎస్పీ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా జేసీపై ఎస్పీ జగదీష్‌కు వైసీపీ నేతలు ఫిర్యాదు చేశారు. హింసకు పాల్పడుతున్న టీడీపీ నేతలపై పోలీసులు కేసు నమోదు చేయలేదన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి ముండమోపి రాజకీయాలు చేస్తున్నారంటూ విరుచుకుపడ్డారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు తాడిపత్రిలో ప్రశాంత వాతావరణం ఉండేదన్నారు. ఆప÷-టాల్ మున్సిపల్ ఛైర్మన్ జేసీ చెబితే పోలీసులు నడుచుకోవటం హాస్యాస్పదమన్నారు. తనపై చేస్తున్న ఆరోపణలపై జేసీ ప్రభాకర్ రెడ్డితో బహిరంగ చర్చకు సిద్ధమని మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి సవాల్ విసిరారు. తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డిపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు దుర్మార్గమని వైసీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా పోలీసులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్టో కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

# క్వాంటమ్ కంప్యూటింగ్‌ను అందిపుచ్చుకోవాలి

- అమెరికా సిలికాన్ వ్యాలీ లాగే మన క్వాంటమ్ వ్యాలీ
- ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలి
- వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే ప్రభుత్వ సర్వీసులు సేవలు
- గ్రీన్ ఎనర్జీలో ఏపీ చాలా బలంగా ఉంది
- ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా హైదరాబాద్
- ఎపి సిఎం చంద్రబాబు నాయుడు



విజయవాడ,జూన్26(సాక్ష్యం): క్వాంటమ్ కంప్యూటింగ్‌ను మనం అందిపుచ్చుకోవాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించారు. 1990లలో ఇంటర్నెట్ వల్ల ప్రపంచం ఓ గ్లోబల్ విలేజ్‌గా మారిందని ఉద్ఘాటించారు. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టమ్ క్రియేట్ చేయాలని సూచించారు. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారిందని వెల్లడించారు. క్వాంటమ్ వ్యాలీపై విజయవాడలోని ఓ హోటల్‌లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నేషనల్ వర్క్‌షాప్ నిర్వహించారు. దీనికి ఐటీ, ఫార్మా, వాణిజ్య, నిర్మాణ రంగాలకు చెందిన దిగ్గజ కంపెనీల ప్రతినిధులు, కేంద్ర ప్రభుత్వంలోని ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడారు. 1995 టెక్నాలజీ రివెల్యూషన్‌ను ఇండియా పొందింది.. దానిలో తన పాత్ర కూడా ఉందని గుర్తుచేసుకున్నారు సీఎం చంద్రబాబు.ఏపీకి ఎన్నో అడ్వాంటేజీలు ఉన్నాయని.. శ్రీహరికోట రాకెట్ లాంచింగ్ ఇక్కడే ఉందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఏరోస్పేస్ రంగంలో ప్రైవేట్ పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని అన్నారు. ఏపీ గ్రీన్ ఎనర్జీలో చాలా బలంగా ఉందని చెప్పారు. 1989లో కుప్పం నుంచి పోటీచేస్తూ ఒక పబ్లిక్ మీటింగ్‌లో తాను ఎలక్ట్రానిక్ ఎక్స్ఛేంజ్ తెస్తానని చెప్పానని.. అయితే ఆ విషయంతో తన ప్రత్యర్థులు తప్పుపట్టారని గుర్తుచేశారు. ప్రభుత్వ సర్వీసులు అన్నిసేవలను ఆగస్టు 15వ తేదీ నాటికి వాట్సాప్ చాట్ బోట్ ద్వారానే నిర్వహిస్తాయని స్పష్టం చేశారు. జనవరి ఒకటోవ తేదీ నాటికి క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ అమరావతి నుంచి ప్రారంభమవుతుందని ప్రకటించారు. దీనికోసం ఎకో సిస్టంతో పాటు యూజ్ కేస్‌లు కూడా రావాలని సూచించారు. టాప్ ఏఐ యూసేజ్‌లో చైనా, యూఎస్, ఇండియా మాత్రమే ముందు ఉన్నాయని వివరించారు. టీసీఎస్ మనతో ముందునుంచి ట్రావెల్ చేస్తోందని.. ఇప్పుడు డేటాలింక్‌పై పనిచేస్తుందని చంద్రబాబు వెల్లడించారు. 'నిజానికి క్వాంటమ్ కంప్యూటింగ్‌ను ప్రమోట్ చేయాలనుకున్నాం. దీనిపై ముఖ్యమైన వ్యక్తులను ఆహ్వానించాలనుకున్నాం. ఆ సమయంలోనే భారత ప్రభుత్వం క్వాంటమ్ కంప్యూటింగ్ మిషన్‌ను అనౌన్స్ చేసింది. వెంటనే కామకోటి మా వద్దకు వచ్చి ఈ విషయం చెప్పారు. వెంటనే నేను కేంద్ర ప్రభుత్వాన్ని అడిగా... వారు ఓకే చెప్పారు. ఎలా ముందుకు వెళ్లాలని కూడా అడిగాం. ఈ రంగంలో మరింతమంది ముందుకు రావాలని ఎకో సిస్టంను టీసీఎస్, ఐబీఎం, ఎల్ అండ్ టీ ద్వారా చేయగలిగాం. ఐటీపై ఆలోచన చేస్తే చాలదు... దానికి ఎకోసిస్టం క్రియేట్ చేయాలి. ఐటీని నేను 1983-84లోనే అప్లైడ్ చేశాను. లోకేష్ పుట్టిన సమయం అది. దానిలో భాగంగా నేను అమెరికా వెళ్లాను.... మైక్రోసాఫ్ట్‌తో పాటు అన్ని నగరాలు తిరిగి ప్రయత్నం చేశాను. బ్రిటిష్ వాళ్లు మన కోహినూరు డైమెండ్‌ను తీసుకుపోయినా.. ఇక్కడ ఇంగ్లీష్ వదిలి వెళ్లారు. నేను అమెరికా నుంచి తిరిగి రాగానే అనేక ఇంజనీరింగ్ కాలేజ్‌లు ప్రారంభించి ఐటీ ఎడ్యుకేషన్‌ను పెంచాను. ఇప్పుడు హైదరాబాద్ ఫ్యూచరిస్టిక్ టెక్నాలజీలకు వేదికగా మారింది. మేము గర్వంగా చెబుతున్నాం మేము మాదేశానికి సేవ చేస్తున్నాం అంటూ అమెరికన్ కాన్సులేట్ జనరల్‌తో చెప్పారు. గతంలో ఎక్కువ ఫోన్ బిల్లు వస్తుందని నేను లోకేష్‌కు అమెరికా కూడా ఫోన్ చేయలేకపోయాను. దీంతో ఇతర దేశాల్లో పరిణామాలు చూశాను... సెల్‌ఫోన్ తేవాలని చెప్పాను. అయితే అప్పట్లో పేదరికం గురించి మాట్లాడేవారు...సెల్‌ఫోన్ ఎలా అన్నారు. ఇప్పుడు భర్త లేకుండా భార్య, భార్య లేకుండా భర్త జీవించగలుగుతున్నారు. అయితే వీరిద్దరూ సెల్ లేకుండా ఉండలేకపోతున్నారు' అంటూ సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర ఆదాయంలో 75 శాతం రెవెన్యూ హైదరాబాద్ నుంచే వస్తోంది.. ఐటీ సెక్టార్ తో పాటు వేర్వేరు రంగాల్లో తెలుగు వారే కీలకంగా ఉన్నారని తెలిపారు. కేవలం ఈ 25 ఏళ్లలోనే ఈ మార్పులన్నీ వచ్చాయి.. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంటే అమరావతిలో క్వాంటం వ్యాలీ ఉండాలన్న లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. మానవాళి జీవితంలో సాంకేతిక పరిజ్ఞానం మిళితం అయిపోయింది.. ఆర్థిక సంస్కరణలు, సాంకేతిక సంస్కరణలు భారత ముఖ చిత్రాన్ని మార్చేశాయి.. అందులో నేను కూడా కీలక భాగస్వామిని కావటం నా అదృష్టం.. గతంలో లైటెనింగ్ కాల్ చేయాలన్నా 7 రోజులు పట్టేది.. అలాంటి సవాళ్లన్నీ దాటుకుని ఆధునిక సాంకేతిక యుగంలోకి అడుగుపెట్టాం.. ఇప్పుడు మొబైల్ ఫోన్ మన జీవితాల్లో ముఖ్యమైన భాగస్వామిగా మారిందన్నారు.యంగ్ ఇండియా మన దేశానికి ఉన్న అతిపెద్ద అడ్వాంటేజ్.. క్వాంటం వ్యాలీ డీప్ టెక్నాలజీ ఇప్పుడు సరికొత్త విప్లవం.. డీప్ టెక్నాలజీ, ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో ఏపీకి కొన్ని సానుకూలతలు ఉన్నాయి. ఏపీలో స్పేస్ సిటీ, స్పేస్ టెక్నాలజీ, డిఫెన్స్, ఏరో స్పేస్ టెక్నాలజీలో చాలా అవకాశాలు ఉన్నాయి.. ఎలక్ట్రానిక్స్ రంగంలోనూ పుష్కలంగా ఉన్నాయి. డ్రోన్లు యుద్ధాలకు, పౌర సేవల కోసం ఉపయోగపడుతున్నాయి.. ప్రస్తుతం ఏపీలో ప్రభుత్వ సేవలను వాట్సప్ ద్వారా అందిస్తున్నాం.. ఆగస్టు 15 నుంచి వంద శాతం పౌరసేవలు వాట్సప్ ద్వారానే అందిస్తామని తెలిపారు.2026 జనవరి 1 నుంచి అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్ పనిచేయటం ప్రారంభం అవుతుంది.. ఒక ఎకోసిస్టం కూడా ఏర్పాటు అవుతుంది. వంద యూజ్ కేసెస్ కూడా పరీక్షిస్తాం.. ఇతర దేశాలతో పోలిస్తే ఏఐ వినియోగం భారత్ లోనే ఎక్కువ ఉంటుంది.. డేటా లేక్ పై ఏపీ ప్రస్తుతం పనిచేస్తోంది. జియో ట్యాగింగ్, సర్వీస్ డెలివరీ, ఆన్ లైన్ ÷ల్స్, క్లౌడ్ డేటా ద్వారా పాలన జరుగుతోంది.. రియల్ టైమ్ డేటా కూడా అందుబాటులోకి వచ్చింది. సీసీ కెమెరాలు, సెన్సార్లు, వేరబుల్స్ ద్వారా సమాచారం వస్తోంది. వీటిని విశ్లేషించాలంటే క్వాంటం కంప్యూటింగ్ అవసరం.. 42 పారామిటర్ల సమాచారాన్ని కూడా సేకరించి విశ్లేషించే అవకాశం ఉటుంది. సాయిల్ మాయిశ్చర్ లాంటి అంశాలను క్వాంటం కంప్యూటింగ్ తో అనుసంధానిస్తే అద్భుతాలు చేయొచ్చు.. ఈ రంగాల్లో స్టార్టప్ లు కూడా వస్తే విస్తృతమైన అవకాశాలు ఉంటాయి.. ఫార్మా రంగంలోనూ విశేషమైన పరిశోధనలు సాగించవచ్చు.. భారత్- యూఎస్ అతిపెద్ద ప్రజా స్వామ్యాలు సుదీర్ఘకాలం పాటు కలసి పనిచేస్తాయి.. సాఫ్ట్‌వేర్ లో భారత్ బలంగా ఉన్నా ఉత్పత్తుల విషయంలో చాలా బలహీనంగా ఉన్నాం.. ఓ మిషన్ తీసుకువచ్చి అమరావతికి క్వాంటం కంప్యూటర్ వచ్చేసింది అనుకోవటం లేదు.. ఈ రంగంలో ఓ ఎకో సిస్టంను తీర్చిదిద్దుదాం.. యుద్ధానికి మనుషుల్ని పంపించటం పాత విషయం అయిపోయిందన్నారు. ఇప్పుడు అంతా సాంకేతిక యుద్ధమే.. ఐక్య రాజ్య సమితి క్వాంటం కంప్యూటింగ్ సంవత్సరంగా ప్రకటించింది.. క్వాంటం శాటిలైట్ అందుబాటు లోకి వస్తే మనకు ఎంతో లబ్ది చేకూరుతుంది.. సాధారణ పౌరుడి వరకూ కంప్యూటర్ సాంకేతికతను తీసుకెళ్లేలా గతంలో ప్రయత్నాలు చేశాం.. అందుకే చాలా మంది ఐటీ నిపుణులు ఇక్కడి నుంచి తయారయ్యారు.. గతంలో ఐటీ మంత్రులు కేవలం గ్రాడ్యుయేట్లు మాత్రమే ఉండేవారు.. ఇప్పుడు ఐటీ మంత్రిగా కార్నెగీ మెలన్ యూనివర్సిటీలో చదివిన లోకేష్ ఉన్నారు.. ఆయనకు ఓ విజన్ ఇస్తున్నా క్వాంటం వ్యాలీ ద్వారా వాటిని సాధించాలి.. ఈ మూమెంటంలో అంతా భాగస్వాములు కావాలని అన్ని బహుళజాతి సంస్థలకూ పిలుపును ఇస్తున్నానన్నారు. ఇప్పుడే పెట్టుబడులతో ముందుకు రావాలని కోరుతున్నాను.. భారత్ లో ఉత్పత్తిని తయారు చేసి ఇక్కడి మార్కెట్ నే వాడుకోండి.. ఇన్నోవేషన్ కు ఆకాశమే హద్దు.. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్.. అమరావతితో పాటు ఐదు ప్రాంతాల్లో ఈ తరహా హబ్ లను ఏర్పాటు చేశాం.. వాటిని వినియోగించుకోవాలని పరిశ్రమలను, స్టార్టప్ లను కోరుతున్నా.. వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్ ప్రెన్యూర్ ను తయారు చేయాలని లక్ష్యం ఇచ్చాం.. క్వాంటం కంప్యూటింగ్ సాంకేతికతను మరో స్థాయికి చేరుస్తుంది.. నేను నిత్యవిద్యార్థిని.. భవిష్యత్ సాంకేతికతను పాలనలో ఎలా సమ్మిళితం చేయాలన్నదే నా లక్ష్యం.. కేంద్ర సహకారంతో అన్ని లక్ష్యాలనూ సాధిస్తామని తెలిపారు. అమరావతికి అనేక ఐటీ సంస్థలు వస్తున్నాయని మంత్రి నారా లోకేశ్ అన్నారు. విజయవాడలో క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీపై నిర్వహించిన నేషనల్ వర్క్‌షాప్‌లో ఆయన మాట్లాడారు. అధునాతన సాంకేతిక కేంద్రంగా అమరావతిని మారుస్తామన్నారు. క్వాంటమ్ టెక్నాలజీపై మరింత దృష్టి పెడుతున్నామని చెప్పారు. అమరావతికి రావాలని స్టార్టప్ సంస్థలను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. చంద్రబాబు విజనరీ లీడర్‌షిప్ గురించి అందరికీ తెలుసని.. ఆయన ఎప్పుడూ సాంకేతికతకు పెద్దపీట వేస్తారని పేర్కొన్నారు. వర్క్‌షాప్‌నకు వచ్చిన ఐటీ, ఎంఎన్‌సీ కంపెనీల ప్రతినిధులకు లోకేశ్ కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు

- డెలివరీ మెకానిజం అభివృద్ధి చేసిన ఘనత
- వైసిపిని సంస్థాగతంగా బలోపతేం చేయాలి
- పార్టీకి నిజమైన బలం కార్యకర్తలే
- మైనార్టీ విభాగం సమావేశంలో సజ్జల

అమరావతి,జూన్ 30(సాక్ష్యం): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా పటిష్టం చేయడం మన ప్రధాన కర్తవ్యం అని పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పార్టీకి నిజమైన బలం కార్యకర్తలేనని.. మన నాయకుడు వైఎస్ జగన్ శక్తి కూడా కార్యకర్తలేనని.. పార్టీ తన ప్రస్థానంలో అనేక రికార్డులు సృష్టించిందని అన్నారు. వైఎస్ జగన్ తన పాలనలో పలు విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారు. పాలనలో డెలివరీ మెకానిజం డెవలప్ చేయడంతో పాటు, విద్య, వైద్యం వంటి కోర్ సెక్టార్స్‌ను ప్రతి గడపకు తీసుకెళ్ళారు. రాష్ట్రాన్ని అభ్యుదయ పథంలో నడిపించేందుకు, ఏమేం చేయాలో ఆలోచించి, వాటిని అమలు చేశారు. సంక్షేమానికి నిజమైన అర్థం చెప్పిన పాలన మనది. అదే కూటమి ప్రభుత్వంపై ఏడాది పాలనతోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని సజ్జల పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ మైనారిటీ విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశానికి పార్టీ స్టేట్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు ఖాదర్ బాషా ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ మైనారిటీ విభాగం ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా, అసెంబ్లీ విభాగాల అధ్యక్షులతో పాటు, ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వైఎస్సార్‌సీపీ మైనారిటీ విభాగం చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. మరో వైపు జగన్ ప్రజాదరణ నానాటికి మరింత పెరుగుతోంది. ఆయన ఎక్కడికి వెళ్లినా,



స్వచ్ఛందంగా వేలాది మంది తరలి వస్తున్నారు. అందుకే ఆయన పర్యటనలు అడ్డుకోవాలని కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. ఇటీవల పలు ఆంక్షలతో జగన్ పల్నాడు జిల్లా పర్యటన అడ్డుకోవాలని చూస్తే, సాధ్యం కాలేదు. ఇప్పుడు నెల్లూరు జిల్లా పర్యటన అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారు. కేసులు పెట్టి ఎలాగైనా కట్టడి చేయాలని చూస్తున్నారు. పోలీసులను అడ్డు పెట్టుకుని రాష్ట్రంలో అరాచకం సృష్టిస్తున్నారు.కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేసింది. ప్రశ్నించే గొంతులు నొక్కుతోంది. ఎక్కడికక్కడ అణిచివేసే ధోరణితో పని చేస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే రాష్ట్రంలో అప్రకటిత ఎమ్మర్జ÷న్సీ కొనసాగుతోంది. ప్రశ్నిస్తే కేసులు పెట్టి జైలుకు పంపే తప్పుడు సంప్రదాయానికి ఈ ప్రభుత్వం నాంది పలుకుతోంది. అయితే ఆ కేసులు ఎదుర్కొనే సత్తా మన నాయకుడికి ఉంది. రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా జరుగుతోంది. ఒక్క పథకం కూడా అమలు చేయకున్నా, లక్షల కోట్ల అప్పు చేస్తున్నారు.న్నికలు ఎప్పుడొచ్చినా, మనం ధీటుగా ఎదుర్కోగలం. మనం సంస్థాగతంగా ఇంకా బలపడాలి. పార్టీ నెట్‌వర్క్ అనేది కేంద్ర కార్యాలయం నుంచి గ్రామస్థాయి వరకు వెళ్ళాలి. పార్టీలో అన్ని కమిటీల నియామకం పూర్తయితే 18 లక్షల మంది క్రియాశీలక సభ్యులవుతారు. అప్పుడు చంద్రబాబు చేస్తున్న దుర్మార్గాలు, రాష్ట్రానికి చేస్తున్న నష్టాలను ఇంకా గట్టిగా ప్రచారం చేయగలం. అలాగే మన పార్టీపై అదే పనిగా చేస్తున్న తప్పుడు ప్రచారాలను ధీటుగా ఎదుర్కోగలుగుతాం. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు మేలు జరిగింది. ముఖ్యంగా మైనారిటీల సంక్షేమం గతంలో ఏనాడూ లేని విధంగా గత ప్రభుత్వంలో కొనసాగింది. మన పార్టీ ఎప్పుడూ మైనారిటీల పక్షాన నిలబడింది. ఇక ముందు కూడా అలాగే ఉంటుంది. అందుకే ఎన్నికలు ఎప్పుడొచ్చినా మైనారిటీలంతా మన వెంటే ఉండేలా, మీరంతా కృషి చేయాలి. చొరవ చూపాలి. ఇంకా వైఎస్సార్‌సీపీ వక్ఫ్ బిల్లును వ్యతిరేకించిన విషయాన్ని ముస్లింలలో విస్తృతంగా ప్రచారం చేయాలన్న సజ్జల.. పార్టీ ఎప్పుడూ ముస్లింల సంక్షేమం కోరుకుంటుందని స్పష్టం చేశారు.

# టిడిపి గ్రాఫ్ రోజురోజుకూ పడిపోతోంది

- సంక్షేమాన్ని గాలికొదిలేసి విదేశాల్లో ఎమ్మెల్యేల షికారు
- ఎల్లోమీడియా ద్వారా వైసిపిపై విషం చిమ్ముతున్నారు
- మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శలు

అమరావతి,జూన్ 30(సాక్ష్యం): టీడీపీ ఎమ్మెల్యేలు దోపిడీ కార్యక్రమాల్లో మునిగిపోయారని పొలిట్ బ్యూరో సమావేశానికి 56 మంది గైర్హాజరు అయ్యారని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. ప్రజల సంక్షేమాన్ని గాలికొదిలేసి 15 మంది ఎమ్మెల్యేలు విదేశాల్లో విహరిస్తున్నారని మండిపడ్డారు. ఇసుక దోపిడీ చేస్తూ, మద్యం కమిషన్లు దండుకుంటూ వారంతా బిజీగా ఉన్నారు. అబద్దాలను నిజం చేయటానికి ఎల్లోమీడియా ద్వారా విషం చిమ్ముతున్నారని అంటూ అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. 2014-2019 మధ్య జనాన్ని మోసం చేసినందునే 2019 ఎన్నికలలో చంద్రబాబు ఓటమి పాలయ్యారు. రైతు రుణమాఫీ సహా ఎన్నో హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదు. అందుకే జనం ఓడించారు. 2024లో గెలిచాక కూడా మళ్ళీ జనాన్ని మోసం చేస్తున్నారు. జగన్ ఖజానాని ఖాళీ చేశారనీ అందుకే సంక్షేమాలను అమలు చేయలేదని అబద్దాలు మొదలు పెట్టారు. పెద్ద పెద్ద కాంట్రాక్టులన్నీ లోకేష్ కమిషన్లు తీసుకుని టెండర్లు పిలుస్తున్నారు. రెండు లక్షల కోట్లు అప్పు చేసి అమరావతి నిర్మాణం చేయాలని చంద్రబాబు చూస్తున్నారు. ఈ ఒక్క ఏడాదే దుర్మార్గపు పాలన చేశారు. రానున్న రోజుల్లో ఇంకా పరమ దుర్మార్గపు పాలన చేస్తారు' అంటూ అంబటి రాంబాబు మండిపడ్డారు. 'గంజాయి ఎక్కడ పడితే అక్కడ దొరుకుతోంది. మహిళలపై దారుణాలు జరుగుతున్నాయి. కుప్పంలోనే ఒక మహిళను చెట్టుకు కట్టేసి కొడితే ఏం చేశారు?. డైలాగులు చెప్పినంత సీరియస్‌గా పరిపాలన చేయటం లేదు. లోకేష్ కు సిగ్గు ఉంటే టెన్త్ మూల్యాంకనం తప్పిదాలకు బాధ్యత వహించి రాజీనామా చేయాలి. లోకేష్‌కు అలాంటి సిగ్గు లేదు. చంద్రబాబు చేతిలో పాలన లేదు.. అంతా లోకేషే. ఇన్నేసి దుర్మార్గాలు చేస్తూ సుపరిపాలన అని ఎలా చెప్తారు?' అంటూ అంబటి రాంబాబు ప్రశ్నించారు. జగన్ అంటే చంద్రబాబుకు విపరీతమైన ఈర్ష్య, భయం. కూటమి ఎమ్మెల్యేల గ్రాఫ్ పడిపోతోందని ఎల్లో మీడియానే చెప్తోంది. ఎమ్మెల్యేలేమో చంద్రబాబు గ్రాఫే పడిపోయిందని చెప్తున్నారు. ఒక్క సంవత్సరంలోనే ఈ స్థాయిలో గ్రాఫ్ పడిపోవటం ఏ రాష్ట్రంలో కూడా జరగలేదు. వైఎస్సార్‌సీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టడానికే పోలీసు వ్యవస్థను వాడుకుంటున్నారు. ఎండీయూ వాహనాలు, వాలంటీర్లను తొలగించి సామాన్యులను కూడా వేధిస్తున్నారు. చంద్రబాబు మాటలను ఆయన పార్టీ వారే వినిపించుకోవటం లేదు. చంద్రబాబుకు తెలియకుండా 15 మంది ఎమ్మెల్యేలు విదేశాలకి వెళ్లిపోయారంటే ఆయనకు పార్టీ మీద ఏమాత్రం పట్టు లేదని తెలిపోయింది



## పదవి విరమణ పొందిన
# మున్సిపల్ కమిషనర్‌కు ఘన సన్మానం






**చౌటుప్పల్ జూన్ 30 (సాక్ష్యం)** చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా కే నరసింహారెడ్డి పదవి విరమణ పొందడంతో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ఎస్ ఎమ్ రెడ్డి ఫంక్షన్ హాల్లో పదవి విరమణ సన్మానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కె. నర్సింహారెడ్డి దంపతులను చౌటుప్పల్ మున్సిపాలిటీకి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు,పలు రాజకీయ పార్టీల నాయకులు, మరియు పుర ప్రముఖులు శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మున్సిపల్ కమిషనర్‌గా చౌటుప్పల్ మున్సిపాలిటీకి కె. నర్సింహారెడ్డి చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

పదవి విరమణ పొందిన ఏడిఏ ఎల్లయ్య..




**కోదాడ జూన్ 30 (సాక్ష్యం)** ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని పిఎసిఎస్ చైర్మన్లు అన్నారు. సోమవారం పట్టణంలోని మండల వ్యవసాయ కార్యాలయంలో ఏడిఏ ఎల్లయ్య పదవి విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి పదవి విరమణ చేయక తప్పదు అన్నారు. అనంతరం ఏడి ఎల్లయ్య మాట్లాడుతూ ఎక్కువ పీరియడ్ కోదాడ లో నే పనిచేశానని అన్నారు. ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, 6 మండలాల రైతుల సహకారంతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరినీ కలుపుకొని పని చేశాను అని తెలిపారు.నాకు అధికారులు అందరు సహకరించారు అన్నారు. అనంతరం ఏడిఏ ఎల్లయ్యను అధికారులు, పీఏసీఎస్ చైర్మన్లు, ఏవో రజిని కార్యాలయ సిబ్బంది శాలువాలు పూలదండల తోటి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏవో రజిని,పిఎసిఎస్ చైర్మన్లు ఓరుగంటి శ్రీనివాస్ రెడ్డి, నలజాల శ్రీనివాసరావు, నంబూరి సూర్యం, సీనియర్ అసిస్టెంట్ శ్రీహరి, చిలుకూరు మండల ఏవో శ్రీధర్, జూనియర్ అసిస్టెంట్ లు వెంకటేశ్వర్లు, ప్రియాంక, పి జ్యోతి, జి సుజాత, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ముక్తి మార్గాన్ని చూపే త్రైత సిద్ధాంత భగవద్గీత

ఇంటింటికి తిరిగి ధర్మ ప్రచారం



**కోదాడ జూన్ 30 (సాక్ష్యం )** ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత ముక్తి మార్గాన్ని చూపుతుందని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం జగ్గయ్యపేట పరిధిలోని అన్నవరం గ్రామంలో త్రైత సిద్ధాంత గ్రంథాలను ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. 330 మందికి పైగా స్వామీజీలు భగవద్గీతకు వివరణ వ్రాసినప్పటికీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచింతిన త్రైత సిద్ధాంత భగవద్గీత శ్రీకృష్ణుడి నిజభావాన్ని బహిర్గతం చేసిందన్నారు. చాతుర్వర్ణం అనే శ్లోకానికి 4 కులాల పేర్లతో స్వామీజీలు వివరణ వ్రాస్తే, త్రైత సిద్ధాంత భగవద్గీతలో చాతుర్వర్ణం అనే శ్లోకానికి ప్రతి మనిషి శరీరంలో రహస్యంగా ఉన్న తామసులు, రాజసులు, సాత్వికులు, యోగులు అనే నాలుగు వర్ణాల గురించి శాస్త్రబద్ధంగా వివరించారన్నారు. అనేక ఆధ్యాత్మిక రహస్యాలు తెలుసుకునేందుకు ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా త్రైత సిద్ధాంత గ్రంథాలు చదవాలని కోరారు. ప్రచారంలో వంగాల మహేష్, విజయ, సైదా, రమేష్, ముత్తవరపు శైలజ, జాస్తి శివరామకృష్ణ, దైద శ్రీనివాస్, నరసింహారావు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్
# వంగవీటి రామారావుకు ఘన సన్మానం



**కోదాడ జూన్ 30 (సాక్ష్యం)** సూర్యాపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు ను సూర్యాపేట లోని వారి కార్యాలయంలో సోమవారం కోదాడ నియోజక వర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, యం యస్ విద్యా సంస్థల సీ ఈ వో యస్ యస్ రావు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. సి పి యం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వర రావు, రామాపురం గ్రామ సోషల్ మీడియా ఇంచార్జ్ బారి వెంకన్న,యస్ ఎఫ్ ఐ నాయకులు జె.నరసింహారావు, పలువురు పాల్గొన్నారు.

## పాశమైలారం కెమికల్ కంపెనీలో
# జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటన పై దిగ్భ్రాంతి

మెదక్ ఎంపీ రఘునందన్ రావు



**మెదక్ జూన్ 30 (సాక్ష్యం):** సంగారెడ్డి జిల్లా పఠాన్ చెరు మండలం పాశమైలారం లో సిగాచి కెమికల్ కంపెనీ లో జరిగిన అగ్ని ప్రమాద దుర్ఘటన పై మెదక్ ఎంపీ రఘునందన్ రావు సోమవారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.కాలికి శస్త్ర చికిత్స జరిగి ఆసుపత్రి లో ఉన్న కారణంగా సంఘటనా స్థలానికి వెళ్లలేకపోయానని ఆవేదన వ్యక్త పరిచారు. ఆసుపత్రి నుంచి స్థానిక అధికారులతో ఫోన్ లో మాట్లాడి సహాయక చర్యలకు ఆదేశించారు.ప్రాణాలు కోల్పోయిన వారికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి కోసం ప్రభుత్వం తో మాట్లాడి నష్టపరిహారం వచ్చే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.కాలి నొప్పి నుంచి కోలుకోగానే బాధిత కుటుంబాలను పరామర్శిస్తా నని మెదక్ ఎంపీ రఘునంద న్ రావు వెల్లడించారు.

## చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా
# జి వెంకట రామిరెడ్డి నియామకం



**చౌటుప్పల్ జూన్ 30 (సాక్షం)** చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్‌గా జి. వెంకటరామిరెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించబోతున్నారు. అంతకుముందు ఇక్కడ పని చేసిన కమిషనర్ కే నరసింహారెడ్డి పదవి విరమణ పొందడంతో,హైదరాబాద్ సెక్రెటరియేట్లో విధులు నిర్వహించిన జి. వెంకటరామిరెడ్డి పదోన్నతిపై చౌటుప్పల్ మున్సిపాలిటీకి కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించబోతున్నారు.

# కొల్లు సురేష్‌కు అవార్డు పట్ల హర్షం

ఈవీరెడ్డి విద్యాసంస్థల చైర్మన్ సేకు శ్రీనివాసరావు, కరస్పాండెంట్ గింజల రమణారెడ్డి



**కోదాడ జూన్ 30 (సాక్ష్యం)** విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండలం ,తెల్లబల్లి గ్రామ వాసి కొల్లు సురేష్ కుమార్ ఐపీఎస్ కు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్కృష్ట సేవా పథకాన్ని ప్రకటించింది. 2025 కు గాను తెలంగాణ డిజిపి జితేందర్ ఉత్తర్వు లో పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా వివిధ ప్రాంతాల్లో విధుల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారని, డీజీపీ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వీటిని అందిస్తారు. సురేష్ కు సేవా పథకం కు ఎంపిక కావడం, తమ కళాశాల పూర్వ విద్యార్థి అవడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని, ఈవీరెడ్డి విద్యాసంస్థల చైర్మన్ సేకు శ్రీనివాసరావు, కరస్పాండెంట్ గింజల రమణారెడ్డి లు సురేష్ కు అభినందనలు తెలిపారు. ఇంకా ఎమ్మెస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, అధ్యాపకులు ఎస్ ఓ కుమార్,కేపీబీవి కుమార్ , జి ఎల్ ఎన్ రెడ్డి, తదితరులు అభినందనలు తెలిపారు.సురేష్ కుమార్ కోదాడ స్నేహ జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## 10 వ తరగతి
# విద్యార్థుల అపూర్వ సమ్మేళనం



**మహాభూభాబాద్ జూన్ 30 (సాక్ష్యం)**ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఇక్కడే కలుసుకొన్నాం చదువులమ్మ తల్లి నీడలో అంటూ.....33 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు ఒక్క దగ్గర కలుసుకొన్నారు 1992... సంవత్సరం లో 10 వ తరగతి... అరవింద విద్యాలయంలోహౌచదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయహౌసమ్మేళనంహౌమహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు.ఈ పూర్వ విద్యార్థులు చిన్న నాటి స్కూల్ డ్రెస్ లతో 50 మంది పాల్గొని తమ చిన్ననాటిహౌజ్ఞాపకాలను గుర్తు చేసుకొని, ఉత్సాహంగా నృత్యాలు చేసి ఉల్లాసంగా గడిపారు. ఉద్యోగ, వ్యాపారారీత్యా ఎక్కడెక్కడో స్థిరపడి ఇతరదేశాల నుంచి ఐర్లాండ్, లండన్,అమెరికా బహ్రెయిన్ నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు 33 ఏళ్ల తర్వాత ఒకే వేదిక పై కలుసుకొని ఒకరినొకరు గుర్తు చేసుకొని ఆలింగనం చేసుకొని తన్మయత్వంలో మునిగి తేలి భావోద్వేగబరితంగా గడిపీ తమ స్నేహాన్ని ఆత్మీయతను చాటుకున్నారు. పూర్వ విద్యార్థులు ఆటపాటలు అందరిని అలరించాయి. పాఠశాలలో విద్యాబోధన చేసిన ఆ నాటి ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ సమ్మేళనంలో నాటి ఉపాధ్యాయులు...చంద్ర దేవ్,కుమార స్వామి, సలీం,కుమార్ నాగేశ్వర్ రావు శ్రీరామరావు ఫజల్ లక్ష్మి నారాయణ . మహ్మద్ వీరాస్వామి ఇతర దేశాల నుంచి వచ్చిన పూర్వ విద్యార్థులు తో పాటు ఇతర ప్రాంతాలలో సెటిల్ అయినా.. ఓం ప్రకాష్, ప్రమోద్, కటికరెడ్డి ఆదిత్య, మీనా. దర్మేందర్..రాజు శివరాం.. శ్రీను. నవీన్.. జంగా... ఉష శ్రీ.. కృష్ణ వేణి స్వామి నిరంజన్ సౌజన్య లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో
# నిరుపేదలకు ఇండ్ల కల సాకారం

– నియోజకవర్గ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు




**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్ ) 30 జూన్** మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలంలో కొరివిల్లి గ్రామం,ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు విస్తృతంగా పర్యటించరు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వ్యవసాయ రైతు కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.కోరివిపల్లి తండా లో తండా ప్రజల అరధ్య ధ్యేవం సేవాలాల్ మహారాజ్ కి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఇల్లు లేని పేదలందరికీ ఇండ్లు ఇవ్వాలనే ధృడ సంకల్పంతో పని చేస్తుందని, మెదక్ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడమే తన ధ్యేయమని ఎమ్మెల్యే తెలిపారు. రైతు పొలాలలో నాట్లు వేసే కూలీలతో ఎమ్మెల్యే మాట్లాడుతూ నారు ఎప్పుడు పోశారు, విత్తనాలు ఎక్కడ కొన్నారు, వాతావరణ ప్రతికూల అనుకూల పరిస్థితులను సుదీర్ఘంగా వివరించారు. జిల్లాలో రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగు మందులు అందిస్తున్నామని ఎటువంటి కొరత లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. లంబాడి గిరిజనులు సంత్ సేవాలాల్ ఆరాధ్య దైవంగా పూజిస్తారని వారి ఆశీస్సులు ఎప్పుడూ గిరిజనులపై ఉంటాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ ఉత్తమమైన మౌలిక వసతులకు
# విద్యా ప్రగతికి సోపానాలని కలెక్టర్ రాహుల్ రాజ్ కొనియాడారు

– తూప్రాన్ మున్సిపాలిటీ పరిధిలో సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా



**మెదక్ జిల్లా ప్రతినిధి ( సాక్ష్యం న్యూస్) 30జూన్** పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న వసతులు మెనూ, స్టోర్ రూమ్ నిత్యవసర వస్తువులు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని సంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు అన్ని రకాల వసతులు కల్పిస్తున్నామనిసంక్షేమ హాస్టల్లో విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ నోట్ బుక్స్, యూనిఫా%శీ% కూడా అందించడం జరిగింది అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను హాస్టల్కు పంపించి గుణాత్మక విద్య అభ్యసించే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టల్స్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో మెనూతోపాటు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ఇక్కడ పిల్లలందరూ కూడా మంచిగా విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. హాస్టల్లో కొన్ని ఫ్యాన్లు కావాలని, లైటింగ్ సమస్యను నివృత్తి చేయాలని విద్యార్థులు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే సమస్యను పరిష్కరించి చర్యలు తీసుకోవాలని వార్డెన్ ఆదేశించారు. అన్ని రకాల మౌలిక వసతులతో సంక్షేమ హాస్టల్ నిర్వహించడం జరుగుతుందని విద్యార్థులు మంచిగా చదువుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత వార్డెన్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రం పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

– జిల్లాలోని ప్రతి పంచాయతీలో క్యాంపులు నిర్వహించాలి
– జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్( జూన్ 30 (సాక్ష్యం)** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి కల్పన, బీమా పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం ప్రజావాణి సమావేశ హాలులో కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టి ప్రవేశపెట్టిన పథకాలపై లీడ్ బ్యాంకు మేనేజర్ నరసింహామూర్తి ఇతర అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాల కల్పన కోసం ప్రధానమంత్రి ఉపాధి కల్పన పథకం (పి.ఎం.ఈ.జి.పి), పేదలకు జీవిత బీమా కల్పించేందుకు ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి యోజన (పి.ఎం.జే.జే.బీ.వై), ప్రమాద బీమా కల్పించేందుకు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పి.ఎం.ఎస్.బీ.వై) ప్రధానమంత్రి జన్ ధన్ యోజన పథకాలను అమలు చేస్తుందని అన్నారు. మూడు నెలలు జులై 01 నుండి సెప్టెంబర్ 30.2025 వరకు ప్రతీ గ్రామ పంచాయతీ లో క్యాంప్ లు నిర్వహించ వలసినదిగా బ్యాంకులను ఆదేశించారు. దానికి అనుగుణంగా రోజు వారి క్యాంప్ లు నిర్వహించ వలసిన గ్రామ పంఛాయతి షెడ్యూల్



లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింహ మూర్తి తయారు చేసి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా అధికారులకి అందచేయటం జరిగినది.అన్ని డిపార్ట్మెంట్స్ బ్యాంక్ లకు సహకరించి క్యాంప్ లు విజయవంతం చేయాలని ఆదేశించారు. ముఖ్యంగా ఇందులో మహిళా సంఘ సభ్యులను, జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కూలీలను, ఎన్రోల్మెంట్ చేసే విధంగా మెప్మా, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, సంక్షేమ శాఖ సమన్వ యంతో వ్యవహరించాలని చెప్పారు. ఇదే కాకుండా వివిధ శాఖలలో పనిచేయుచున్న కిందిస్థాయి సిబ్బందిని కూడా ఈ పథకాల పూర్వపరాలు తెలియ పరచాలన్నారు.

# చౌదర్పల్లిలో ఘనంగా బోనాల పండుగ ఉత్సవాలు

రెండో రోజు కన్నుల పండుగ దుర్గమ్మకు బోనాలు సమర్పణ
– ఆకట్టుకున్న శివశత్తుల పూనకాలు – పోతురాజుల విన్యాసాలు



**రేగోడ్: జూన్ 30 (సాక్ష్యం)**ఆషాడ మాసం రెండో రోజు బోనాల పండుగ సందర్భంగా రేగోడు మండలంలోని చౌదర్పల్లి గ్రామంలో దుర్గమ్మ తల్లికి ఉదయం పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి అనంతరం గ్రామ పెద్దలు గ్రామస్తుల ఆధ్వర్యంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు శివశత్తుల పూనకాలతో పోతురాజుల విన్యాసాలతో అందరిని ఆకర్షించాయి. వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని గ్రామం సుభిక్షంగా ఉండాలని అందరూ సుఖసంతోషాలతో జీవించాలని ప్రతి ఒక్కరు దైవచిందనతో అమ్మవార్లకు బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,మహిళలు,యువకులు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి





**మహబూబ్ నగర్ జూన్ 30(సాక్ష్యం న్యూస్):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 142 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ప్రజావాణికి అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు హాజరు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మండల ప్రత్యేక అధికారులు గురుకుల పాఠశాలలు,వసతి గృహాలు తనిఖీ చేయాలి**
**- ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేయాలి**

మండల ప్రత్యేక అధికారులు ఆయా మండలాల్లో ప్రతి వారం గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలు,కె.జి.బి.వి.లు, అంగన్ వాడి లు తనిఖీ చేయాలని ఆదేశించారు.ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం,ఇతర సంక్షేమ కార్యక్రమాలు అమలు ఎం.పి.డి. ఓ లు, తహశీల్దార్ లు, మండల అధికారులతో పర్యవేక్షణ చేయాలని సూచించారు. సోమవారం ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమన్వయ సమావేశం లో మాట్లాడుతూపథకాలు అమలు, అంగన్ వాడి లలో సౌకర్యాలు, గురుకుల పాఠశాలలు,హాస్టళ్ళు,ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు, పరిశుభ్రత, తదితర కార్యక్రమాలు పర్యవేక్షించి రిపోర్ట్ చేయాలని సూచించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీన్ 2025 కార్యక్రమం కింద గ్రామాలకు జాతీయ స్థాయిలో ర్యాంకులు సాధించేలా సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఆప్ ద్వారా తెలిపేలా అవగాహన కలిగించాలని అన్నారు. సిటిజన్ ఫీడ్ బ్యాక్ ఆప్ ద్వారా ఇప్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డి.అర్.డి. ఓ నర్సింహులు, జడ్.పి. సి.ఈ. ఓ వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

**ప్రభుత్వ పథకాలు పక్కాగా అమలు చేయాలి**
**అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలి**
**15 రోజులు టార్గెట్ 5000 నిర్మాణాలు**
**జిల్లా నుండి మొదలు గ్రామ స్థాయి వరకు అన్ని కార్యాలయాలలో ఇంకుడు గుంతలు ఉండాలి**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ, జూన్ 30(సాక్ష్యం న్యూస్):** ప్రజావాణి పిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ పథకాలు చేరేంత వరకు అధికారులందరూ ప్రత్యేక దృష్టి సారించి పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్, రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా ప్రజల నుండి కలెక్టర్ వినతులను స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖ వారికి అందజేస్తూ త్వరితగతిన ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి పరిష్కరించాలన్నారు.

**గ్రీవన్స్ కి 59 దరఖాస్తు లు రాగా అందులో కొన్నింటి వివరాలు:**

**పాలకుర్తి మండలం:**
మండల కేంద్రానికి చెందిన కొంగ సంధ్య భర్త సోమేశ్వర్ అనే మహిళ కు పది సంవత్సరాల క్రితం పాలకుర్తి దవాఖానలో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న తర్వాత ఆ ఆపరేషన్ ఫెయిల్ అయి మళ్ళీ గర్భం దాల్చి మరో ఆడ బిడ్డ కు అదే పాలకుర్తి దవాఖాన లో ప్రసవం చేయించుకుంది. అప్పటి వైద్య అధికారులు సంధ్య కుటుంబానికి అండగా ఉంటామని చెప్పి ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి కుటుంబ పోషణకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో సంధ్య అనేక సార్లు కలెక్టర్ ల చుట్టూ, కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదని గత గవర్నర్ కి, ప్రస్తుత ముఖ్యమంత్రి కి లేఖలు రాయగా వారు పాలకుర్తి దేవస్థానం లో అటెండర్, ఆఫీస్ సబార్డినేటర్ పోస్టుకుల కొరకు సిఫారసు చేసింది. ఐనా అట్టి ఆదేశాలను దేవస్థానం వారు పట్టించుకోకుండా కాలయాపన చేస్తున్నారని కలెక్టర్ కు పిర్యాదు చేసింది. ప్రభుత్వ ఉద్యోగం ఇప్పించాలని వేడుకుంది.

**కొడకండ్ల మండలం:**
ఏడు నూతల గ్రామానికి చెందిన సోమారపు ఆమని తనకు 9 ఎకరాల భూమి ఉన్నదని అందులో నుండి మూడు ఎకరాలు తన పేరు మీద పట్టా చేసి పట్టాదార పాస పుస్తకము ఇవ్వమని కోరింది.

**జనగామ మండలం:**
శ్రీవాణి అనే మహిళ జనగామలోని 11వ వార్డులో నివాసం ఉ ంటున్నదని ప్రజాపాలనలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్నానని తనకి ఇందిరమ్మ ఇల్లు ఇప్పించమని వినతి సమర్పించింది.



**లింగాల గణపురం మండలం:**
కుందారం గ్రామానికి చెందిన రామక్క అనే మహిళ తనకు వారసత్వంగా వచ్చిన భూమిని ఆమె మరిది అక్రమంగా పట్టా చేసుకున్నాడని తన వాట తనకు ఇప్పించమని దరఖాస్తు పెట్టుకుంది.

**ప్రభుత్వం ఆదుకోవాలి:**
మాది నిరుపేద కుటుంబం. నాకు ముగ్గురు పిల్లల తరువాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న ఆ ఆపరేషన్ ఫేయిల్ అయి తరువాత నేను గర్భవతిని అయ్యాను, పాలకుర్తి దవాఖానలో ప్రసవం అయిన ఆడ బిడ్డ పుట్టింది. మాది అసలే పేద కుటుంబం. దవాఖానా డాక్టర్ లు మాకు ప్రభుత్వం తరుపున ఏదైనా ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. కానీ పది సంవత్సరాలు గడిచినా ఎలాంటి ఆధారం చూపించలేదు. గవర్నర్, ముఖ్యమంత్రులకు కూడా లెటర్ లు రాసినం. వారు పంపిన లెటర్ లకు కూడా విలువ లేకుండా చేస్తున్నరు సంబంధించిన అధికారులు. దయచేసి నాకైనా నా భర్తకైనా ప్రభుత్వం ఒక ఉద్యోగం ఇప్పించి మా కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుకుంటున్నాం.



**చిల్పూరు మండలం:**
శ్రీపతి పల్లి గ్రామానికి చెందిన చిన్న వెంకటయ్య అనే వ్యక్తి తన భూమి ని ఫోర్జరీ చేసి వేరే వాళ్ళు పట్టా చేయించుకున్నారని తన దగ్గర ఉన్న పహానీలను పరిశీలించి పట్టా పాసు బుక్కులు, తమ పేరు మీద ఇప్పించగలరని కోరారు. గ్రీవెన్స్ అనంతరం వివిధ అంశాలపై అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ మంజూరు అయిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తయి లబ్ధిదారులకు నగదు జమ అయ్యేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం ముగిసేంత వరకు పర్యవేక్షణ నిరంతర ప్రకీయ గా జరగాలన్నారు . ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మాత్రమే ఇసుక ఉచితంగా రవాణా జరిగేలా తహసీల్దార్ లు ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలన్నారు. ఫీవర్ సర్వేను ప్రారంభించాలని సీజనల్ వ్యాదులు ప్రబలకుండా డిపోఓ, డిఎం హెచ్ఓ, మున్సిపల్ కమిషనర్ సమన్వయంగా పనిచేయాలన్నారు. జిల్లాలో టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని, జిల్లా లో టీబీ ఉన్న వారిని గుర్తించాలన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తులకు సంబంధించి భూ భారతి పోర్టల్ లో నమోదు చేసి త్వరగా విచారణ చేయాలన్నారు.

**మన జిల్లా.. మన నీరు..**
మన జిల్లా మన నీరు లో భాగంగా జిల్లాలోని అన్ని శాఖల అధికారులు వారి పరిధిలో గల మండల, గ్రామ స్థాయిలోని అన్ని కార్యాలయాల్లో తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించాలన్నారు. జులై 15లోగా 5000 నిర్మాణాలు పూర్తి కావాలన్నారు. తక్కువ ఖర్చుతో ఇంకుడు గుంతను నిర్మించే విధానం పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. అనంతరం కలెక్టరేట్లో మన జిల్లా మన నీరులో భాగంగా తక్కువ ఖర్చుతో మొట్టమొదటిగా నిర్మించిన ఇంకుడు గుంతను అన్ని శాఖల అధికారులకు చూపించి నిర్మాణ తీరును, ప్రాధాన్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు, ఆర్డీవో లు, డి అర్ డి ఏ పీడీ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అన్యాయం.. వేడుక చూస్తున్న అధికారులు..!

- అక్రమ డిప్యూటేషన్‌ను ఎత్తివేయాలి
- ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక సతీష్ యాదవ్



**వనపర్తి ప్రతినిధి, జూన్ 30(సాక్ష్యం న్యూస్):** అధికారులు నిబంధనలను తుంగలో తొక్కి వీపనగండ్ల ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఆంగ్ల అధ్యాపకునితో ఆర్థిక లావాదేవీలు జరిపి వనపర్తికి బదిలీ చేశారని, విద్యార్థులకు అన్యాయం చేశారని ఆరోపిస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక అధ్వర్యంలో సతీష్ యాదవ్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేసారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ సిపిఎం నాయకులు బాల్ రెడ్డి మాట్లాడుతూ వీపనగండ్ల గ్రామంలోని బాలిక, బాలుర ప్రభుత్వ పాఠశాలల్లో కలిపి ఒక్కరే ఆంగ్ల మాధ్యమం అధ్యాపకుడుగా ఉన్నాడని, అతన్ని ఐదు మంది ఆంగ్ల అధ్యాపకులు ఉన్న వనపర్తి బాలుర పాఠశాలకు ఎలా పంపుతారని ప్రశ్నించారు. ఈ అక్రమ డిప్యూటేషన్ ను ఎత్తివేయకుంటే వనపర్తిలోని ప్రజా సంఘాలు, అఖిలపక్ష పార్టీలు విద్యార్థి సంఘాలు ఏకమై ఉద్యమం చేస్తుందని, అతను ఇప్పటికీ వనపర్తి లో 18 సంవత్సరాలు పనిచేశాడని తెలిపారు. రాజకీయ పార్టీలతో రాజకీయాలు చేస్తూ విద్యార్థులకు అందుబాటులో ఉండడని, ఎట్టి పరిస్థితులలో వనపర్తికి అతను వద్దని వనపర్తి ప్రజలు ఘంటాపదంగా చెప్పున్నారనీ అన్నారు. కావున మంత్రి, జిల్లా కలెక్టర్, వనపర్తి ఎమ్మెల్యే, ప్రణాళిక బోర్డు వైస్ చైర్మన్ అధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరుతున్నారనీ వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్, సిపిఎం నాయకులు బాల్ రెడ్డి, దేవేందర్, టిడిపి నాయకులు కొత్త గొల్ల శంకర్, టిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, సామాజిక కార్యకర్త గౌనికాడి యాదయ్య, ఐక్యవేదిక పట్టణ అధ్యక్షుడు రామస్వామి, కురుమూర్తి, రవి, ఇటుకూరి రంజిత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఫిర్యాదులపై పోలీసు అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించాలి

- సమస్యలు విన్న వెంటనే ఫోన్ ద్వారా అధికారులకు ఆదేశాలు జారి
- సోమవారం ప్రజావాణిలో 14 ఫిర్యాదుల స్వీకరణ - జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి ప్రతినిధి, జూన్ 30(సాక్ష్యం న్యూస్):** ప్రతి సోమవారం వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణిలో భాగంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి 14 మంది పిర్యాదుదారులు వివిధ సమస్యలపై నేరుగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదులు అందించారు. ఫిర్యాదు చేసిన ప్రతి ఫిర్యాదుపై వనపర్తి ఎస్పీ స్పందించి స్వయంగా ఫిర్యాదును పరిశీలించి సంబంధిత పోలీస్టేషన్ అధికారులకు తక్షణమే సదరు ఫిర్యాదులపై చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని అదేశాలు జారీ చేశారు. దీనితో ఫిర్యాదుదారులకు న్యాయం జరుగుతుందనే బరోసాను కలిగించే విధంగా జిల్లా ఎస్పీ చర్యలు తీసుకోవడంపై వచ్చిన ఫిర్యాదుదారులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రజావాణిలో మొత్తం 14 ఫిర్యాదుల్లో 8 భూతగాదాల ఫిర్యాదులు, 4 కుటుంబ తగదాల ఫిర్యాదులు, 2 పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయని తెలిపారు.



# ఐక్య ఉద్యమానికి జర్నలిస్టులు సిద్ధం కావాలి

- అవసరమైతే పెన్ డౌన్ సమ్మె - పేద జర్నలిస్టుల ఇళ్లపై 360 డిగ్రీ ప్రయోగం అవసరమా..?
- టి డబ్ల్యూ జె ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వాకిట వాకిట కుమార్






**మహబూబ్ నగర్ జూన్ 30(సాక్ష్యం న్యూస్):** నిరుపేద జర్నలిస్టుల కోసం జరుగుతున్న ఉద్యమం ఆగేది కాదని సమస్యలు పరిష్కారం అయ్యేవరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వాకిట అశోక్ కుమార్ అన్నారు. చిన్న, పెద్ద మధ్యతరహ ఎలక్ట్రానిక్ మీడియా ప్రింట్ మీడియా యూట్యూబ్ ఛానల్, కేబుల్ చానల్స్ మెయిన్ స్ట్రీమ్ ఛానల్స్ అనే తేడా లేకుండా అందరం కలిసి పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన అన్నారు. ఇప్పటి వరకే జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద టీ డబ్ల్యూ జే ఎఫ్ నిర్వహించిన రిలే నిరాహార దీక్షలు 8 వ రోజుకు చేరుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. అయితే ఉద్యమంలో ఇప్పటివరకు భాగస్వామ్యులైన అన్ని ప్రజాసంఘాలు కుల సంఘాలు జర్నలిస్ట్ సంఘాల నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 8వ రోజు రిలే నిరాహార దీక్షలో భాగంగా దివంగత జర్నలిస్టు నరసింహ సంస్మరణ సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ న్యాయవాది మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ బెక్కం జనార్ధన్ హాజరై నరసింహ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. జర్నలిస్ట్ లు అడుగుతున్నది ఇండ్లు, ఇండ్ల స్థలాలు అనే చిన్న కోరిక అని ప్రభుత్వం వెంటనే స్పందించి జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలన్నారు.

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండి విజయకుమార్ రాష్ట్ర కమిటీ సభ్యులు మొహమ్మద్ రఫీ, నేషనల్ కౌన్సిల్ సభ్యులు ఉమామహేశ్వరరావు, ఎం.డి మూయిజ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం గోపాల్, ఫెడరేషన్ ఫౌండర్ మంగళగిరి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దివంగత జర్నలిస్ట్ నరసింహ సంస్మరణ సభ నిర్వహించి ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన నిరసన దీక్షలో వాకిట అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని వివిధ విభాగాలకు చెందిన జర్నలిస్టులు అందరూ ఐక్య పోరాటాన్ని సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అవసరమైతే ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా అందరు కలిసి జేఏసీగా ఏర్పడి పెన్ డౌన్ సమ్మె నిర్వహించడానికి కూడా వెనుకాడ రాదని స్పష్టం చేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయకుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల న్యాయమైన ఇళ్ల సాధన డిమాండ్లపై జరుగుతున్న ఉద్యమానికి అన్ని వర్గాల ప్రజలు మద్దతు పలకాలని కోరారు. నిరాహార దీక్షలో భాగంగా ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఈ దీక్షలకు సంఘీభావంగా ఉద్యమం ఉధృతం అవుతుందని హెచ్చరించారు. మహబూబ్ నగర్ జర్నలిస్టులు చేస్తున్న న్యాయపరమైన డిమాండ్ల సాధనలో వాటిని పరిష్కరించాల్సిన పాలకులు ఈ చిన్న విషయాన్ని విస్మరించడం శోచనీయమన్నారు. ఈ దీక్షలో

జర్నలిస్ట్ నాయకులు ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు పసుపుల శ్రీనివాస్, ఆర్టీక్యూ న్యూస్ ఛానల్ ప్రతినిధి రమాకాంత్ రెడ్డి, డిడీ న్యూస్ ప్రతినిధి గోకులం రవి, ఎస్9 ఛానల్ ప్రతినిధి వెంకటేష్, ముందుచూపు ఎడిటర్ తిరుపతయ్య , త్రీ టీ టీవీ ప్రతినిధి రవి కుమార్, నిజం న్యూస్ ఛానల్ ప్రతినిధి బాలరాజు, ఎస్ టి ఆర్ ఛానల్ ప్రతినిధి నిరంజన్, తెలంగాణ కేసరి ప్రతినిధి కృష్ణ, క్యూ న్యూస్ ప్రతినిధి రాఘవేందర్, వీ5 టీవీ న్యూస్ ప్రతినిధి రాము, మిత్ర న్యూస్ ఛానల్ ప్రతినిధి ఎం.వి రమణ, విజయ తెలంగాణ ప్రతినిధి అనిల్ కుమార్ ఆరగిద్ద, ఎం ఏ ఆలీం, రామకృష్ణ, రఘు, ఆనంద్, భాస్కర రావు, సుకుమార్, వేణుగోపాల్ గౌడ్, ఎర్ర నరసింహం, ఎర్ర నర్సింలు, సతీష్, బాలరాజు, ఖాజా మైనుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

**ఉర్దూ జర్నలిస్టుల సంఘీభావం**
పేద జర్నలిస్టుల కోసం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు చేస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరానికి సోమవారం ఉర్దూ జర్నలిస్టుల సంఘం నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు. సీనియర్ జర్నలిస్టులో మొహమ్మద్ జాకీ, మోసిన్ పాషా ఖాదిరి పాల్గొని పేద జర్నలిస్టులకు ఇల్లు ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు.

**తెలంగాణ న్యూస్ పేపర్ అసోసియేషన్ (జాక్ ) సంఘీభావం..**
తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ చేస్తున్న దీక్షలకు తెలంగాణ న్యూస్ పేపర్ అసోసియేషన్( జాక్ )రాష్ట్ర అధ్యక్షుడు కే విజయరాజు సంఘీభావం. సంపూర్ణ మద్దతు పలికారు. ఇండ్లు ఇండ్ల స్థలాల కోసం జర్నలిస్టులు అడుగుతున్న న్యాయమైన డిమాండ్లు ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలన్నారు. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కూడా జర్నలిస్టులు స్వంత ఇండ్లు కూడా లేకుండా దుర్భర పరిస్థితిలో ఉన్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**ఎల్ హెచ్ పి ఎస్ మద్దతు:**
జర్నలిస్టుల నిరాహార దీక్ష శిబిరానికి సోమవారం లంబాడి హక్కుల పోరాట సమితి నాయకులు హాజరై సంపూర్ణ మద్దతు తెలిపారు. వీరి న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించే విధంగా అధికారులు ప్రజాప్రతినిధులు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో జరిగే ఉద్యమానికి గిరిజన సంఘాల ఆధ్వర్యంలో పూర్తి సంపూర్ణ సహకారం ఉంటుందని పేర్కొన్నారు.



# మరో రికార్డును బద్దలు కొట్టనున్న యశస్వి జైస్వాల్

జూలై 2 నుంచి బర్మింగ్‌హామ్‌లోని ఎడ్జ్‌బాస్టన్ వేదికగా భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య రెండవ టెస్ట్ ప్రారంభం కానుంది. శుభ్‌మన్ గిల్ సారథ్యంలోని జట్టు టెస్ట్ సిరీస్‌లో 0–1తో వెనుకంజలో ఉంది. తప్పులను నుంచి నేర్చుకుని, జట్టు రెండవ టెస్ట్‌లో విజయంతో కమ్ బ్యాక్ చేయాలని భావిస్తోంది. మొదటి టెస్ట్‌లో సెంచరీ సాధించిన యశస్వి జైస్వాల్ ప్రపంచ రికార్డు సృష్టించే దిశగా అడుగులు వేస్తున్నాడు. లీడ్స్ లో జరిగిన తొలి టెస్టు మొదటి ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 101 పరుగులు చేశాడు. కానీ రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 4 పరుగులు చేసి అవుటయ్యాడు. కానీ మంచి ఫామ్‌లో కనిపిస్తున్నాడు. ఇదే ఊపులో పాకిస్తాన్ మాజీ బ్యాటర్ షాహిద్ అఫ్రిది ప్రపంచ రికార్డును బద్దలు కొట్టడానికి సిద్ధంగా ఉన్నాడు. టెస్టు క్రికెట్లో అత్యంత వేగంగా 50 సిక్సర్లు బాదిన రికార్డు పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది పేరిట ఉంది. అతడు 46 ఇన్నింగ్స్‌లలో టెస్ట్ క్రికెట్‌లో 50 సిక్సర్లు బాదేశాడు. యశస్వి జైస్వాల్ విషయానికి వస్తే, భారత టెస్ట్ క్రికెట్‌లో 38 ఇన్నింగ్స్‌లలో 40 సిక్సర్లు కొట్టాడు. అతను 10 సిక్సర్లు కొడితే విధ్వంసకర బ్యాటర్ అఫ్రిది ప్రపంచ రికార్డును బద్దలుకొట్టి సరికొత్త లిఖించుకోవచ్చు. యశస్వి జైస్వాల్ టెస్ట్ రికార్డు ఇంగ్లండ్‌పై బాగానే ఉంది. అతను ఇప్పటివరకు 11 ఇన్నింగ్స్‌లలో 27 సిక్సర్లు కొట్టాడు. అతను ఒకే జట్టుపై అత్యధిక సిక్సర్లు కొట్టాడు. అతను రెండవ టెస్ట్‌లో కూడా 10 సిక్సర్లు కొట్టకపోయినా, అఫ్రిది రికార్డును బద్దలు కొట్టడానికి అవకాశం ఉంది. అఫ్రిది రికార్డును బద్దలు కొట్టాలంటే జైస్వాల్ తరువాత 7 ఇన్నింగ్స్‌లలో 10 సిక్సర్లు కొడితే సరి. టెస్ట్ క్రికెట్‌లో అత్యంత వేగంగా 50 సిక్సర్లు కొట్టిన రెండవ బ్యాటర్‌గా భారత మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఉన్నాడు. ఇటీవల టెస్ట్ క్రికెట్ నుండి హిట్ మ్యాన్ రిటైర్మెంట్ తీసుకున్నాడు. అతను 51 ఇన్నింగ్స్‌లలో 50 టెస్టు సిక్సర్లను చేరుకున్నాడు. మాజీ కెప్టెన్ రోహిత్‌ను యశస్వీ జైస్వాల్ దాటేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. జైస్వాల్ ఇప్పటివరకు టెస్టుల్లో 20 మ్యాచ్‌లలో 38 ఇన్నింగ్స్‌లలో 1903 పరుగులు చేశాడు. ఈ టెస్టులో రాణిస్తే అతను 2000 టెస్ట్ పరుగులు పూర్తి చేసుకుంటాడు. టెస్టుల్లో జైస్వాల్ ఇప్పటివరకు 5 సెంచరీలు, 10 అర్ధ సెంచరీలు సాధించాడు. భారత్ ఇంతకు ముందు ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 8 టెస్టులు ఆడగా, అందులో ఇంగ్లండ్ 7 గెలిచింది. 1 మ్యాచ్ డ్రాగా ముగిసింది. శుభ్‌మన్ గిల్ అండ్ టీమ్ ఈ టెస్ట్‌ను గెలిస్తే, ఈ స్టేడియంలో భారత్‌కు ఇదే తొలి విజయం కానుంది. తొలి టెస్టులో భారత్ నుంచి 5 శతకాలు నమోదైనా.. లోయర్ ఆర్డర్ అంతగా రాణించకపోవడం, కరుణ్ నాయర్, జడేజా బ్యాటింగ్ లో స్కోరు చేయకపోవడం జట్టుకు మైనస్ అయ్యాయి. బౌలింగ్ అటాక్ అంత స్ట్రాంగ్ గా కనిపించడం లేదు. జస్ప్రిత్ బుమ్రా పర్వాలేదనిపిస్తున్నాడు. రెండో టెస్టులో భారీ మార్పులతో టీమిండియా బరిలోకి దిగే అవకాశం కనిపిస్తోంది.

# డీపీఎల్ రెండో సీజన్ కోసం సన్నాహాలు

## అరంగేట్రం చేయనున్న కోహ్లీ, సెహ్వాగ్ వారసులు

ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2024లో ప్రారంభమైంది. ఇప్పుడు రెండో సీజన్ కోసం సన్నాహాలు ప్రారంభమయ్యాయి. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ 2025 వేలం శనివారం, జులై 5న జరగనుంది. ఢిల్లీ ప్రీమియర్ లీగ్ వేలం జాబితా చాలా ఆసక్తికరంగా ఉంది. వేలం జాబితాలో విరాట్ కోహ్లీ అన్న కొడుకు పేరు కూడా ఉంది. అంతే కాకుండా దిగ్గజ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ కొడుకులు కూడా వేలం కోసం రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. వీరేంద్ర సెహ్వాగ్ కొడుకు, విరాట్ కోహ్లీ అన్న కొడుకు పేరు కూడా ఆర్యవీర్ కావడం చాలా ఆసక్తికరమైన విషయం. 15 ఏళ్ల ఆర్యవీర్ కోహ్లీ.. విరాట్ కోహ్లీ అన్నయ్య వికాస్ కోహ్లీ కొడుకు.



ఆర్యవీర్ ఒక లెగ్ స్పిన్ బౌలర్. ఆర్యవీర్ కోహ్లీ విరాట్ కోహ్లీ చిన్ననాటి కోచ్ రాజ్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో వెస్ట్ ఢిల్లీ క్రికెట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నాడు. ఆర్యవీర్ కోహ్లీని వేలం జాబితాలోని కేటగిరీ సీలో ఉంచారు. గత సీజన్‌లో ఆర్యవీర్ కోహ్లీ ఢిల్లీ అండర్–16 జట్టు కోసం నామినేట్ చేయబడింది. ఢిల్లీ క్రికెట్‌లో నామినేట్ అయిన ఆటగాళ్లు 30 మందితో కూడిన తుది జట్టులో స్థానం సంపాదించిన వారు. అదే విధంగా వీరేంద్ర సెహ్వాగ్ 17 ఏళ్ల కొడుకు ఆర్యవీర్ సెహ్వాగ్ కూడా వేలం జాబితాలో ఉన్నాడు. అతడిని కేటగిరీ బీలో ఉంచారు. ఆర్యవీర్ సెహ్వాగ్ ఢిల్లీ అండర్–19 జట్టు తరఫున ఆడాడు. ఆర్యవీర్ సెహ్వాగ్ మేఘాలయపై 297 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వీరేంద్ర సెహ్వాగ్ చిన్న కొడుకు వేదాంత్ సెహ్వాగ్‌ను కూడా కేటగిరీ బీలో ఉంచారు. వేదాంత్ ఢిల్లీ తరఫున అండర్–16 క్రికెట్ ఆడాడు. ఈ సారి ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో మొత్తం 8 జట్లు పాల్గొననున్నాయి. గత సీజన్‌తో పోలిస్తే ఈ సారి ఢిల్లీ ప్రీమియర్ లీగ్‌లో 2 కొత్త జట్లు ప్రవేశించనున్నాయి. ఈ 8 జట్ల పేర్లు ఈస్ట్ ఢిల్లీ రైడర్స్, నార్త్ ఢిల్లీ స్ట్రైకర్స్, వెస్ట్ ఢిల్లీ లయన్స్, సౌత్ ఢిల్లీ సూపర్ స్టార్స్, పురానీ ఢిల్లీ 6, సెంట్రల్ ఢిల్లీ కింగ్స్.. 2 కొత్త జట్ల పేర్లు అవుటర్ ఢిల్లీ, న్యూ ఢిల్లీగా ఉన్నాయి.




# కేశవ్ మహరాజ్ డబుల్ సెంచరీ

ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 628 వికెట్లు తీసిన సౌతాఫ్రికా స్టార్ స్పిన్నర్ కేశవ్ మహరాజ్ అరుదైన ఘనతను సాధించాడు. టెస్ట్ ఫార్మాట్‌లో 200 వికెట్లు తీసి ఔరా అనిపించాడు. ఈ ఘనత సాధించిన దక్షిణాఫ్రికా తరఫున తొలి బౌలర్‌గా నిలిచాడు. దక్షిణాఫ్రికా, జింబాబ్వే మధ్య జరిగిన తొలి టెస్టులో ఈ స్పిన్నర్ చరిత్ర సృష్టించాడు. తొలి ఇన్నింగ్స్‌లో 418/9 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసిన దక్షిణాఫ్రికా, అద్భుతమైన బౌలింగ్ ద్వారా రెండో రోజు జింబాబ్వేను 251 పరుగులకు ఆలౌట్ చేసి 167 పరుగుల భారీ ఆధిక్యాన్ని సంపాదించింది. టెంబా బావుమా గాయపడటంతో దక్షిణాఫ్రికా కెప్టెన్‌గా కేశవ్ మహరాజ్ ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్లు తీసి మహరాజ్ పెద్ద రికార్డు సృష్టించాడు. వియాన్ ముల్డర్ నాలుగు వికెట్లు తీసి జింబాబ్వే పతనాన్ని శాసించాడు. అరంగేట్రం చేసిన కోడి యూసుఫ్, కేశవ్ మహరాజ్ చెరో 3 వికెట్లు పడగొట్టారు. ఈ వికెట్లతో, కేశవ్ మహరాజ్ టెస్ట్ క్రికెట్‌లో డబుల్ సెంచరీ వికెట్లు పూర్తి చేశాడు. అతను టెస్టుల్లో 200 వికెట్లు పూర్తి చేశాడు. దక్షిణాఫ్రికా తరఫున ఈ ఘనత సాధించిన దేశం నుండి మొదటి స్పిన్నర్ అయ్యాడు. మహరాజ్ 16.4 ఓవర్లలో 70 పరుగులకు 3 వికెట్లు పడగొట్టాడు. దక్షిణాఫ్రికా తరఫున టెస్ట్ చరిత్రలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా ఇప్పటికే నిలిచాడు. కేశవ్ మహరాజ్ హనుమాన్ భక్తుడు. వికెట్ తీసిన ప్రతిసారి అతడు దేవుడిని మొక్కడం ఆనవాయితీ. 2016లో ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ మ్యాచ్‌లో మహరాజ్ తన అరంగేట్రం చేశాడు. అప్పటి నుండి ఈ ఫార్మాట్‌లో క్రమం తప్పకుండా ఆడుతున్నాడు. ఫస్ట్-క్లాస్ క్రికెట్‌లో చాలా కాలం పాటు కష్టపడి పనిచేసిన తర్వాత, అతనికి జాతీయ జట్టులో అవకాశం లభించింది. ఈ ఫార్మాట్‌లో అతడు 628 వికెట్లు సాధించాడు. దక్షిణాఫ్రికా అత్యుత్తమ స్పిన్నర్. వికెట్ల పరంగా దక్షిణాఫ్రికాకు చెందిన రెండవ అత్యంత విజయవంతమైన స్పిన్నర్ హ్యూ టేఫీల్డ్. ఈ జాబితాలో పాల్ ఆడమ్స్ మూడవ స్థానంలో ఉన్నారు. పాల్ హారిస్, నిక్కీ బోజే నాలుగు, ఐదవ స్థానంలో ఉన్నారు.

# కోహ్లీ రికార్డుపై కన్నేసిన పంత్..

ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో, రిషబ్ పంత్ వరుసగా రెండు సెంచరీలు సాధించి అద్భుతమైన ఆటను కనబరిచాడు. 5 మ్యాచ్‌ల సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో అద్వితీయ స్కోరు సాధించిన తర్వాత, ఇప్పుడు మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ రికార్డును బద్దలు కొట్టే అవకాశం అతనికి ఉంది. ఇంగ్లాండ్‌తో జరిగిన రెండో మ్యాచ్‌లో రిషబ్ పంత్ సెంచరీ సాధిస్తే కోహ్లీ రికార్డు బ్రేక్ అవుతుంది. ఇంగ్లండ్‌పై అత్యధిక సెంచరీలు చేసిన టెస్ట్ రికార్డు ప్రమాదంలో ఉంది. భారత టెస్ట్ వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ విరాట్ కోహ్లీ పెద్ద రికార్డును దృష్టిలో ఉంచుకుని ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లోకి అడుగుపెడతాడు. లీడ్స్ టెస్ట్‌లో రెండు ఇన్నింగ్స్‌లలో సెంచరీలు సాధించిన తర్వాత, రెండవ మ్యాచ్‌లో కూడా అతని నుండి ఇలాంటి ఆట ఆశించబడుతుంది. అయితే, ఈ సెంచరీ ఇన్నింగ్స్ భారత జట్టుకు విజయాన్ని అందించలేకపోయింది. 371 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించిన ఆతిథ్య ఇంగ్లాండ్ గెలిచింది. ఇంగ్లాండ్‌పై టెస్టుల్లో భారతదేశం తరఫున అత్యధిక సెంచరీలు (ఐదు) చేసిన రెండవ ఆటగాడిగా కోహ్లీ ఉన్నాడు. పంత్ ఇంగ్లాండ్ పై ఐదు టెస్ట్ సెంచరీలు కూడా చేశాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పంత్ మరో సెంచరీ



చేస్తే, అతను కోహ్లీని మించిపోతాడు. 5 మ్యాచ్‌ల సిరీస్‌కు భారత జట్టు ఎంపిక కావడానికి ముందే విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇప్పుడు అతను ఈ ఫార్మాట్‌లో ఆడటం కనిపించదు. ఇంగ్లాండ్‌పై టెస్టుల్లో అత్యధిక సెంచరీలు చేసిన భారత ఆటగాళ్లలో అతను మహ్మద్ అజారుద్దీన్‌తో చేరతాడు. అదే సమయంలో, టీమ్ ఇండియా కొత్త టెస్ట్ కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ కూడా ప్రత్యేక రికార్డును సాధించడానికి దగ్గరగా ఉన్నాడు. అతను మరో సెంచరీ సాధిస్తే, ఇంగ్లాండ్ గడ్డపై భారత కెప్టెన్‌గా అత్యధిక సెంచరీలు సాధించిన ఆటగాళ్లలో అతను చేర్చబడతాడు. గిల్ తన పేరు మీద రెండు టెస్ట్ సెంచరీలు కలిగి ఉంటాడు. కోహ్లీ మరియు మహ్మద్ అజారుద్దీన్ తర్వాత ఇంగ్లాండ్‌లో రెండు సెంచరీలు సాధించిన భారత కెప్టెన్ అవుతాడు. తొలి టెస్టులో టీమిండియా రెగ్యులర్ స్పిన్నర్ లేకుండానే బరిలోకి దిగింది. అయితే రెండో టెస్టులో మాత్రం ప్రధాన స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌కు అవకాశం ఇస్తారని సమాచారం. అందులోనూ ఎడ్జ్ బాస్టన్ పిచ్‌పై టర్న్ లభిస్తుంది. దాంతో కుల్దీప్ యాదవ్ రాణించే అవకాశం ఉంది. అతడితో పాటు అర్ష్‌దీప్ సింగ్‌ను కూడా తుది జట్టులోకి తీసుకునే అవకాశం ఉందని సమాచారం. అయితే అర్ష్‌దీప్ సింగ్ ను బుమ్రా స్థానంలో తీసుకుంటారా? లేదంటే మరో ప్లేయర్‌ను తప్పించి తీసుకుంటారా? అనేది తెలియాల్సి ఉంది. బుమ్రాకు రెండో టెస్టు నుంచి విశ్రాంతి కల్పిస్తారని జోరుగా ప్రచారం జరుగుతుంది. అయితే అతడు నెట్స్‌లో బౌలింగ్ ప్రాక్టీస్ చేశాడు. ఇక పిచ్ విషయానికి వస్తే.. నాలుగో ఇన్నింగ్స్ కష్టంగా ఉంటుంది. టాస్ గెలిచిన జట్టు బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇక్కడ నాలుగు ఇన్నింగ్స్‌ల సగటును చూస్తే.. తొలి ఇన్నింగ్స్‌లో 310 పరుగులు.. రెండో ఇన్నింగ్స్ లో 280 పరుగులు.. మూడో ఇన్నింగ్స్‌లో 230 నుంచి 250 పరుగులు.. నాలుగో ఇన్నింగ్స్‌లో 170 నుంచి 200 పరుగుల మధ్య ఉంది.

## సిక్స్ కొట్టి అక్కడే కుప్పకూలిన ఆటగాడు

ఈ మధ్య కాలంలో గుండెపోటుతో చనిపోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూ పోతుంది. వయస్సుతో తేడా లేకుండా ఈ మహ్మమారికి బలవుతున్నారు చాలా మంది. తాజాగా శుక్రవారం జూన్ 27న సినీ నటి షెఫాలీ జారీవాలా (42) కూడా గుండెపోటు కారణంగా మరణించారు. ఆమె మరణంతో బాలీవుడ్ సినీ పరిశ్రమలో తీవ్ర విషాదం నెలకొంది. అయితే ఈమె మరణం నుంచి ప్రజలు ఇంకా తేరుకోక ముందే.. ఇలాంటి మరో ఘటన వెలుగు చూసింది. తాజాగా ఓ యువకుడు క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో కిందపడి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాకి చెందిన హర్‌జిత్ సింగ్ అనే యువకుడు ఫ్రెండ్స్‌తో కలిసి గురుహర్ సహాయ్ డీఏవీ స్కూల్ మైదానంలో క్రికెట్ ఆడేందుకు వెళ్లాడు. అయితే మ్యాచ్‌లో భాగంగా హర్‌జిత్ సింగ్ బ్యాటింగ్ చేస్తున్నాడు. ఈ క్రమంలో బౌలర్ వేసిన ఓ బంతిని భారీ సిక్సర్‌గా మలిచాడు. అయితే సిక్స్ కొట్టిన వెంటనే అతను పిచ్ నుంచి కొంచెం ముందుకు వెళ్లి బ్యాట్‌ను కింద పెట్టి అక్కడే కూర్చుండిపోయాడు. కాసేపు అలాగే కూర్చున్న తర్వాత అక్కడే పిచ్‌పై పడిపోయాడు. ఆది గమనించిన నాన్–స్ట్రైకర్‌గా ఉన్న మరో ఆటగాడు పరిగెత్తుకుంటూ అతని వద్దకు వచ్చి ఎమైందని అడిగగా హర్‌జిత్ సింగ్ స్పందించలేదు.

# ఒకే ఫార్మాట్ కు వీడ్కోలు పలికా..

2024 టీ20 ప్రపంచ కప్ గెలిచి జూన్ 29 నాటికి భారత్ ఏడాది పూర్తి చేసుకుంది. బార్బడోస్‌లో జరిగిన ఫైనల్‌లో దక్షిణాఫ్రికాను ఓడించి, 17ఏళ్ల తర్వాత టీ20 ప్రపంచ కప్‌ను గెలుచుకుంది. భారత జట్టు ప్రస్తుతం టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న సంగతి తెలిసిందే. ఇంగ్లాండ్ పర్యటనలో ఉన్న భారత ఆటగాళు ఈ సందర్భాన్ని కేక్ కట్ చేసి హ్యాపీగా సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ విజయ వార్షికోత్సవ వేడుకలో రిషబ్ పంత్ రవీంద్ర జడేజా రిటైర్మెంట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇప్పుడది నెట్టింట్లో వైరల్ గా మారింది. ఈ వేడుక వీడియోను బీసీసీఐ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ వీడియో ప్రకారం.. అందులో రెండు కేకులు ఆర్డర్ చేశారు. 1 నిమిషం 10 సెకన్ల వీడియోలో, టీ20 విజేత కెప్టెన్ రోహిత్ శర్మ అక్కడ లేకపోవడంతో మొదట్లో ఏ ఆటగాడు కేక్ కట్ చేయడానికి ముందుకు రాకపోవడాన్ని మనం చూడవచ్చు. అప్పుడు టోర్నమెంట్‌లో అత్యధికంగా 17 వికెట్లు తీసిన అర్ష్‌దీప్ సింగ్ ముందుకు వచ్చాడు. కానీ బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అని గుర్తు చేసిన వెంటనే, బుమ్రా, సిరాజ్ కలిసి కేక్ కట్ చేశారు.



దీని తర్వాత ఆటగాళ్లందరూ ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ సందడి చేశారు. అంతేకాదు బౌలింగ్ కోచ్ టి దిలీప్‌కు తినిపించారు. అయితే ఈ వీడియోలోని ఒక ఫన్నీ సన్నీవేశాం చోటుచేసుకుంది. బుమ్రా, పంత్ జడేజాకు కేక్ తినిపించి హ్యాపీ రిటైర్మెంట్ అని చెప్పారు. దానికి జడేజా నవ్వుతూ తాను ఒకే ఫార్మాట్ కు వీడ్కోలు పలికానంటూ స్పష్టం చేశారు. ప్రపంచ కప్ గెలిచిన తర్వాత, జడేజా, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ %u%20 ఫార్మాట్ నుండి రిటైర్ అయ్యారు. రోహిత్ , కోహ్లీ ఇప్పుడు టెస్ట్ క్రికెట్ నుండి కూడా రిటైర్ అయిన సంగతి తెలిసిందే. అయితే తాను ఒకే ఫార్మాట్ నుండి రిటైర్ అయ్యానని పంత్ చేసిన ప్రకటనకు జడేజా నవ్వుతూ సమాధానం ఇచ్చారు. ఈ ముగ్గురితో పాటు భారత జట్టు కోచ్ రాహుల్ ద్రవిడ్ కూడా టీం ఇండియా పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. మొత్తానికి ఈ ఫన్నీ వీడియో కాస్త నెట్టింట్లో వైరల్ అవుతోంది. కాగా భారత్–ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న ఐదు టెస్ట్‌ల సిరీస్‌లో రెండో మ్యాచ్ జూలై 2 నుండి ఎడ్జ్‌బాస్టన్‌లో జరగనుంది. తొలి మ్యాచ్‌లో ఓడిపోయిన తర్వాత భారత్ 0–1తో వెనుకబడి ఉంది. ప్పుడు రెండో టెస్ట్‌ను గెలవడం ద్వారా సిరీస్‌ను సమం చేయడానికి ప్రయత్నిస్తుంది. అయితే, ఇప్పటివరకు ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగిన 7 మ్యాచ్‌లలో భారత్ ఒక్కసారి కూడా గెలవలేదు, కాబట్టి టీమ్ ఇండియా దాని కొత్తకెప్టెన్ శుభ్‌మాన్ గిల్ డబుల్ సవాలును ఎదుర్కోవలసి ఉంటుంది.

# ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌కు సాయి సుదర్శన్ దూరం!!

టెండూల్కర్–ఆండర్సన్ ట్రోఫీ భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతోంది. ఈ సిరీస్‌లోని విఫలమైంది. ఆ తర్వాత రెండవ మ్యాచ్ ఎడ్జ్‌బాస్టన్‌లో జరగనుంది. ఎడ్జ్‌బాస్టన్‌లో జరిగే ఈ కోచ్ గౌతమ్ గంభీర్ తన ప్రత్యేక ఆటగాడికి అవకాశం ఇవ్వడం ద్వారా చరిత్రను మార్చడానికి సాయి సుదర్శన్‌కు ప్లేయింగ్–11 నుంచి తప్పించే ఛాన్స్ ఉంది. సాయి సుదర్శన్ తన తొలి



మొదటి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు ఇంగ్లాండ్ గెలిచింది. ఆ తర్వాత ఇంగ్లీష్ జట్టు సిరీస్‌లో 1–0తో ఆధిక్యంలో ఉంది. లీడ్స్‌లో జరిగిన మొదటి మ్యాచ్‌లో సాయి సుదర్శన్ టీమ్ ఇండియా తరఫున అరంగేట్రం చేశాడు. కానీ, రెండు ఇన్నింగ్స్‌లలోనూ అతను మ్యాచ్‌లో సాయి సుదర్శన్‌ను తొలగించే అవకాశం ఉంది. యువ బ్యాట్స్‌మన్ స్థానంలో మాజీ క్రికెటర్ కొడుకుకు ఆడే అవకాశం లభించవచ్చు. ఎడ్జ్‌బాస్టన్‌లో ఇప్పటివరకు టీమ్ ఇండియా ఒక్క టెస్ట్ మ్యాచ్ కూడా గెలవలేదు. ఇటువంటి పరిస్థితిలో, ప్రధాన ప్రయత్నించవచ్చు. భారత్, ఇంగ్లాండ్ మధ్య 5 మ్యాచ్‌ల సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో భారత జట్టు 5 వికెట్ల తేడాతో ఓడిపోయింది. ఇప్పుడు భారత జట్టు ఎడ్జ్‌బాస్టన్‌లో ఆడటానికి సిద్ధంగా ఉంది. భారత జట్టు ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ మ్యాచ్‌లో ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయాడు. లీడ్స్ మైదానంలో జరిగిన మొదటి ఇన్నింగ్స్‌లో నాల్గవ బంతికి అతను సున్నా వద్ద ఔటయ్యాడు. రెండవ ఇన్నింగ్స్‌లో కూడా అతను 48 బంతుల్లో 30 పరుగులు మాత్రమే చేశాడు. ఈ ఇన్నింగ్స్‌లో సాయి 4 ఫోర్లు కొట్టాడు. అతనికి నంబర్–3 స్థానంలో బ్యాటింగ్ చేసే అవకాశం లభించింది. కానీ త్వరగా అవుట్ కావడంతో, జట్టుపై ఒత్తిడి పెరిగింది. దీని కారణంగా సాయి సుదర్శన్‌ను ఎడ్జ్‌బాస్టన్‌లో ప్లేయింగ్–11 నుంచి తొలగించవచ్చని చెప్పవచ్చు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓపెనర్ సాయి సుదర్శన్ స్థానంలో ఇండియా ఎ కెప్టెన్‌గా ఉన్న అభిమన్యు ఈశ్వరన్‌కు గౌతమ్ గంభీర్ అవకాశం ఇవ్వవచ్చు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల్లో అభిమన్యు ఈశ్వరన్ రెండు హాఫ్ సెంచరీలు సాధించాడు. ఇంగ్లాండ్ లయన్స్‌తో జరిగిన రెండవ అనధికారిక మ్యాచ్‌లో, ప్రతికూల పరిస్థితుల్లో 92 బంతుల్లో 80 పరుగులు చేశాడు. కానీ, ఆ తర్వాత అతను డెహ్రాడూన్‌లో భూమిని కొని క్రికెట్ స్టేడియం నిర్మించాడు. దానికి తన కొడుకు పేరు మీద అభిమన్యు క్రికెట్ అకాడమీ అని పేరు పెట్టాడు. ఒక ఇంటర్వ్యూలో, అభిమన్యు ఈశ్వరన్ తండ్రి, "నేను డెహ్రాడూన్‌లో వార్తాపత్రికలు పంపిణీ చేసేవాడిని, ఐస్ క్రీం అమ్మేవాడిని. నేను %జూా% డిగ్రీ పూర్తి చేసినప్పుడు, క్రీడకు ఏదైనా తిరిగి ఇవ్వాలనుకున్నాను. దేవుడు నాకు క్రికెట్ ఆడే కొడుకును ఇవ్వడం నా అదృష్టం" అని చెప్పుకొచ్చాడు. గత కొన్ని సిరీస్‌లకు అభిమన్యు ఈశ్వరన్‌కు టెస్ట్ జట్టులో అవకాశం లభించింది. కానీ, అతనికి అరంగేట్రం చేసే అవకాశం రాలేదు. లీడ్స్ టెస్ట్‌లో అభిమన్యు కంటే ముందు సాయి సుదర్శన్‌కు అవకాశం ఇచ్చినందుకు కెప్టెన్ గిల్, ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ సోషల్ మీడియాలో చాలా ట్రోల్ అయ్యాడు. కానీ, ఇప్పుడు అతనికి ఎడ్జ్‌బాస్టన్‌లో అవకాశం లభించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఇంగ్లాండ్ పర్యటనకు ఎంపికైన జట్టులో, అభిమన్యు ఈశ్వరన్ అత్యధిక ఫస్ట్ క్లాస్ సెంచరీలు సాధించాడు. అతను 103 మ్యాచ్‌ల్లో 7841 పరుగులు చేశాడు. ఈ సమయంలో, అతను 27 సెంచరీలు, 31 హాఫ్ సెంచరీలు చేశాడు. అతని సగటు 48.70. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో కరుణ్ నాయర్ 24 సెంచరీలు సాధించగా, కేఎల్ రాహుల్ 19 సెంచరీలు, సాయి సుదర్శన్ 7 సెంచరీలు సాధించారు.

ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్ బరిలో నిలిచే టీమిండియా ప్రాబబుల్ ప్లేయింగ్ 11:

కేఎల్ రాహుల్, యశస్వీ జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, శుభమన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్/వికెట్ కీపర్), రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, మహ్మద్ సిరాజ్, జస్‌ప్రీత్ బుమ్రా, ప్రసిద్ధ్ కృష్ణ.

# 'కన్నప్ప' అద్భుతంగా ఉంది..

## మైల్ స్టోన్ చిత్రం అవుతుంది.. ప్రత్యేక ప్రదర్శనలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

విష్ణు మంచు 'కన్నప్ప' చిత్రానికి అన్ని చోట్లా పాజిటివ్ టాక్ వచ్చిన సంగతి తెలిసిందే. ఇక మౌత్ టాక్ పాజిటివ్‌గా ఉండటంతో రోజు రోజుకీ కలెక్షన్స్ పెరుగుతున్నాయి. అన్ని చోట్లా హౌస్ ఫుల్ బోర్డులు పడుతున్నాయి. ఈ క్రమంలో కన్నప్ప సినిమాను రాజకీయ ప్రముఖులు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్ వంటి వారు ఆదివారం రాత్రి ప్రత్యేకంగా వీక్షించారు. వీరితో పాటుగా మోహన్ బాబు, విష్ణు వంటి వారు కూడా ఈ స్పెషల్ స్క్రీనింగ్‌లో సందడి చేశారు.

'కన్నప్ప' చిత్రాన్ని వీక్షించిన అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క మాట్లాడుతూ .. ''కన్నప్ప' చిత్రం ఊహకు మించి ఉంది. అర్జునుడిగా, తిన్నడిగా, కన్నప్పగా విష్ణు అద్భుతంగా నటించారు. ఇంత గొప్ప చిత్రం నిర్మించిన మోహన్ బాబు గారికి అభినందనలు. కథ, కథనం, విజువల్స్, యాక్టింగ్ అన్ని ఇలా గొప్పగా అనిపించాయి. ఇదొక మైల్ స్టోన్ చిత్రం అవుతుంది' అని అన్నారు.

సినిమాటోగ్రఫీ మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ .. 'చాలా రోజుల తరువాత మంచి చిత్రాన్ని చూశాను. ఇంత గొప్ప చిత్రాన్ని నిర్మించిన మోహన్ బాబు గారికి, విష్ణుకి ధన్యవాదాలు. శివ భక్తులంతా పరవశించి పోయేలా మూవీని తీశారు. మేం అంతా కలిసి ఈ మూవీని చూసి ఎంతో ఆనందించాం. మన కథను అందరికీ తెలిసేలా చేయాలి. ఇలాంటి చిత్రాల్ని అప్పుడప్పుడు అయినా తీయాలని సినిమాటోగ్రఫీ మినిస్టర్‌గా నేను అందరినీ కోరుతున్నాను' అని అన్నారు.



# ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉన్న విజువల్ బ్యూటీ మూవీ "తమ్ముడు" - డైరెక్టర్ శ్రీరామ్ వేణు

"సంక్రాంతికి వస్తున్నాం" బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో వస్తున్న మరో సూపర్ హిట్ మూవీ "తమ్ముడు". నితిన్ హీరోగా దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీరామ్ వేణు దర్శకత్వం వహిస్తున్నారు. లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. "తమ్ముడు" సినిమా జూలై 4న వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. ఈ నేపథ్యంలో మూవీ హైలైట్స్ ను ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో తెలిపారు డైరెక్టర్ శ్రీరామ్ వేణు.

– "తమ్ముడు" సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ తో పాటు డిఫరెంట్ లేయర్స్ ఉంటాయి. ట్రైలర్ లో కథ ఎలా ఉండబోతుందో చెప్పాం. సెన్సార్ వాళ్లు కొన్ని కట్స్ చెప్పారు. మేము ఆ కట్స్ వద్దు అనుకున్నాం. ఒప్పుకుంటే యు బై ఎ సర్టిఫికెట్ ఇచ్చేవాళ్లు. సినిమాలోని ఎస్సెన్స్ ను సరిగ్గా ప్రేక్షకుల దగ్గరకు తీసుకెళ్లాలనే కట్స్ లేకుండా ఎ సర్టిఫికెట్ తీసుకున్నాం. ఇది మా అందరి ఉమ్మడి నిర్ణయం. దిల్ రాజు గారు ఒక్కరే ఈ డెసిషన్ తీసుకోలేదు. సినిమాలో అంతగా హింస లేదు. కొత్తగా వచ్చిన సెన్సార్ ఆఫీసర్స్ స్ట్రిక్ట్ గా ఉన్నారు. వాళ్లనూ తప్పు పట్టలేం. వారి గైడ్ లైన్స్ ప్రకారం వర్క్ చేస్తుంటారు.

– ఈ కథలో హీరోతో పాటు ఐదుగురు లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ, స్వసిక విజయన్, దిత్య ముఖ్యమైన పాత్రలు చేశారు. హీరో అంటే ఇంత లెంగ్త్ ఉండాలి అనేది "తమ్ముడు"లో ఉండదు. హీరోతో పాటు ఐదుగురు వుమెన్ క్యారెక్టర్స్ బలంగా ఉంటాయి. విక్రమ్ లో కమల్ హాసన్ గారి క్యారెక్టర్ కథలో ఎలా ట్రావెల్ అవుతుందో అలా మా మూవీలోనూ ఉంటుంది. కథ ప్రకారమే తమ్ముడు టైటిల్ పెట్టాం.

– "తమ్ముడు" కథ విని దిల్ రాజు గారు బడ్జెట్ గురించి ఆలోచించకుండా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. అంతకుముందు మా కాంబోలో ఐకాన్ మూవీ కోసం



వర్క్స్ చేసుకున్నాం. ఆ తర్వాత ఈ మూవీ స్టార్ట్ చేశాం. ఈ కథకు సెట్ అయ్యే హీరో కోసం సెర్చ్ జరిగింది. నితిన్ బాగుంటాడని తీసుకున్నాం. ఓ దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ స్ఫూరితో "తమ్ముడు" కథను సిద్ధం చేసుకున్నా.

– లయ గారి పాత్ర కోసం ఒకప్పటి స్టార్ హీరోయిన్ ఒకరికి కథ చెప్పాను. ఆమెకు స్టోరీ, క్యారెక్టర్ నచ్చింది కానీ తన పర్సనల్ రీజన్స్ వల్ల నటించలేదు. అయితే మరోసారి ఇలాంటి క్యారెక్టర్ వస్తే తప్పకుండా నటిస్తానని చెప్పింది. ఆ తర్వాత లయ గారు ప్రాజెక్ట్ లోకి వచ్చారు. ఆమెది ఈ మూవీలో 90 డేస్ క్యారెక్టర్. తను బాగా సపోర్ట్ చేసి మూవీ ఫినిష్ చేసింది.

– మన సినిమాల్లో ఫైట్స్ త్వరగా వచ్చి వెళ్తుంటాయి. మా సినిమాలో ఫైట్స్ ను ఎపిసోడ్స్ ఫీల్ ఉండేలా రూపొందించాం. ఈ ఫైట్ సీక్వెన్సులు మంచి ఇంపాక్ట్ ఉంటాయి. కథను కాంప్రమైజ్ కాకుండా తెరకెక్కించాలనే ప్రయత్నిస్తుంటాను. ఒక్కో దర్శకుడికి ఒక్కో మార్క్ ఉంటుంది. నా స్క్రిప్ట్స్ లో ఫీమేల్ క్యారెక్టర్స్ కు ఎక్కువ ఇంపార్టెన్స్ ఉంటుంది. ఇప్పటిదాకా అలా చేస్తూ వచ్చాను. నెక్ట్స్ సినిమాకు ఎలా ఉంటుందో చెప్పలేను.

– బడ్జెట్, క్రియేటివ్ పరంగా దిల్ రాజు గారు "తమ్ముడు" మూవీ బాధ్యత మొత్తం నాకే అప్పగించారు. సినిమా మొత్తం కంప్లీట్ అయ్యాక ఆయనకు చూపించాం. ఆయన ఎక్స్‌పీరియన్స్ ప్రకారం కొన్ని సజెషన్స్ ఇచ్చారు. వాటిని ఇన్ క్లూడ్ చేసి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నాం. 8 నెలల్లో ఈ సినిమాను కంప్లీట్ చేయాలనుకున్నాం కానీ రెండేళ్లు పట్టింది. అయినా మేము ముందు అనుకున్న బడ్జెట్ లోనే మూవీ ఫినిష్ చేశాం.

– "తమ్ముడు" ప్రమోషన్స్ లో అందరూ పాల్గొంటున్నారు. పోస్ట్ ప్రొడక్షన్ బిజీ వల్ల నేను ఎక్కువగా పార్టిసిపేట్ చేయలేకపోతున్నా. ప్రమోషన్స్ కు డైరెక్టర్స్ లీడ్ తీసుకోవడం అనేది ఇప్పుడు ట్రెండ్ గా మారింది. మేమూ అదే ఫాలో అవుతున్నాం. ఒక గర్వం నిలబడటానికి జరిగిన యుద్ధమే తమ్ముడు మూవీ. బ్రదర్ సిస్టర్ సెంటిమెంట్ ప్రధానంగా కథలో ఉన్నా అనేక లేయర్స్ తో మూవీ సాగుతుంది. మా పాప దిత్య ఈ చిత్రంలో ఒక కీ రోల్ చేసింది. ఈ సినిమా కోసం మూడు ఆడిషన్స్ లో పాల్గొంది. తను ఈ సినిమా కోసం 70 రోజులు షూటింగ్ చేసింది.

– మిగతా స్పోర్ట్స్ కంటే ఆర్చరీకి మెంటల్ గా, ఫిజికల్ గా చాలా స్ట్రాంగ్ గా, ఏకాగ్రతతో ఉండాలి. గాలి వచ్చే దిశను, వేగాన్ని కూడా అంచనా వేయగలగాలి. విలువిద్య చాలా పురాతనమైనది, రాముడు, అర్జునుడి కాలం నుంచీ చూస్తున్నాం. ఆర్చరీని కథలో ఇన్ క్లూడ్ చేయాలని చాలా రోజులుగా అనుకున్నాం. "తమ్ముడు"లో కుదిరింది. ఆర్చరీ ట్రైనర్ తో నితిన్ కు 15 డేస్ ట్రైనింగ్ ఇప్పించాం. ఫారెస్ట్ లో షూటింగ్ చేసినప్పుడు అందరికీ గాయాలు అయ్యాయి. రోడ్లు సరిగ్గా లేక, వెహికిల్స్ అక్కడి దాకా వెళ్లలేక ఇబ్బందులు పడ్డాం. ఈ మూవీకి సేదు, సమీర్ రెడ్డి, గుహన్ కెమెరామెన్స్ గా పనిచేశారు. ఏ కెమెరామెన్ వచ్చినా నా దగ్గరున్న విజువల్ టెంప్లేట్ తో "తమ్ముడు" మూవీ విజువల్ గా బ్యూటిఫుల్ గా తెరకెక్కించాం.

– కాంతార చూశాక సప్తమిగౌడ మా మూవీలోని క్యారెక్టర్ కు బాగుంటుందని అనిపించి తీసుకున్నాం. తను బాగా పర్ ఫార్మ్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ అజనీష్ లోకనాథ్ చాలా టాలెంటెడ్. మా మూవీకి మంచి బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఇచ్చారు. థియేటర్ లో ఆయన వర్క్ చూస్తారు. నిడివి పరంగా చూస్తే నేను ఎక్కువ లెంగ్త్ షూటింగ్ చేయను. ఈ సినిమాలో ల్యాగ్ ఉండదు. రాజు గారు సినిమా చూశాక ఎక్కడా కట్స్ చెప్పలేదు.

– నా ప్రతి సినిమా ఒక కొత్త జానర్ లో ఉంటుంది. నేనెప్పుడూ జానర్ రిపీట్ చేయలేదు. నా నెక్ట్స్ మూవీ ఐకాన్ ఉంటుందా, లేక మరో మూవీ ఉంటుందా అని తర్వాత చెప్తా. మలయాళం నుంచి ఒక యాక్టర్ ను తీసుకోవాలని అనుకున్నప్పుడు స్వసిక బాగుంటుందని అనిపించింది. మిగతా పాత్రలకు కూడా తెలుగు యాక్ట్రెస్ ను అనుకున్నాం కానీ కొన్ని రీజన్స్ తో కుదరలేదు.

– రాజు గారి ప్రొడక్షన్ లో నాకు కావాల్సినంత స్వేచ్ఛ, కంఫర్ట్ ఉంటుంది. ఇలాంటి కంఫర్ట్ తో మరో మంచి అవకాశం వస్తే ఇంకో బ్యానర్ లోనూ మూవీ చేస్తా. రాజు గారు నన్ను ఇక్కడే ఉండాలనే గిరిగీసి ఉంచలేదు. పాన్ ఇండియా సినిమా చేయకూడదని కాదు. అలాంటి ప్రాజెక్ట్ కుదిరితే తప్పకుండా చేస్తా. పాన్ ఇండియా అని రిలీజ్ చేసిన అన్ని సినిమాలు ఆదరణ పొందలేదు కదా.

– దిల్ రాజు గారి ప్రతి సినిమాను అమోజాన్ వాళ్లు తీసుకునేవారు. ఈ చిత్రాన్ని నెట్ ఫ్లిక్స్ వాళ్లు చూసి మంచి రేట్ కు తీసుకున్నారు. నితిన్ కు ఇప్పుడున్న సక్సెస్ ట్రాక్ బట్టి చూస్తే ఓటీటీ, శాటిలైట్ బిజినెస్ పరంగా మేము చాలా హ్యాపీగా ఉన్నాం. థియేట్రికల్ రిలీజ్ ను కంఫర్ట్ గా చేసుకుంటున్నాం.

– ఐకాన్ మూవీ సెట్స్ మీదకు వెళ్లని టైమ్ లో నేను బాధపడలేదు. ఎందుకంటే నా కెరీర్ లో మొదటి చిత్రానికి రెండో సినిమాకు మధ్యలో ఏడేళ్ల గ్యాప్ వచ్చింది. అప్పటికి పెళ్లై పిల్లలు ఉన్నారు. అలాంటి టైమ్ లోనే సర్వైవ్ అయ్యాను. కాబట్టి లైఫ్ లో దేనికీ డిప్రెషన్ లోకి వెళ్లలేదు. రాజు గారి బ్యానర్ లోనే వేరే సినిమాలకు వర్క్ చేస్తూ వచ్చాను.

– ఏఐ సహా చాలా టెక్నాలజీలు ఇప్పుడు అందుబాటులోకి వచ్చాయి. టెక్నికల్ గా యాప్స్ ఎంత వర్క్ చేసినా మన హ్యూమన్ ఎఫర్ట్స్ సినిమాలకు తప్పకుండా కావాల్సిందే.

# 'యానిమల్' చూసి 'హరి హర వీరమల్లు'లో బాబీ డియోల్ పాత్రను మరింత శక్తివంతంగా మలిచిన దర్శకుడు జ్యోతి కృష్ణ

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కథానాయకుడిగా నటిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీరమల్లు'. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం సమర్పణలో మెగా సూర్య ప్రొడక్షన్ పతాకంపై ఎ. దయాకర్ రావు భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్న ఈ పీరియాడికల్ డ్రామాకు ఎ.ఎం. జ్యోతి కృష్ణ, క్రిష్ జాగర్లమూడి దర్శకులు. జూలై 24న విడుదల కానున్న 'హరి హర వీరమల్లు' సినిమాపై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు, పాటలకు విశేష స్పందన లభించింది. జూలై 3న ట్రైలర్ ఆవిష్కరణ జరగనుంది.

'హరి హర వీరమల్లు' చిత్రానికి సంబంధించి ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయి. ఇది పవన్ కళ్యాణ్ మొదటి పాన్ ఇండియా సినిమా కావడం విశేషం. అలాగే పవన్ కళ్యాణ్ మునుపెన్నడూ కనిపించని విధంగా మొదటిసారి చారిత్రక యోధుడి పాత్రలో కనువిందు చేయనున్నారు. ఇక 'యానిమల్' సినిమాలో తనదైన నటనతో ఆకట్టుకున్న బాబీ డియోల్.. 'హరి హర వీరమల్లు'లో మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు పాత్ర పోషిస్తుండటం మరో ప్రత్యేకతగా చెప్పవచ్చు.

నిజానికి బాబీ డియోల్ పాత్రకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను ప్రారంభంలోనే చిత్రీకరించారు. కానీ, 'యానిమల్'లో బాబీ నటనను చూసిన తర్వాత దర్శకుడు జ్యోతి కృష్ణ 'హరి హర వీరమల్లు'లో ఆయన పాత్రను పునః రచించాలని నిర్ణయించుకున్నారు. ఆ పాత్రను సరికొత్తగా తీర్చిదిద్ది, మరింత శక్తివంతంగా మలిచారు.

"యానిమల్ చిత్రంలో బాబీ డియోల్ గారి నటన అద్భుతం. పాత్రకు సంభాషణలు లేకపోయినా, హావభావాల ద్వారానే భావోద్వేగాలను వ్యక్తపరిచిన ఆయన అసమాన ప్రతిభ ఆశ్చర్యపరిచింది. అందుకే మా సినిమాలో కూడా ఆయన పాత్ర కోణాన్ని మార్చి, పూర్తిగా సరికొత్త రూపం ఇవ్వాలని నిర్ణయించుకున్నాను" అని జ్యోతి కృష్ణ అన్నారు.

జ్యోతి కృష్ణ దర్శకత్వ బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్ని విభాగాల్లో తనదైన ముద్ర వేస్తున్నారు. బాబీ డియోల్ పోషించిన ఔరంగజేబు పాత్ర విషయంలోనూ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బాబీ డియోల్ నటనలోని భావోద్వేగ లోతును తీసుకురావడం కోసం.. ఆ పాత్రను ఎంతగానో మెరుగుపరిచారు. జ్యోతి కృష్ణ దిద్దిన మెరుగులతో ఔరంగజేబు పాత్ర మరింత బలంగా, ఆకర్షణీయంగా మారింది.

యానిమల్ తర్వాత బాబీ డియోల్ సరికొత్త స్టార్‌డమ్ చూశారు. ఆ స్టార్‌డమ్ కి న్యాయం చేయడానికి మరియు ఆయనపై ఉన్న అంచనాలను అందుకోవడానికి ఔరంగజేబు పాత్రకు మరింత ఆకర్షణీయమైన ఆర్క్ అవసరమని జ్యోతి కృష్ణ భావించారు. అందుకే ఆ పాత్ర వ్యక్తిత్వం, నేపథ్య కథ, ఆహార్యం వంటి అంశాల్లో కీలక మార్పులు చేశారు.

"నేను సవరించిన స్క్రిప్ట్‌ను చెప్పినప్పుడు, బాబీ గారు చాలా ఉత్సాహపడ్డారు. ఆయన తనని తాను కొత్తగా ఆవిష్కరించుకోవడానికి ఇష్టపడే నటుడు. హరి హర వీరమల్లులో బాబీ డియోల్ ఎంతో శక్తివంతంగా కనిపిస్తారు. ఆయనతో కలిసి పని చేయడం గొప్ప అనుభవం" అని దర్శకుడు జ్యోతి కృష్ణ పేర్కొన్నారు.

ఆస్కార్ విజేత ఎం.ఎం. కీరవాణి సంగీతం అందిస్తున్న 'హరి హర వీరమల్లు' చిత్రానికి




జ్ఞాన శేఖర్ వి.ఎస్., మనోజ్ పరమహంస ఛాయాగ్రాహకులుగా వ్యవహరిస్తున్నారు. ప్రవీణ్ కె.ఎల్. ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రముఖ కళా దర్శకుడు తోట తరణి అద్భుతమైన సెట్ లను రూపొందించారు. ప్రతిభగల సాంకేతిక బృందం సహకారంతో ఈ చిత్రం ఒక దృశ్య కావ్యంగా రూపుదిద్దుకుంటోంది. ఈ సినిమాలోని ప్రతి సన్నివేశం ప్రేక్షకుల హృదయాల్లో స్థానం సంపాదించుకుంటుందని చిత్ర బృందం ఎంతో నమ్మకంగా ఉంది.

'హరి హర వీరమల్లు' చిత్రం జూలై 24వ తేదీన తెలుగు, తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల కానుంది.

తారాగణం: పవన్ కళ్యాణ్, నిధి అగర్వాల్, బాబీ డియోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు, సుబ్బరాజు, నరా ఫతేహి.
దర్శకత్వం: జ్యోతి కృష్ణ , క్రిష్ జాగర్లమూడి,
నిర్మాత: ఎ. దయాకర్ రావు
సమర్పణ: ఎ. ఎం. రత్నం
బ్యానర్: మెగా సూర్య ప్రొడక్షన్స్
సంగీతం: ఎం. ఎం. కీరవాణి
ఛాయాగ్రహణం: మనోజ్ పరమహంస, జ్ఞానశేఖర్ వి.ఎస్
కూర్పు: ప్రవీణ్ కె.ఎల్
సాహిత్యం: సిరివెన్నెల సీతారామశాస్త్రి, చంద్రబోస్, పెంచల్ దాస్
విజువల్ ఎఫెక్ట్స్: హరి హర సుతాన్, సోజో స్టూడియోస్, యూనిఫై మీడియా, మెటావిక్స్
కళా దర్శకుడు: తోట తరణి
నృత్య దర్శకత్వం: బృందా, గణేష్
స్టంట్స్: శామ్ కౌశల్, టోడర్ లాజారో జుజీ, రామ్ – లక్ష్మణ్, దిలీప్ సుబ్బరాయన్, విజయ్ మాస్టర్
పీఆర్ఓ: లక్ష్మీవేణుగోపాల్

# అల్లరి నరేష్ కథానాయకుడిగా సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న చిత్రానికి ఆల్కహాల్ టైటిల్ ఖరారు

తెలుగు చిత్ర పరిశ్రమలో అగ్ర నిర్మాణ సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ వైవిధ్యభరితమైన చిత్రాలతో సంచలన విజయాలను అందుకుంటోంది. శ్రీకర



స్టూడియోస్ సమర్పణలో ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ తో కలిసి సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మిస్తున్న చిత్రాలు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. ఇప్పుడు ఈ మూడు సంస్థలు కలిసి మరో విభిన్న చిత్రాన్ని ప్రేక్షకులకు అందించడానికి సిద్ధమవుతున్నాయి.

హాస్య చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని స్థానాన్ని సంపాదించుకున్న అల్లరి నరేష్, వైవిధ్యభరితమైన చిత్రాలతోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. అదే కోవలో మరో వైవిధ్యమైన చిత్రంతో అలరించడం కోసం సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ తో చేతులు కలిపారు. 'ఫ్యామిలీ డ్రామా' ఫేమ్ మెహర్ తేజ్ ఈ చిత్రానికి రచన మరియు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాని 'ఆల్కహాల్' అనే ఆసక్తికర టైటిల్ ను ఖరారు చేశారు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. పోస్టర్ లో అల్లరి నరేష్ ఆల్కహాల్ లో మునిగిపోయిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. ఇది భ్రమ, వాస్తవికత మధ్య జరిగే కథలా కనిపిస్తోంది.రుహాని శర్మ కథానాయికగా నటిస్తున్నారు. ప్రముఖ స్వరకర్త గిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. జిజు సన్నీ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరిస్తున్నారు. నిరంజన్ దేవరమానే ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.'ఆల్కహాల్' చిత్రాన్ని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. వెంకట్ ఉప్పుటూరి సహ నిర్మాత. నాగవంశీ వైవిధ్యభరితమైన చిత్రాలను ప్రేక్షకులకు అందిస్తూ, వరుస విజయాలతో దూసుకుపోతున్నారు. ఇప్పుడు 'ఆల్కహాల్'తో మరో ఘన విజయాన్ని ఖాతాలో వేసుకోబోతున్నారనే నమ్మకాన్ని ఫస్ట్ లుక్ పోస్టర్ కలిగించింది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో వెల్లడించనున్నారు.

# హీరో కిరణ్ అబ్బవరం " K-ర్యాంప్" మూవీ ఫస్ట్ లుక్ రిలీజ్, ఈ దీపావళికి గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతున్న సినిమా

యంగ్ టాలెంటెడ్ హీరో కిరణ్ అబ్బవరం నటిస్తున్న కొత్త సినిమా " K-ర్యాంప్". కిరణ్ అబ్బవరం హీరోగా నటిస్తున్న 11వ చిత్రమిది. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటిస్తోంది. " K-ర్యాంప్" సినిమాకు జైన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు.



ఈ రోజు ఈ చిత్ర ఫస్ట్ లుక్ పోస్టర్ రిలీజ్ చేశారు. కిరణ్ అబ్బవరం లుంగీ కట్టులో మాస్, క్లాస్ కలిసిన మేకోవర్ లో ఆకట్టుకుంటున్నారు. బ్యాక్ గ్రౌండ్ లో మందు బాటిల్స్ తో డిజైన్ చేసిన లవ్ సింబల్ కనిపిస్తోంది. "K-ర్యాంప్" కిరణ్ అబ్బవరం కెరీర్ లో మరో ఫ్రెష్ అటెంప్ట్ అవుతుందనే అంచనాలు ఏర్పడుతున్నాయి.

# సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ చేతులమీదుగా థాంక్యూ డియర్ చిత్ర టీజర్ లాంచ్

మహాలక్ష్మి ప్రొడక్షన్స్ బ్యానర్ పై పప్పు బాలాజీ రెడ్డి నిర్మాతగా తోట శ్రీకాంత్



కుమార్ రచన దర్శకత్వంలో త్వరలో ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం థాంక్యూ డియర్. ధనుష్ రఘుముద్రి, హెబ్బా పటేల్, రేఖా నిరోషా ముఖ్యపాత్రలో కనిపిస్తూ వీర శంకర్ , నాగ మహేష్ , రవి ప్రకాష్ , ఛత్రపతి శేఖర్ , బలగం సుజాత , సంక్రాంతి ఫేమ్ శ్రీనివాస్ నాయుడు తదితరులు కీలకపాత్రలు ఈ చిత్రంలో పోషించనున్నారు. సుభాష్ ఆనంద్ ఈ చిత్రానికి సంగీతాన్ని అందించగా పి ఎల్ కే రెడ్డి డిఓపిగా పనిచేశారు. కాగా సెన్సేషనల్ డైరెక్టర్ వివి వినాయక్ ఈ చిత్ర టీజర్ ను లాంచ్ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వివి వినాయక్ మాట్లాడుతూ... "రియల్ స్టార్ శ్రీహరి గారి కుటుంబం నుండి వచ్చిన ధనుష్ రఘుముద్రి హీరోగా, హెబ్బా పటేల్, రేఖా నిరోషా హీరోయిన్లుగా నటిస్తూ ప్రేక్షకుల ముందుకు రానున్న థాంక్యూ డియర్ చిత్రం గొప్ప విజయాన్ని సాధించాలని కోరుకుంటున్నాను. బాలాజీ గారు నిర్మాతగా, శ్రీకాంత్ తోట దర్శకత్వంలో ఈ చిత్రం రానుంది. శ్రీహరి గారి ఆశీర్వాదాలతో ధనుష్ భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదగాలని కోరుకుంటున్నాను" అన్నారు. హీరో ధనుష్ రఘుమూర్తి మాట్లాడుతూ... "మా థాంక్యూ డియర్ చిత్ర టీచర్ ను విడుదల చేసిన డైనమిక్ డైరెక్టర్ వివి వినాయక గారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఆయన టీజర్ ను లాంచ్ చేయడం నాకు చాలా సంతోషకరంగా ఉంది" అన్నారు. హీరోయిన్ రేఖ నిరోషా మాట్లాడుతూ... "మా థాంక్యూ డియర్ సినిమా టీజర్ ను డైరెక్టర్ వి వి వినాయక గారు లాంచ్ చేయడం అనేది ఎంతో సంతోషకరంగా ఉంది. అందరూ మా సినిమాను సపోర్ట్ చేయాలని కోరుకుంటున్నాను" అంటూ ముగించారు.

Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756